


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

గురువారం | 24 ఏప్రిల్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 181

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ ఏకాదశి ఉ.10.14, శతభిషం ఉ.6.53 వరకు, వర్జ్యం మ.12.58 నుంచి 2.29 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.01 నుంచి 10.50 వరకు తిరిగి మ.2.54 నుంచి 3.42 వరకు

# ఉగ్రవాదంపై సర్వత్రా ఆగ్రహం



- కన్నీళ్ల పర్యంతమై విలపించిన కశ్మీరం
- సైనిక దుస్తులలో వచ్చి పర్యాటకులపై కాల్పులు
- పహల్గామ్ ఉగ్రదాడిలో 27 మంది మృతి
- దాడిలో మరణించిన ముగ్గురు తెలుగు వ్యక్తులు
- ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలలో నిరసన గళాలు
- మోడీ అధ్యక్షతన హుటాహుటిన ప్రత్యేక సమావేశం

8 లో



*జమ్ముకశ్మీర్, పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన నరమేధంలో ప్రాణాలు కోల్పోయిన 26 మంది వివరాలతో అధికారులు ఓ జాబితాలో తయారు చేశారు. మృతుల్లో ఐఏఎఫ్ కార్పోరల్, నేవీ, ఎక్సైజ్ అధికారితో పాటు కర్ణాటకకు చెందిన ఓ వ్యాపారవేత్త కూడా ఉన్నారు. అయితే మృతుల్లో ఎక్కువ మంది (ఆరుగురు) మహారాష్ట్రకు చెందిన పర్యాటకులు. అలాగే ఉగ్రదాడికి బలైన వారిలో గుజరాత్-3, కర్ణాటక-3, పశ్చిమ బెంగాల్-3 ఉన్నారు. ఆంధ్రప్రదేశ్, కేరళ, ఒడిశా, ఉత్తరప్రదేశ్, హరియాణా, ఉత్తరాఖండ్, అరుణాచల్ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్ నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. ఒక నేపాలీ వ్యక్తి కూడా ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించారు.*

# ఎవ్వరినీ వదిలి పెట్టం

## ఉగ్రదాడిని ఖండించిన కేబినెట్ కమిటీ



- ప్రధాని మోడీ అధ్యక్షతన కమిటీ భేటీ
- ఘటన తదనంతరం తీసుకుంటున్న చర్యలు వివరించిన హోమ్ మంత్రి షా
- త్వరలోనే దీటుగా భారత్ బదులిస్తుందన్న రక్షణ మంత్రి రాజ్ నాథ్
- ప్రధానిని కలసిన ముస్లిమ్ వరల్డ్ లీగ్ సెక్రటరీ జనరల్
- ఉగ్రదాడిని ముస్లిం సమాజం తీవ్రంగా ఖండిస్తోంది
- పాక్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరిక
- సింధు జలాల ఒప్పందం రద్దుకు నిర్ణయం
- వాఘా మూసివేస్తున్నట్టు విదేశాంగ శాఖ ప్రకటన
- సైనిక సలహాదారులు భారత్ విడిచి వెళ్లాలని ఆదేశాలు

*ప్రధాని మోదీ నేతృత్వంలో భద్రతా కేబినెట్ కమిటీ సమావేశమైంది. దిల్లీలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ఈ ఉన్నత స్థాయి భేటీలో రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ తదితరులు హాజరైనట్లు తెలుస్తోంది.*

వివరాలు-6లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



- 80 వేలు దాటిన సెన్సెక్స్
- చైనా దిగుమతులపై భవిష్యత్ చర్చల్లో సుంకాలు తగ్గిస్తామన్న ట్రంప్
- ఈరోజు లాభాల్లో కొనసాగిన ఐటీ సూచీ
- 80,116కి పెరిగిన సెన్సెక్స్

5 లో

## నా కేసును కొట్టేయండి

**నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరిన సీఎం**

*నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు.*



3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- త్వరలోనే మహిళలకు మీసేవ.. పౌల్ట్రీ.. డైరీ వ్యాపారాలు
- ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ఈషా ప్రైవేట్ హాస్పటల్‌ను ప్రారంభించిన మంత్రి డాక్టర్ ధనసరి (అనసూయ) సీతక్క

*తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. బుధవారం*



3 లో

*మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రములో మహిళా శక్తి క్యాంటీన్ మరియు ఇషా ప్రైవేట్ హాస్పటల్ ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క.*

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

- కేంద్ర ప్రభుత్వానికి సంఘీభావం
- తెలుగువారి మృతి పట్ల ఆవేదన

ఉగ్రవాద చర్యలు సమాజానికి మాయని మచ్చ వంటివని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. చరిత్రను పరిశీలిస్తే, ఉగ్రవాదం, హింస ద్వారా ఏ లక్ష్యాలు నెరవేరలేదని స్పష్టమవుతుందని అన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఆయన ఎక్స్ వేదికగా ఖండించారు.. ఇలాంటి దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



2 లో

### పర్యాటకులపై కాల్పులు హేయమైన చర్య



2 లో

**బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి పార్థసారథి**

జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్, పహల్గామ్, అనంత్‌నాగ్‌లలో అమాయక పర్యాటకులు, స్థానికులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడిని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తీవ్రంగా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు.

## త్వరలో టీపీసీసీ ప్రక్షాళన

- జై బాపు, జై భీమ్ కార్యక్రమాల పట్ల ఏఐసీసీ అగ్రనేతల హర్షం
- పార్టీ పటిష్టతకు సంస్థాగత నిర్మాణం చాలా కీలకం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

*తెలంగాణ రాష్ట్రంలో టీపీసీసీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని కార్యవర్గాల కూర్పు ఉంటుందని చెప్పారు. గాంధీభవన్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర పరిశీలకుల సమావేశం జరిగింది.*



3 లో

## అంతా ఇంతే!




ప్రతీకారంగా మరో సర్జికల్ స్ట్రైక్స్ ఉంటుందా సార్...

## ప్రజల గొంతుక బీఆర్ఎస్



- కేసీఆర్‌ను చూడడానికి ఆయన మాటలు వినడానికి సిద్ధమవుతున్న జనం
- బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లును పరిశీలించిన సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వివరాలు-3లో

## వెట్టి చాకిరీ ఇంకెంత కాలం

- 15 ఏళ్లుగా కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు
- ప్రభుత్వం వెంటనే భేషరతుగా పర్మినెంట్ చేయాలి
- తెలంగాణలోని 12 యూనివర్సిటీల అసిస్టెంట్ ప్రొఫెసర్ల భారీ ర్యాలీ
- మద్దతు తెలిపిన బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య

*యూనివర్సిటీలలో పనిచేసే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలకు చెందిన వందలాదిమంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ నుంచి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వరకు భారీ ప్రదర్శన జరిపి ధర్నా తెలిపారు.*



3 లో

## ప్రజలందరికీ న్యాయం చేస్తాం

- సన్న బియ్యం కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయం
- దేశంలో తెలంగాణలో మాత్రమే ఈ కార్యక్రమం జరుగుతుంది
- సన్న బియ్యం లబ్ధిదారు తలారి చంద్రయ్య నివాసంలో భోజనం చేసిన మంత్రి



తెలంగాణ ప్రజలందరికీ న్యాయం చేయలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. బుధవారం కోహెడ మండల కేంద్రంలో సన్న బియ్యం లబ్ధిదారు తలారి చంద్రయ్య నివాసంలో భోజనం చేసిన మంత్రి పొన్నం.

## టెన్త్‌లోనూ ఎంజేపీదే హవా

- 95 శాతం ఉత్తీర్ణతతో టాప్ లేపిన బీసీ విద్యార్థులు
- 29 స్కూళ్లో 100 శాతం ఫలితాలు నమోదు
- రాష్ట్ర స్థాయి పర్సంటేజీ కంటే అధికం
- ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లోనూ ఇదే జోరు
- బీసీ విద్యార్థుల రిజల్ట్‌పై మంత్రి సవిత హర్షం
- ఈ విజయం ముమ్మాటికీ సీఎం చంద్రబాబుదేనని వెల్లడి

*పదో తరగతి పరీక్షల్లోనూ మహాత్మా జ్యోతిరావు పూలే(ఎంజేపీ) బీసీ గురుకుల విద్యార్థులు టాప్ లేపారు. బుధవారం విడుదలైన టెన్త్ పరీక్షల్లో ఎంజేపీ బీసీ స్కూల్ విద్యార్థులు 95 శాతం మేర ఉత్తీర్ణతి సాధించారు. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్షల్లోనూ ఎంజేపీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించిన విషయం విధితమే.*



2 లో



● చైర్ పర్సన్‌కు మద్దతుగా కేవలం 11మందే
● చైర్ పర్సన్‌కు పదవి గండంపై ముందే ఊహాగానాలు

# అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా 25 మంది కౌన్సిలర్లు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ పై బుధవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ప్రస్తుత మున్సిపల్ చైర్ పర్సన్ పరికి నజీమున్నీసాకు మద్దతుగా కేవలం 11 మంది కౌన్సిలర్లు ఓటు వేయ్యా, ఆమెకు వ్యతిరేకంగా 25మంది కౌన్సిలర్లు ఓటు వేశారు. మున్సిపాలిటీలో మొత్తం 36మంది కౌన్సిలర్లు ఉండగా, ప్రస్తుత అధికార పార్టీ టీడీపీ అప్పట్లో గెలిచింది కేవలం ఐదు సీట్లు మాత్రమే. 30స్థానాల్లో వైసీపీ గెలవగా, ఒక స్థానంలో వైసీపీ రెబల్ విజయం సాధించిన తెలిసిందే. అనంతరం 2024ఎన్నికల సందర్భంగా ఏడు మంది కౌన్సిలర్లు టీడీపీలో చేరిపోయారు. ఎన్నికల అనంతరం సుమారు 14మంది వైకాపా కౌన్సిలర్లు తిరుగుబాటు బావుటా ఎగురవేసి మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా సంతకాలు సేకరించి జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. అవిశ్వాస తీర్మానానికి 24మంది కౌన్సిలర్లు అవసరం ఉండగా అదనంగా మరో ఇరువురు సైతం సంతకాలు చేసి కలెక్టర్ కు సమర్పించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి, కదిరి ఆర్డీవో వీవీఎస్ శర్మ ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. అనుకూలంగా 25మంది కౌన్సిలర్లు ఓటు వేయగా, మద్దతుగా కేవలం 11మంది మాత్రమే ఓటు వేశారు. ఇదిలా ఉండగా సుమారు వంద రోజుల క్రితమే కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ కు పదవి గండం అంటూ ఆంధ్రప్రభ ముందే ప్రత్యేక కథనం ఇచ్చిన విషయం ఈసందర్భంగా ఆంధ్రప్రభ పాఠకులకు గుర్తుండే ఉంటుంది. అవిశ్వాస తీర్మానం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 53 చోట్ల కత్తిపోట్లు

● ఆ కిరాతకుల్ని వదిలిపెట్టబోమని బాబు ప్రతిన ● తెదేపా నేత వీరయ్య చౌదరి హత్యపై సీఎం తీవ్ర ఆవేదన ● స్థానికులా.. కిరాయి గూండాలా.. కోణంలోనూ విచారణ ● ఘటనపై అన్ని కోణాల్లో ముమ్మర దర్యాప్తు చేస్తాం ● 12 బృందాలు ఏర్పాటు, విచారణ వేగవంతం

ఒంగోలు: తెదేపా నేత వీరయ్య చౌదరి హత్యోదంతంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు వెళ్లిన ముఖ్యమంత్రి.. వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యుల్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనపై అన్ని కోణాల్లో ముమ్మర దర్యాప్తు జరుగుతోందని, 12 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హత్య చేసింది స్థానికులా.. కిరాయి గూండాలా.. దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తెదేపా ప్రభుత్వ హయాంలో హింసకు తావులేదన్నారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

**దిల్లీలో ఉండగా తెలిసింది.. గొప్ప నేతను కోల్పోవడం బాధాకరం**

నేను దిల్లీలో ఉన్నప్పుడు ఈ వార్త తెలిసింది. వెంటనే ఎస్పీతో మాట్లాడాను. ఈ హత్య జరిగిన విధానం చూస్తే.. కరడుగట్టిన నేరస్థులు సైతం చేయని రీతిలో ఉంది. భౌతికకాయంపై 53 చోట్ల కత్తిపోట్లు ఉన్నాయి. ఇది చూసిన తర్వాత రాష్ట్రంలో ఇలాంటి ఘోరమైన వ్యక్తులు కూడా ఉన్నారా? అనిపిస్తోంది. వీరయ్య చౌదరి మంచి నాయకుడు. సమర్థమంతమైన వ్యక్తి. యువగళం సందర్భంలో 100 రోజుల పాటు లోకేశ్తో తిరిగారు. అమరావతి రైతుల పాదయాత్ర సమయంలో అండగా నిలబడ్డారు. పార్టీకి ఒక సమర్థమైన వ్యక్తిగా పనిచేశారు. ఈ మండలంలో 10వేల ఓట్లు మెజార్టీ సాధించే పరిస్థితులో ఉన్నాడంటే ఎంత మంచి నాయకుడో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి మంచి నేతను కోల్పోవడం బాధాకరం. వీరయ్య చౌదరి హత్యకు కారణాల్ని పరిశీలిస్తున్నాం. వ్యక్తిగత కక్షలా.. ఆర్థిక వ్యవహారాలా? రాజకీయంగా ఎదుగుదల తట్టుకోలేక చేశారా? అనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది.

**సమాచారం తెలిస్తే.. సమాచారం ఇవ్వండి**

విభేదాలు వచ్చినప్పుడు హత్యలు చేయడం రాక్షస మనస్తత్వం. రాష్ట్రంలో ఇలాంటి ఘోరాలు జరగడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. నేర రాజకీయాలు చేసేవారిని ఉపేక్షించం. ఈ ఘటనలో నిందితుల గురించి తెలిస్తే టోల్ఫ్రీ నంబర్ 9121104784కు చెప్పాలని కార్యకర్తలు, సామాన్య ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిని నూటికి నూరు శాతం పట్టుకొని శిక్షిస్తాం. హత్యా రాజకీయాలు చేసే వ్యక్తులు, హత్యలు చేసే వ్యక్తులకు ఒకటే హెచ్చరిస్తున్నా.. ఇలాంటి తప్పుడు పనులు చేసిన మీరు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారని గుర్తుంచుకోండి.



**నిందితుల్ని పట్టుకొని శిక్షించే దాకా వదలం**

వీరయ్య చౌదరి భార్య, కుమారుడితో మాట్లాడుతుంటే.. అసలు వాళ్లకు ఏమీ తెలియదు. ఆయన మిత్రులు, బంధువులతో, డ్రైవర్తో మాట్లాడాను. ఈ ఘటన జరిగినప్పుడు ఆఫీస్లో ఆయనతో పాటు ఉన్న వ్యక్తినీ మెడపై కత్తి పెట్టి బెదిరించారు. ఎవరూ గుర్తు పట్టకుండా నిందితులు ముసుగు వేసుకొని ఈ కిరాతకానికి ఒడిగట్టారు. ఏది ఏమైనా నిందితుల్ని పట్టుకొని శిక్షించి.. వీరయ్య చౌదరి ఆత్మకు శాంతి కలిగేలా చేస్తాం. ఈ ఘటనకు సంబంధించి ఏ సమాచారం ఉన్నా ఇవ్వండి. ఎవరినీ వదిలిపెట్టం. దొరికే వరకూ గాలిస్తాం. నిందితుల్ని పట్టుకొనే వరకు దర్యాప్తు కొనసాగుతుంది.

**పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా.. అధైర్యపడొద్దు..**

వీరయ్య చౌదరి కుటుంబానికి అండగా ఉంటాం. ఆదుకుంటాం. మా కుటుంబ సభ్యుల మాదిరిగానే చూసుకుంటాం. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దు. పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా. మీకు అండగా ఉంటాను. ఇలాంటి దుర్మార్గులు, నేర రాజకీయాలు చేసేవారిని తుదముట్టించేంత వరకు ఈ పోరాటం ఆగదు. రాష్ట్రంలో గత ఐదేళ్లు చూశాం. నేర చరిత్రకు మళ్లీ ఒకసారి శ్రీకారం చుట్టే పరిస్థితి కనిపించింది. హత్యలు చేయడం నీచమైన, దుర్మార్గమైన చర్య. ఈ హత్యోదంతాన్ని ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదు. నిందితుల్ని పట్టుకుంటాం. శిక్షిస్తాం అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఉగ్రవాదుల దాడి పిరికపందల చర్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి పిరికిపందల చర్యగా ఏపీ సీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి భావించారు. ఈ దాడిలో 30 మంది చనిపోవడం, మరికొంత మంది గాయపడటం తను తీవ్రంగా కలిచి వేసిందని ఒక ప్రకటనలో తెలిపారు. మృా ఎతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆమె కోరారు.. ఈ దాడిలో మరణించిన వాళ్లలో ముగ్గురు తెలుగు వాళ్లు ఉండటం అత్యంత బాధాకరమన్నారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృాఎతుల కుటుంబాలకు అన్నివిధాలుగా అండగా నిలబడాలని,. అలాగే ఉగ్రవాదంపై పోరుకు యావత్ దేశం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా, అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## పర్యాటకులపై కాల్పులు అత్యంత హేయమైన చర్య




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్, పహల్గామ్, అనంత్‌నాగ్‌లలో అమాయక పర్యాటకులు, స్థానికులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడిని రాష్ట్ర గృాహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రంగా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. 26 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న, అనేక మందిని గాయపరిచిన సంఘ టన అనాగరిక చర్య అన్నారు. మానవత్వం, శాంతి, కాశ్మీర్ ఆతిథ్య స్ఫూర్తిపై దాడిగా ఆయ న పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామన్నారు. నాగరిక సమాజంలో ఇటువంటి హింసకు స్థానం లేదన్నారు. అత్యంత హేయమైన దాడికి పాల్పడిన హంతకులు, వారి వెనుకవున్నవారిని న్యాయస్థానం ముందుకు తీసుకురావాలన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరే కంగా మరియు జమ్మూ కాశ్మీర్ ప్రజలతో సంఘీభావంగా భారత్ ఐక్యంగా నిలుస్తుందన్నారు.

## చేనేత, జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఆర్.పి. సిసోడియా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : : సీనియర్ ఐఏఎస్ అధికారి ఆర్.పి. సిసోడియా రాష్ట్ర సచివాలయంలో చేనేత, జౌళి శాఖ (పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విశాల దృాఎష్టి, పరిపూర్ణ పరిపాలనా అనుభవంతో సిసోడియా నేతృాఎత్వంలో శాఖ అభివృాఎద్ధి దిశగా నడిచే అవకాశం ఉందని నేత కార్మికులు ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన బాధ్యతలు చేపట్టే ముందు సిసోడియా ఛాంబర్ లో సంప్రదాయ పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి శాఖకు సంబంధించిన ప్రాధాన్య విషయాలు, అమలులో ఉన్న పథకాలు, భవిష్యత్తు కార్యాచరణల పై సిసోడియాకు సమగ్ర వివరాలు అందించారు. చర్చల సందర్భంగా చేతివృాఎత్తుల అభివృాఎద్ధి, మౌలిక సదుపాయాల ఆధునికీకరణ, జాతీయ-అంతర్జాతీయ విపణుల్లో చేనేత వస్త్రాలకు ప్రాధాన్యం కల్పించడం వంటి కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి సీఈఓ వీఆర్ విజయరాఘవ నాయక్, చేనేత, జౌళి శాఖ అదనపు డైరెక్టర్లు మురళీకృాఎష్ణ, శ్రీకాంత్ ప్రభాకర్, సంయుక్త డైరెక్టర్లు కన్న బాబు, రాజారావు, ఆప్కో జనరల్ మేనేజర్ నాగేశ్వరరావు, అకౌంట్స్ ఆఫీసర్ పార్వతి పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా నేతృాఎత్వంలో చేనేత జౌళి శాఖ మరింత చురుకుగా ప్రభుత్వ లక్ష్యాల సాధనకు సన్నద్ధమైంది.

# నానీకి చిన్నీ కౌంటర్

## విజయవాడలో అన్నదమ్ముల వార్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడలో అన్నదమ్ముల సవాళ్లు మళ్లీ ప్రారంభమయ్యాయి. కేశినేని నాని, ఆయన సోదరుడు, ప్రస్తుత ఎంపీ కేశినేని చిన్ని మధ్య సోషల్ మీడియా వేదికగా వార్ నడుస్తోంది. బుధవారం ఎంపీ చిన్నిపై ఎక్స్‌లో విమర్శలు చేస్తూ నాని ట్వీట్ చేశారు. దీనికి ప్రతిగా సైకోలను పట్టించుకోవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీ చిన్ని ట్వీట్ చేశారు. కేశినేని నాని ట్వీట్.. చిన్ని తన కార్యాలయానికి ఎన్టీఆర్ పేరు తొలగించాలన్నారు. చిన్ని చేయని అక్రమ దందాలు లేవని.. ఇసుక వ్యాపారం, ఫ్లైయాష్, గ్రావెల్, భూదందాలు, పేకాట గృహాలు నడిపించారని, రేషన్ బియ్యం మాఫియా దగ్గర వసూళ్లు చేశారని ఆరోపించారు. చిన్ని కార్యాలయానికి ఎన్టీఆర్ పేరు తీసేసి చార్లెస్ శోభరాజ్ పేరు పెట్టుకోవాలని ప్రజల కోరిక అంటూ నాని ట్వీట్ చేశారు. కేశినేని నాని చేసిన ట్వీట్‌కు ఎంపీ కేశినేని చిన్ని కౌంటర్ ట్వీట్ ఇచ్చారు. సోషల్ మీడియా రోడ్లపై మతి భ్రమించి ఓ సైకో తిరుగుతున్నారని, సోషల్ మీడియాలో కసి, పగ, ద్వేషంతో రగిలిపోతున్నారని పేర్కొన్నారు. విజయవాడ అభివృద్ధిపై ఆ సైకో విషం చిమ్ముతున్నారని, అలాంటి ట్వీట్?లకు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ ఎంపీ కేశినేని చిన్ని ట్వీట్ చేశారు.కాగా విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని తన సోదరుడు, ఎంపీ కేశినేని చిన్నిపై సోషల్ మీడియా వేదికగా



రెచ్చిపోయారు. చిన్ని సృష్టించిన బినామీ కంపెనీకి విశాఖలో ఏకంగా 60 ఎకరాలు పంపిణీ చేయడం ఏంటని సీఎం చంద్రబాబును ప్రశ్నించారు. మంత్రి నారా లోకేష్ పేరును ఎంపీ చిన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. మరోవైపు టీసీఎస్‌కు భూమి కేటాయించడాన్ని ఆయన ప్రశంసించారు. వైసీపీ తరపున విజయవాడ లోక్‌సభ స్థానానికి కేశినేని నాని.. తన తమ్ముడు కేశినేని చిన్నిపై పోటీ చేసి ఓడిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ఆయన ప్రకటించారు. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వార్తల్లో నిలుస్తున్నారు. అయితే తాజాగా రాజకీయంగా చిన్నిపై విరుచుకుపడడం తీవ్ర చర్చనీయాంశమైంది.

## కసిరెడ్డికి 14 రోజులు రిమాండ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృాఎష్టించిన మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కెసిరెడ్డికి విజయవాడ ఏసీబీ ప్రత్యేక కోర్టు 14 రోజుల పాటు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. మంగళవారం అర్ధరాత్రి దాటాక సుమారు 12:30 గంటలకు న్యాయాధికారి భాస్కరరావు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం పోలీసులు కెసిరెడ్డిని విజయవాడలోని జిల్లా కారాగారానికి తరలించారు. అంతకుముందు, సిట్ అధికారులు రాజ్ కెసిరెడ్డికి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి, మంగళవారం రాత్ర ఏసీబీ కోర్టు న్యాయమూర్తి భాస్కరరావు ఎదుట హాజరుపరిచారు. విచారణ సందర్భంగా న్యాయమూర్తి తొలుత ఈ కేసును సీఐడీ కోర్టులో కాకుండా ఏసీబీ కోర్టులో ఎందుకు ప్రవేశపెట్టారని ప్రశ్నించారు. ఓ దశలో రిమాండ్‌ను తిరస్కరించి, మెమోను సవరించి సీఐడీ కోర్టుకు వెళ్లాలని సూచించారు. ఈ సమయంలో సీఐడీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్యాణి తమ వాదనలు వినిపించారు. ఈ కేసు అవినీతి నిరోధక చట్టం (పీసీ యాక్ట్) పరిధిలోకి వస్తుందని, కాబట్టి ఏసీబీ కోర్టుకు విచారణ జరిపి రిమాండ్ విధించే అధికారం ఉందని స్పష్టం చేశారు. ఇదే కేసులో మూడో నిందితుడైన అప్పటి ప్రత్యేక అధికారి సత్యప్రసాద్‌ను విచారించేందుకు పీసీ యాక్ట్ సెక్షన్ 17(ఏ) కింద అనుమతి లభించిందని కోర్టు దృాఎష్టికి తెచ్చారు. అయితే, కెసిరెడ్డి ప్రభుత్వ ఉద్యోగి కానందున, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్‌లో అధికారిక విధులు నిర్వర్తించనందున ఆయనకు సెక్షన్ 17(ఏ) అనుమతి అవసరం లేదని ఏజీ వాదించారు. గత ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా ఉంటూనే కెసిరెడ్డి బేవరేజెస్ కార్పొరేషన్ అధికారులను ప్రభావితం చేశారని, నెలకు రూ. 50-60 కోట్లు చొప్పున ఐదేళ్లలో సుమారు రూ. 3,200 కోట్లకు పైగా మద్యం కంపెనీల నుంచి కమీషన్లు తీసుకునేలా పాలసీని రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని ఆరోపించారు.

# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి - సీఎం చంద్రబాబు

● కేంద్ర ప్రభుత్వానికి సంఘీభావం ● తెలుగువారి మృతి పట్ల ఆవేదన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉగ్రవాద చర్యలు సమాజానికి మాయని మచ్చ వంటివని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. చరిత్రను పరిశీలిస్తే,



ఉగ్రవాదం, హింస ద్వారా ఏ లక్ష్యాలు నెరవేరలేదని స్పష్టమవుతుందని అన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఆయన ఎక్స్ వేదికగా ఖండించారు.. ఇలాంటి దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**మోడీకి అండగా ఉంటాం** : దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటంలో, ఉగ్రవాదంపై పోరాటంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో కేంద్రం తీసుకుంటున్న దృాఎఢమైన, నిర్ణయాత్మక చర్యలకు తమ సంఘీభావం ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ఘోరానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

**తెలుగు వాళ్లు మరణించడం బాధకరం**

జమ్మూకశ్మీర్లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రవాద దాడిలో చెందిన ఇద్దరు తెలుగు వ్యక్తులు మృాఎతి చెందడం పట్ల చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన జె.ఎస్. చంద్రమౌళి, మధుసూదన్ కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ విషాద ఘటనపై



స్పందించిన ముఖ్యమంత్రి, ఉగ్రవాదుల దాడిలో తెలుగు సమాజానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ తీరని లోటును తట్టుకునే శక్తిని ఆ కుటుంబాలకు ఇవ్వాలని ఆకాంక్షించారు.

## 23 కిలోల ద్రవరూప గంజాయి స్వాధీనం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో మాదకద్రవ్యాల రవాణాపై ప్రత్యేక దళం() భారీ దాడులు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో పేడబయలు మండలంలోని మరదపల్లి గ్రామంలో 23 కిలోల హషీష్ ఆయిల్‌ను ఎస్టీఎఫ్ సెంట్రల్ టీమ్ స్వాధీనం చేసుకుంది. ఈ ఘటన పాడేరు ఎస్ హెచ్ ఓ పరిధిలో చోటు చేసుకుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ముఖ్యమైన మాదక ద్రవ్యంగా మారుతున్న ద్రవరూప గంజాయి ఒడిశా రాష్ట్రం నుంచి తరలింపబడుతున్నట్టు విచారణలో వెల్లడైంది. మొత్తం ఆరుగురు ఈ ముఠాలో పాల్గొన్నట్టు గుర్తించగా, వారిలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. గతంలో వి. మాడుగుల పోలీసులు క్రిమినల్ కేసు (క్రిమినల్ నెం. 188/21) నమోదు చేసిన వంతల మహేష్‌తో పాటు చిన్నారావు, సరఫరాదారు కుర్ర దాసును అరెస్ట్ చేశారు. ఒడిశాకు చెందిన మరో ఇద్దరు సరఫరాదారులు, ఏఎస్ఆర్ జిల్లాకు చెందిన ఒక రిసీవర్ పరారీలో ఉన్నారు. అధికారుల వివరాల ప్రకారం, ఒక్క కిలో హషీష్ ఆయిల్ తయారీకి 20-30 కిలోల గంజా అవసరం. మార్కెట్‌లో ఒక్క కిలో ధర దాదాపు రూ.90,000గా ఉంది. దీనిని గంజా ఆకులను పెట్రోలియం జెల్లీతో మిక్స్ చేసి మరిగించి, ఆవిరి తర్వాత మిగిలిన మిశ్రమాన్ని ముస్లిన్ క్లాత్‌తో ఫిల్టర్ చేసి తయారు చేస్తారు. రాష్ట్రంలోని మాదక ద్రవ్యాల సరఫరా గొలుసును పూర్తిగా అంతరింప చేసేందుకు ఎస్టీఎఫ్ బృాఎందాలు తనిఖీలను మరింతగా కొనసాగిస్తున్నాయి. ఈ దాడులు ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ , ఎన్‌ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ ఆధ్వర్యంలో, ముఖేశ్ కుమార్ మీనా, ప్రిన్సిపల్ సెక్రటరీ (ఎక్సైజ్ జీఏడీ – పొలిటికల్) ఆదేశాల మేరకు నిర్వహించబడ్డాయి.

# టెన్త్‌లోనూ ఎంజేపీదే హవా

● 95 శాతం ఉత్తీర్ణతతో టాప్ లేపిన బీసీ విద్యార్థులు ● 29 స్కూళ్లో 100 శాతం ఫలితాలు నమోదు ● ప్రభుత్వ పరిధిలోని పాఠశాలల్లో ఎంజేపీదే పైచేయి ● రాష్ట్ర స్థాయి పర్సంటేజీ కంటే అధికం ● ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లోనూ ఇదే జోరు ● బీసీ విద్యార్థుల రిజల్ట్ పై మంత్రి సవిత హర్షం ● ఈ విజయం ముమ్మాటికీ సీఎం చంద్రబాబుదేనని వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పదో తరగతి పరీక్షల్లోనూ మహాత్మా జ్యోతిరావు పూలే(ఎంజేపీ) బీసీ గురుకుల విద్యార్థులు టాప్ లేపారు. బుధవారం విడుదలైన టెన్త్ పరీక్షల్లో ఎంజేపీ బీసీ స్కూల్ విద్యార్థులు 95 శాతం మేర ఉత్తీర్ణతీ సాధించారు. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్షల్లోనూ ఎంజేపీ విద్యార్థులు ప్రభంజనం సృాఎష్టించిన విషయం విధితమే. ఎంజేపీ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రస్థాయి ఉత్తీర్ణత కంటే అధికంగా ఎంజేపీ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం అధికంగా ఉండడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాలను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా విడుదల చేశారు. రాష్ట్ర స్థాయి ఫలితాల్లో 81.14 శాతం మేర ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఫలితాల్లో బీసీ వెల్ఫేర్ కు చెందిన ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 ఎంజేపీ స్కూళ్లకు చెందిన 5,788 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 95 శాతం మంది పాసయ్యారు.

**29 స్కూళ్లో వంద శాతం ఫలితాలు**

ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కు చెందిన 11,819 పాఠశాలలకు చెందిన 6,14,459 మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 ఎంజేపీ స్కూళ్లకు చెందిన 5,788 మంది విద్యార్థులకు తమ అదృాఎష్టాన్ని పరీక్షించుకున్నారు. వారిలో 95 శాతం మంది పదో తరగతి పరీక్షల్లో పాసైయ్యారు. 29 ఎంజేపీ స్కూళ్లలో వంద శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం. అదే సమయంలో ఎంజేపీ స్కూళ్లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదుకాకపోవడం మరో విశేషం.

**రాష్ట్ర సగటు ఫలితాలు కంటే అధికం**

ఇంటర్ ఫలితాలు మాదిరిగానే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేసిన టెన్త్ ఫలితాల్లో ఎంజేపీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు పరిశీలిస్తే...81.14 శాతంగా నమోదైంది. ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 95 శాతం మేర ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫలితాల్లోనూ ఎంజేపీ కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విషయం విధితమే. ఇంటర్ రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు పరిశీలిస్తే... ఫస్ట్ ఇంటర్ లో 70 శాతం ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాలు 92.40 శాతం మేర ఫలితాలు సాధించాయి. ఇంటర్ సెకండియర్ లో రాష్ట్ర వ్యాప్తంగా 83 శాతం మేర ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాల విద్యార్థులు 98 శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం.

**ఎంజేపీ బీసీ విద్యార్థులదే పైచేయి**

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు పరిశీలిస్తే... ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లతో సమానంగా ఎంజేపీ బీసీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. ఏపీ మోడల్ స్కూళ్లు 84 శాతం, సోషల్ వెల్ఫేర్ స్కూళ్లు 89.5 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ 67.6 శాతం, కేజీబీవీ పాఠశాలలు 83 శాతం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 71.9 శాతం, ఎయిడెడ్ స్కూళ్లు 73.3 శాతం, మున్సిపల్ పాఠశాలలు 69.3 శాతం, ప్రభుత్వ పాఠశాలలు 62.7 శాతం మాత్రమే ఫలితాలు సాధించాయి. ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు 95 శాతం మేర ఫలితాలు సాధించాయి. వాటితో సమానంగా ఎంజేపీ స్కూళ్లు కూడా 95 శాతం మేర ఫలితాలు సాధించడం విశేషం.



**ఈ విజయం సీఎం చంద్రబాబుదే.**

టెన్త్ ఫలితాల్లో ఎంజేపీ బీసీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఎంజేపీ బీసీ స్కూళ్లు ఫలితాలు సాధించాయన్నారు. 29 స్కూళ్లో వంద శాతం పలితాలు రావడంపై ఆమె ఆనందం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థుల విద్యకు ఎంతో ప్రాధాన్యమిస్తోందని, సీఎం చంద్రబాబు ఆశయాలు నెరవేర్చేలా టెన్త్ లో ఫలితాలు రాబట్టినందుకు ఆమె విద్యార్థులను అభినందించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో విశేష కృాఎషి చేసిన ఎంజేపీ బీసీ ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి కూడా మంత్రి సవిత అభినందనలు తెలిపారు. అధికారంలోకి రాగానే డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీల బకాయిల చెల్లించామన్నారు. హాస్టళ్ల మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనకు నిధుల మంజూరు చేశామన్నారు. ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లతో పాటు విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. హాస్టళ్లకు నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యేలా ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల్లోనూ పట్టు సాధించేలా ఉపాధ్యాయులతో నిరంతర పర్యవేక్షణతో పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించామన్నారు. ఈ విజయం ముమ్మాటికీ సీఎం చంద్రబాబుదేనని మంత్రి సవిత స్పష్టంచేశారు.

## జైలుకు ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బాలీవుడ్ నటి కాదాంబరి జెత్వానీపై వేధింపుల కేసులో ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులుకు కోర్టు రిమాండ్ విధించింది. వచ్చే నెల 7 వరకు పీఎస్ఆర్ ను రిమాండ్ కు పంపుతూ నేడు కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసులో అరెస్టైన పీఎస్ఆర్ ను అరెస్టు చేసిన సీఐడీ పోలీసులు బుధవారం ఉదయం థర్డ్ ఏసీజేఎమ్ కోర్టులో హాజరుపర్చారు. న్యాయమూర్తి ఛాంబర్‌లో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా తనపై నమోదైన కేసుకు సంబంధించి న్యాయమూర్తి ఎదుట లాయర్‌తో కలిసి పీఎస్ఆర్ స్వయంగా వాదనలు వినిపించారు. జెత్వానీ కేసులో ఏం జరిగిందనే అంశాలను జడ్జికి వివరించారు. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, తన పాత్ర లేకపోయినా తన మీద కేసు పెట్టారని వాదించారు. తనపై తప్పుడు కేసు నమోదు చేశారని, తనకూ ఈ కేసుకు సంబంధం లేదని పీఎస్ఆర్ తెలిపారు. మాజీ డీసీపీ విశాల్ గున్నిని ప్రొటెక్ట్ చేస్తామని ప్రభుత్వం నుంచి హామీ రావడంతో అప్రూవర్‌గా మారి.. ఈ కేసులో తనకు సంబంధం లేని విషయాలను చెప్పించారని న్యాయమూర్తి ముందు చెప్పుకొచ్చారు. 164 స్టేట్‌మెంట్ ఇవ్వమని విశాల్ గున్నీని అడిగినా ఇవ్వడానికి ఆయన నిరాకరించారని తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన న్యాయమూర్తి ముందు పీఎస్ఆర్ ఆంజనేయులు, ఆయన తరవు న్యాయవాదులు వాదనలు వినిపించారు.ఈ కేసులోని టెక్నికల్ డిటైల్స్ చెప్పుకొచ్చారు. మిగితా నిందితులకు హైకోర్టు బెయిల్ ఇచ్చిందని.. అసలు రిమాండ్ విధించాలనే దానికి బేస్ లేదన్నారు. రిమాండ్ రిజెక్ట్ చేయాలని కోరుతున్నామని న్యాయవాది నగేష్ రెడ్డి వాదించారు.

నటిపై అక్రమ కేసు : రాజేంద్రప్రసాద్

న్యాయమూర్తి ముందు సీఐడీ తరవున రాజేంద్రప్రసాద్ వాదనలు వినిపించారు. ఈ కేసులో ఇంటెలిజెన్స్ డీజీగా ఉన్నప్పుడు ఆయన ఇచ్చిన ఆదేశాల మేరకే ముంబై నటిపై అక్రమ కేసు నమోదు చేశారన్నారు. ఇదే విషయాన్ని విశాల్ గున్ని కూడా సీఐడీ విచారణలో వెల్లడించారని తెలిపారు. ఆగమేఘాల మీద విశాల్ గున్నిని అప్పటి కమిషనర్ అప్పటి సీఎంవోకు పిలిపించారని న్యాయవాది రాజేంద్రప్రసాద్ వాదనలు వినిపించారు.

## నీటిబొట్టుతో సరికొత్తగా హైడ్రా లోగో



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కొత్త లోగోను విడుదల చేసింది. ఇప్పటి వరకు ఈవీడీఎం లోగోనే హైడ్రా వినియోగిస్తూ వచ్చింది. అయితే ఇప్పుడు కొత్తగా జలవనరుల శాఖను పోలి ఉండేలా లోగోను రూపొందించింది హైడ్రా. హెచ్ అక్షరంపై నీటి బొట్టుతో హైడ్రా లోగోను రూపకల్పన చేశారు. ఇకపై కొత్త లోగోతోనూ హైడ్రా కార్యకలాపాలు కొనసాగనున్నాయి. హైడ్రా కార్యాలయం, వాహనాలు, సిబ్బంది యూనిఫాంపై కూడా కొత్త లోగో కనిపించనుంది. అలాగే హైడ్రా అధికారిక ట్విట్టర్ (ఎక్స్) అకౌంట్‌కు కొత్త లోగోను ప్రొఫైల్ పిక్చర్‌గా పెట్టారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ అక్రమార్కుల్లో గుండెల్లో గుబులు పుట్టిస్తోంది హైడ్రా. ప్రజలను విపత్తుల నుంచి రక్షించడమే కాకుండా.. వారి ఆస్తులను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను తెరపైకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. హైడ్రా వచ్చి కొత్తలోనే తన మార్క్‌ను చూపించింది. నగరంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి కట్టిన నిర్మాణాలపై హైడ్రా పంజా విసిరింది. ఇప్పటి వరకు అనేక అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేసింది. చెరువులు, కుంటలపై నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేసింది హైడ్రా. అలాగే అక్రమ నిర్మాణాలపై ప్రజల నుంచి వస్తున్న వినతులపై వెంటనే స్పందిస్తూ.. ముందుగా వారికి నోటీసులు ఇచ్చి.. ఆపై వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోతే వెంటనే యాక్షన్‌లోకి దిగుతోంది హైడ్రా. మరోవైపు నగరంలోని అంబర్‌పేట్ బతుకమ్మకుంట అభివృద్ధి పనులను హైడ్రా మొదలుపెట్టింది. బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ అభివృద్ధి పనులను ప్రారంభించారు. వచ్చే బతుకమ్మ ఉత్సవాల నాటికి బతుకమ్మ కుంటను సిద్ధం చేస్తామని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు. బతుకమ్మ కుంటలోనే ఈసారి బతుకమ్మ ఉత్సవాలు జరుగుతాయన్నారు. బతుకమ్మ కుంట కోర్టు వివాదం పరిష్కారమైందని రంగనాథ్ చెప్పుకొచ్చారు. స్థానికులతో కలిసి పూజలు చేసి బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను కమిషనర్ ప్రారంభించారు.

# హైదరాబాద్ చేరుకున్న సీఎం రేవంత్

**• జపాన్ పర్యటన విజయవంతం • ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు • 12,062 కోట్ల పెట్టుబడులపై ఒప్పందం • ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని అంచనా**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ నెల 16వ తేదీన రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనకు వెళ్లింది. అక్కడ వివిధ కంపెనీలతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించింది. ఈ క్రమంలో రూ. 12,062 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పెట్టుబడుల ద్వారా తెలంగాణ యువతకు సుమారు 35,000 ఉద్యోగ అవకాశాలు వస్తాయని ప్రభుత్వం తెలిపింది. జపాన్‌కు చెందిన మారుబెని కంపెనీ హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసేందుకు ఒప్పందం చేసుకుంది. రూ. 1,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఎన్టీటీ డేటా, నెయిసా సంస్థలతోనూ తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఆ సంస్థలు రూ. 10,500 కోట్ల పెట్టుబడులతో హైదరా బాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నాయి.

## హైకోర్టులో సీఎం రేవంత్ పిటిషన్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. పార్టీకి పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

## ప్రశాంతంగా ముగిసిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోలింగ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైద్రాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి బుధవారం జ్రిగిన పోలింగ్ ప్రాంతంగా ముగిసిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. ఉద్యం 8గంట్ల నుండి సాయంత్రం 4 గంట్ల వ్రకు పోలింగ్ నిర్వహించగా, మధ్యాహ్నం 2 గంటల వరకే 78.57 శాతం ఓట్లు పోల్ అయ్యాయ్ని తెలిపారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాల్లో మొత్తం ఓటర్లు 112 మందిలో 88మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 112 ఓటర్లలో ఎక్స్ అఫిషియో మెంబర్ 31 కాగా, అందులో 22 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 81 మంది కార్పొరేటర్ల లో 66 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు 37.51 శాతం పోలింగ్ నమోదు కాగా,

మధ్యాహ్నం 12 గంటల వరకు 77.68 శాతం, మధ్యాహ్నం 2 గంటల వరకు 78.57 శాతం పోలింగ్ నమోదు అయ్యింది సాయంత్రం 4 గంటల వరకు 78.57 శాతం నమోదు అయ్యింది. ఎన్నికల ప్రిశీల్కులు సురేంద్ర మోహన్ రిటర్నింగ్ అధికారితో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను రిసెప్షన్ సెంటర్ కు బందోబస్తుతో తీసుకువచ్చిన పిదప పరిశీలన చేసిన తర్వాత స్ట్రాంగ్ రూం లో భద్రపరిచారు. స్ట్రాంగ్ రూం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు. ఈ నెల 25న ఉద్యం 8గంట్లు ఓట్ల లెక్కింవు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పన్వర్ హాల్ లో నిర్విహించ్డం జ్రుగుతుంది.

## ఉగ్రవాద దాడికి నిఘా వైఫల్యమే కారణం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడికి నిఘా వైఫల్యమే కారణమని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. ఈ దాడిని ఊచకోతగా ఆయన అభివర్ణించారు. బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. ఇది ఉరి ప్రాంతం, పుల్వామా సంఘటనల కంటే ప్రమాదకరమైందని, బాధాకరమైందన్నారు. ఈ సంఘటనపై నరేంద్ర మోడీ ప్రభుత్వం జవాబుదారీతనంగా వ్యవహరించాని డిమాండ్ చేశారు. పహల్గామ్‌లో మతం అడిగిన తర్వాత ఉగ్రవాదులు అమాయక ప్రజలను విచక్షణారహితంగా చంపారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మేము ఆశిస్తున్నాం. మరో ముఖ్యమైన విషయం కూడా ఉంది. ఈ ఘటనకు నిఘా వైఫల్యమే కారణం అని ఒవైసీ హైదరాబాద్‌లో విలేకరులతో అన్నారు. ఈ ఉగ్రవాదులందరికీ ప్రభుత్వం గుణపాఠం నేర్పుతుందని, బాధిత కుటుంబాలకు వీలైనంత త్వరగా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్లో జరిగిన ఉగ్రమూకల దాడిపై ఎమ్ఐఎమ్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ నిన్న కూడా స్పందించారు. ఆర్మీ దుస్తుల్లో వచ్చి అమాయకులను చంపడం దుర్మార్గమైన చర్య అన్నారు. టూరిస్టులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కేంద్రానికి సూచించారు. కాగా, మంగళవారం అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటిస్తున్న పలువురు పర్యటకులపై ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొనే పహల్గాంలోని బైసరన్ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకొని అటాక్ చేశారు. ఈ ఘటనలో 28 మంది మరణించినట్లు సమాచారం.

# ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**• సన్న బియ్యం కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయం • దేశంలో తెలంగాణలో మాత్రమే ఈ కార్యక్రమం జరుగుతుంది • అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునేలా కేంద్రం కృషి చేయాలి • సన్న బియ్యం లబ్ధిదారు తలారి చంద్రయ్య నివాసంలో భోజనం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణ ప్రజలందరికీ న్యాయం చేయలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. బుధవారం కోహెడ మండల కేంద్రంలో సన్న బియ్యం లబ్ధిదారు తలారి చంద్రయ్య నివాసంలో భోజనం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ,జిల్లా కలెక్టర్ మను చౌదరి,ఇతర అధికారులు. సన్న బియ్యం పథకం ప్రారంభించిన తరువాత తమ కుటుంబానికి ఎంతో లబ్ధి జరుగుతుందని తెలిపిన తలారి చంద్రయ్య కుటుంబ సభ్యులు..

వారికి ఎన్ని కిలోల సన్న బియ్యం వస్తున్నాయి గతంలో ఉన్నప్పుడు ఇప్పుడున్న పరిస్థితుల పై ఆరా తీసిన మంత్రి. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి పౌరుడు సన్న బియ్యం తినాలని ఉగాది పండుగ నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. కోహెడ మండలంలోని తలారి చంద్రయ్య మల్లవ్వ ఇంట్లో జిల్లా కలెక్టర్, నేను ,మండల పార్టీ నాయకులు అందరం కలిసి వారింట్లో భోజనం చేశాం. మల్లవ్వ మంచి భోజనం పెట్టింది.. వారిది రేకుల గుడిసె. వారికి ఇందిరమ్మ ఇళ్లు కావాలని అడిగారు.. వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం. ఒకవైపు సన్న బియ్యం మరోవైపు ఇందిరమ్మ ఇల్లు ,కొత్త రేషన్ కార్డులు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించడానికి మెస్ చార్జీలు ,కాస్మొటిక్ ఛార్జీలు పెంచాం , ఉద్యోగ నియామకాలు చేశాం, సన్న వడ్లకి 500 బోనస్,ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయాలనీ చాలా కార్యక్రమాలు కొనసాగిస్తుంది సన్న బియ్యం కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయం దేశంలో తెలంగాణలో మాత్రమే ఈ కార్యక్రమం జరుగుతుంది. దీనిని కూడా రాద్ధాంతం చేసే ప్రయత్నం వద్దు దీనిని కూడా మిగతా రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునేలా కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారు చెప్తే సంతోషిస్తాం. ఎవరు హక్కుదారులు ఎవరు వాటదారులు అనే సందర్భం కాదు. సన్న బియ్యం తింటున్న ప్రజలకు ఇంకా ఏవిధంగా మేలు చేయాలనే ఆలోచిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

**ఉగ్రవాదుల దాడి బాధాకరం**

జమ్మూ కాశ్మీర్ లో నిన్న జరిగిన ఘటన బాధాకరమైంది ,దుఃఖ భరితమైందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం రాజకీయాలకతీతంగా కఠినంగా వ్యవహరించాలి. దేశంలో వివిధ అంశాల మీద బేధాభిప్రాయాలు ఉంటాయి కావచ్చు కానీ దేశ అంతర్గత భద్రతకు సంబంధించి అంతర్జాతీయ అంశాలకు సంబంధించి వచ్చినప్పుడు అందరూ ముక్తకంఠంతో అందరం ఏకాభిప్రాయంతో ఉంటాం. కేంద్ర ప్రభుత్వానికి ఈ అంశంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుంది. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్న. ఈ సంఘటన తలవంచుకునే కార్యక్రమం. మూడు రోజుల క్రితం ఈ ప్రాంతానికి పోయి వచ్చిన. టూరిస్ట్ లు ఎవరైనా రావచ్చు అని అక్కడి స్థానికులు చేస్తున్నారు..టూరిస్ట్ లు వస్తేనే మాకు ఉపాధి అని తెలిపారు. టూరిస్టులకు స్థానికులు సహకరిస్తున్నారు. ఈ దుశ్చర్యం వల్ల ఆ వర్గానికి సంబంధించిన వారి ఉపాధి అవకాశాలు దెబ్బతీసినట్టే. 15 లక్షల మంది 15 రోజుల్లో అక్కడ విజిటింగ్ చేశారు. శాంతి భద్రతల సమస్య వస్తె అక్కడికి టూరిస్ట్ లు రారు. ఇది జమ్మూ కాశ్మీర్ స్థానికులకే ఇబ్బంది .. వాళ్ళ కడుపు కొట్టినట్టే.కేంద్రం ఎటువంటి సంకోచం లేకుండా కఠినంగా వ్యవహరించాలనీ కోరుతున్న మృతుల కుటుంబాలకు సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు.

## త్వరలో టీపీసీసీ ప్రక్షాళన



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో టీపీసీసీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని కార్యవర్గాల కూర్పు ఉంటుందని చెప్పారు. గాంధీభవన్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర పరిశీలకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. పార్టీ ప్రక్షాళనకు ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ దిశానిర్దేశం చేశారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పరిశీలకులకు మూడు దశల్లో టాస్క్ నిర్దేశించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఏప్రిల్ 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. జిల్లా సమావేశాలకు బ్లాక్, మండల అధ్యక్షులను ఆహ్వానించాలని సూచించారు. ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోటీ చేసిన అభ్యర్థులు, ఏఐసీసీ, పీసీసీ ఆఫీస్ బేరర్లు, జిల్లా స్థాయి సీనియర్ నాయకులను ఆహ్వానించాలనిమహేష్ కుమార్ గౌడ్ సూచించారు. టాస్క్ -2లో అసెంబ్లీ, బ్లాక్ లెవెల్ మీటింగ్స్, టాస్క్-3లో మండల మీటింగ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాలు తెలంగాణలో పెద్ద ఎత్తున విజయవంతం అవుతున్నాయని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కో ఆర్డినేటర్లు ఇచ్చిన బాధ్యతలను మంచిగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేతలు తెలంగాణలో జరుగుతున్న జై బాపు, జై భీమ్ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారని చెప్పారు. పార్టీ పటిష్టతకు సంస్థాగత నిర్మాణం చాలా కీలకమని మహేష్ కుమార్ గౌడ్ ఉద్ఘాటించారు.

**కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉంది..మీనాక్షి నటరాజన్**

కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని.. బ్రిటిష్ వాళ్లతో కూడా పోరాటం చేసిందని ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ తెలిపారు. విస్తృత భావజాలం ఉన్న పార్టీ అని.. జాతీయ స్థాయి ఆలోచనలతో కాంగ్రెస్ పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలతో నడుస్తుందని తెలిపారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని సూచించారు. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్‌గా పని చేయాలని మీనాక్షి నటరాజన్ ఆదేశించారు. ప్రస్తుతం గుజరాత్ మోడల్‌గా పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని మీనాక్షి నటరాజన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు విస్తారంగా జనంలోకి పోవాలని సూచించారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో కులగణన 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రేవంత్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తుచేశారు. దేశంలో మోదీ ప్రభుత్వం, గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రేవంత్ ప్రభుత్వం చేపట్టిందని ఉద్ఘాటించారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మీనాక్షి నటరాజన్ సూచించారు.

# మహిళలను కోటీశ్వరులను చేస్తాం

**• గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి • త్వరలోనే మహిళలకు మీసేవ.. పౌల్ట్రీ.. డైరీ వ్యాపారాలు ఏర్పాటుకు ప్రోత్సాహం • ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ఈషా ప్రైవేట్ హాస్పటల్ ను ప్రారంభించిన మంత్రి డాక్టర్ ధనసరి (అనసూయ) సీతక్క**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రములో మహిళా శక్తి క్యాంటీన్ మరియు ఇషా ప్రైవేట్ హాస్పటల్ ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఈ సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు రుణాలు బ్యాంక్ లీకేజీ ద్వారా అందించామని రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభించడం జరుగుతుందని.. నూతనమైన ఆహార పదార్థాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. అదే విధంగా మహిళలు మీ సేవ కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్మెంట్, డైరీ ఫాంలు, సోలార్ లైట్స్.. అదేవిధంగా 60 లక్షల పాఠశాల ఏక రూప దుస్తులను మహిళా సంఘాల ద్వారా కుట్టించామని పేర్కొన్నారు. మహిళా శక్తి క్యాంటీన్‌లలో ఆహారం అమ్మ చేతి వంటల ఉండాలని.. నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లు దేశానికే ఒక బ్రాండ్ గా నిలవాలని, స్థానిక వనరులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మహిళా శక్తి బిజినెస్ మోడల్స్ ను త్వరలోనే రూపొందిస్తామన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు అందించడంతో పాటు మీసేవ, పౌల్ట్రీ, డైరీ వ్యాపారాలు, క్యాంటీన్ల ఏర్పాటుకు అన్ని రకాల ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందించడంతోపాటు.. వడ్డీ లేని రుణ సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని మంత్రి సీతక్క తెలిపారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**రామాలయ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి సీతక్క**

ములుగు జిల్లా కేంద్రములోని రామాలయ ప్రాంగణములో రూ. 10 లక్షల రూపాయల తో ఆలయ అభివృద్ధి కి భూమి పూజ చేసిన మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని, రాబోయే రోజుల్లో ఇంకా కొన్ని పనులు చేపట్టే విధంగా కృషి చేస్తానని ములుగు నియోజక వర్గంలోని అన్ని గుడులకు నిధులు కేటాయించి అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఉగ్రదాడిని ఖండించిన మంత్రి సీతక్క**

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిపై స్పందించిన మంత్రి సీతక్క. జమ్ము కశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తున్నాను.ఎలాంటి సిద్ధాంతం లేని ముష్కర మూక సాధారణ పౌరులను చంపడం దుర్మార్గం. ప్రజల ప్రాణాలను బలిగొనాలని ఏ మతము చెప్పదు ఉగ్రదాడికి దిగిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి. ఉగ్రదాడిలో తమ ఆత్మీయుల ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని మంత్రి సీతక్క తెలిపారు.

## తెలంగాణ ప్రజల గొంతుక బీఆర్ఎస్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి దగ్గర జరుగుతున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించారు. సభ ప్రాంగణంలోనే ముఖ్య కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడి కేటీఆర్.. టీఆర్ఎస్ కి ఒక విశిష్టత ఉంది.. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న పార్టీలు రెండు మాత్రమే ఉన్నాయి.. ఇక, తెలంగాణ ప్రజల గొంతుగా పార్టీ పేరు తెచ్చుకుంది టీఆర్ఎస్.. ప్రజలు ఏ బాధ్యత ఇచ్చిన దాన్ని ప్రజల ఆకాంక్షల మేరకు పని చేస్తున్న పార్టీ అని కేటీఆర్ పేర్కొన్నారు. కాగా, ఉద్యమ జిల్లాలో 1250 ఎకరాల ఏర్పాట్లు పరిశీలించామని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఏ మూల నుంచి వచ్చే ఏ సోదరుడికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాం.. 40 వేల వాహనం సౌకర్యం కలిపిస్తున్నాం.. వాహనాలు దూరం పెట్టి నడుచుకుంట రాకుండా సభ వేదిక దగ్గరనే పార్కింగ్ సౌకర్యం కల్పించారు.. నాలుగు ఏరియాలో పార్కింగ్ సౌకర్యాలు ఉంటాయి.. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని మంచి నీటి సౌకర్యాలు కలిపిస్తున్నాం.. 100 వైద్య బృందాలు అందుబాటులో ఉంచామని చెప్పుకొచ్చారు. ఇక, 20 అంబులెన్స్ అందుబాటులో ఉంచాం.. కరెంటు సమస్యలు లేకుండా 200 జనరేటర్లు సిద్ధం చేసుకుంటున్నామని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.

# వెట్టి చాకిరి ఇంకెంత కాలం

**• 15 ఏళ్లుగా కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు • ప్రభుత్వం వెంటనే భేషరతుగా పర్మినెంట్ చేయాలి • తెలంగాణలోని 12 యూనివర్సిటీల అసిస్టెంట్ ప్రొఫెసర్ల భారీ ర్యాలీ • మద్దతు తెలిపిన బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య • ప్రభుత్వం వెంటనే వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః యూనివర్సిటీలలో పనిచేసే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలకు చెందిన వందలాదిమంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ నుంచి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వరకు భారీ ప్రదర్శన జరిపి ధర్నా తెలిపారు. ధర్నా సందర్భంగా భారీ పోలీస్ బందోబస్తు జరిపారు ధర్నా అనంతరం జరిగిన సభలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ 15 సంవత్సరాల నుంచి కాంట్రాక్టు పద్ధతికి పనిచేస్తున్న వీరిని ఎలాంటి షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు వీరి డిమాండ్లు న్యాయమైనవి జూనియర్ కాలేజీలలో పనిచేస్తూ డిగ్రీ కాలేజీ లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెండు సంవత్సరాల క్రితమే పర్మినెంట్ చేశారు అలాగే ఇతర రాష్ట్రాలలో ముఖ్యంగా కర్ణాటక తమిళనాడు ఒరిస్సా పంజాబ్ వెస్ట్ బెంగాల్ తమిళనాడు ఒరిస్సా పంజాబ్ పశ్చిమబెంగా మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు వచ్చే ఇళ్లను లేదా సుప్రీంకోర్టు అనేక తీర్పురాణం తిరువురాల తీర్పురాళ్ల 2004 రోజు కంటే ఎక్కువ కాలం పని చేస్తున్న వారినికాంట్రాక్టు లెక్చరర్ లను పర్మినెంట్ చేయడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు పైగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కాంట్రాక్టర్ లెక్చరర్లను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు కానీ అధికారంలోకి వచ్చాక మరిచారన్నారు కాంట్రాక్టు లెక్చరర్ లను పర్మినెంట్ చేయడం వలన ప్రభుత్వానికి వచ్చే ఇబ్బంది ఏమీ లేదు యూనివర్సిటీలలో మూడు వేలకు పైగా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీయున్నవి. కాంట్రాక్టు వాళ్ళు కేవలం 1200 మంది మాత్రమే ఉన్నారు. పర్మనెంట్ పోస్టు లేక యూనివర్సిటీలో ప్రమోషన్లు లేక ప్రొఫెసర్ పోస్టులు ఒకవైపు పైగా ఖాళీగా ఉన్నవి రీచార్జ్ లేక విద్యా ప్రమాణాలు దెబ్బతిన్నాయి... పర్మనెంట్ పోస్టు లేక యూనివర్సిటీలో పర్మినెంట్ పోస్టులు లేక యూనివర్సిటీలలో ప్రమోషన్లు లేక ప్రొఫెసర్ పోస్టులు ఒక వెయ్యి ఖాళీలు ఉన్నవి. రీసెర్చ్ లేక విద్యా ప్రమాణాలు దెబ్బ తిన్నాయి..కాంట్రాక్టు లెక్చరర్ లను పర్మినెంట్ చేయడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు పైగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కాంట్రాక్టర్ లెక్చరర్లను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు కానీ అధికారంలోకి వచ్చాక మరిచారన్నారు కాంట్రాక్టు లెక్చరర్ లను పర్మినెంట్ చేయడం వలన ప్రభుత్వానికి వచ్చే ఇబ్బంది ఏమీ లేదు యూనివర్సిటీలలో మూడు వేలకు పైగా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీయున్నవి. కాంట్రాక్టు వాళ్ళు కేవలం 1200 మంది మాత్రమే ఉన్నారు. పర్మనెంట్ పోస్టు లేక యూనివర్సిటీలో ప్రమోషన్లు లేక ప్రొఫెసర్ పోస్టులు ఒకవైపు పైగా ఖాళీగా ఉన్నవి రీచార్జ్ లేక విద్యా ప్రమాణాలు దెబ్బతిన్నాయి... పర్మనెంట్ పోస్టు లేక యూనివర్సిటీలో పర్మినెంట్ పోస్టులు లేక యూనివర్సిటీలలో ప్రమోషన్లు లేక ప్రొఫెసర్ పోస్టులు ఒక వెయ్యి ఖాళీలు ఉన్నవి. రీసెర్చ్ లేక విద్యా ప్రమాణాలు దెబ్బ తీస్తున్నారని కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ న్యాయమైన వీరి డిమాండ్ ను అంగీకరించాలని కోరారు పర్మనెంట్ చేయడానికి ముఖ్యమంత్రి సుముఖంగా ఉన్న అధికారులు కొందరు అడ్డు తగులుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రవితేజ, పరశురాం, నీలా వెంకటేష్, రాజేందర్, సతీష్, రవి తదితరులు ప్రసంగించారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
24 ఏప్రియల్ 2025

సంపాదకీయం
editpage@suryaa.com

# ఉగ్రవాద హింసతో ఎరుపెక్కిన కాశ్మీర్ !

2025 ఏప్రిల్ 22న కశ్మీర్లో జరిగిన పహల్గామ్ ప్రాంతంలోని బైసరాన్ మైదానంలో జరిగిన ఉగ్రవాద దాడి భారతదేశానికి, ముఖ్యంగా కశ్మీర్ ప్రాంతానికి తీవ్ర భద్రతా, రాజకీయ, సామాజిక, ఆర్థిక సవాళ్లను కలిగించింది. ఈ దాడిలో 26 మంది పర్యాటకులు మరణించారు, 17 మంది గాయపడ్డారు. మొత్తం 41 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. ఈ దాడి భారతదేశంలో 2008 ముంబై దాడుల తర్వాత అత్యంత ప్రముఖ పౌరులపై జరిగిన ఉగ్రవాద దాడిగా పరిగణించబడుతోంది.

ఇటీవల కాలంలో జమ్మూకాశ్మీర్లో ఇదే అతిపెద్ద దాడి. మినీ స్విట్జర్లాండ్గా పేరొందిన బైసరన్లోని గడ్డి మైదానాలు పర్యాటకంగా ప్రసిద్ధి చెందాయి. ఇక్కడ పర్యాటకుల్ని కేవలం నడవడానికి, లేదా రైడింగ్కు మాత్రమే అనుమతిస్తారు. మంగళ వారం మైదానంలో ఉన్న పర్యాటకులపై మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో సమీప అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఉగ్రవాదుల గుంపు పర్యాటకులపై విచక్షణారాహిత్యంగా కాల్పులకు తెగబడ్డారు. సుమారు నాలుగు నుంచి ఆరు మంది ఉగ్రవాదులు సైనికుల వేషధారణలో ఉన్నారు. వారు సమీప అడవుల నుంచి వచ్చి పర్యాటకులపై కాల్పులు జరిపారు. సాక్షుల ప్రకారం, ఉగ్రవాదులు మొదట పోలీసుల వేషం ధరించి పర్యాటకుల పేర్లు అడిగారు, తర్వాత అకస్మాత్తుగా కాల్పులు జరిపారు. వారు పురుషులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు, మహిళలను ఎక్కువగా వదిలి పెట్టారు. కొంతమంది పర్యాటకులను మతపరమైన గుర్తింపు కోసం ప్రశ్నించారు, వారు సమాధానాలు ఇవ్వకపోతే కాల్పులు జరిపారు. కొంతమంది మహిళలను ఉద్దేశించి, "మీరు ఈ భయంకర సంఘటనలను భారత ప్రధాని నరేంద్ర మోదీకి తెలియజేయడానికి వదిలి పెట్టాం" అని చెప్పారు. వీడియో ఫుటేజ్లో రక్తపు ముద్దలతో పడి ఉన్న పర్యాటకులు, సహాయం కోసం వేడుకుంటున్న వారు కనిపించారు.

ఇండియాలో ఉగ్రవాదం చాలా కాలంగా తీవ్ర ప్రభావం చూపిస్తూ వస్తోంది. ఇది కేవలం భద్రతపరమైన సమస్య మాత్రమే కాదు, దేశ ఆర్థిక వ్యవస్థ, సామాజిక సమరసత, ప్రజల మనోభావాలు అన్నింటినీ తీవ్రంగా ప్రభావితం చేసింది. దేశం 1980ల నుంచే వివిధ ప్రాంతాల్లో వివిధ రకాల ఉగ్రవాదాలను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా కశ్మీర్ లోయ, పంజాబ్, ఉత్తర-పూర్వ రాష్ట్రాలు, మధ్యభారత మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు ఈ ప్రభావాన్ని తీవ్రమైన రూపంలో అనుభవించాయి. 1989 తర్వాత కశ్మీర్ లోయలో ఉగ్రవాదం తీవ్రతను సాధించింది. పాకిస్తాన్కు చెందిన ఉగ్రవాద సంస్థలు, ముఖ్యంగా లష్కరే తోయ్బా, జైషే మహ్మద్ వంటి సంస్థలు భారత్లో అనేక దాడులను జరిపాయి. పంజాబ్లో 1980లలో కలిసిన ఉద్యమాలు, ఖలిస్థాన్ ఉద్యమం పేరుతో ఉగ్రవాదం ప్రబలింది. ఉత్తర-పూర్వ రాష్ట్రాల్లో నేషనలిస్టు భావాలు కలిగిన గెరిల్లా గ్రూపులు ప్రభుత్వం వ్యతిరేకంగా పనిచేసాయి. అదే సమయంలో మధ్యభారత రాష్ట్రాలలో మావోయిస్టులు (నక్సలైట్లు) సామ్యవాద సిద్ధాంతాల పేరుతో ప్రజలపై, పోలీసులపై దాడులు చేశారు.

భారతదేశంలో కొన్ని ప్రధానమైన ఉగ్రదాడులు దేశ చరిత్రలో మర్చిపోలేని ఘటనలుగా మిగిలిపోయాయి. 1993లో ముంబైలో జరిగిన బాంబు దాడుల్లో 257 మంది మరణించారు. 2001లో పార్లమెంట్పై జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్యంపై నేరుగా దాడిగా పరిగణించబడింది. 2008 నవంబర్ 26న ముంబైలో జరిగిన 26/11 దాడులు ప్రపంచవ్యాప్తంగా భారతదేశ భద్రతపై ప్రశ్నలు తెచ్చాయి. ఈ దాడుల్లో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. 2016లో ఉరి సైనిక స్థావరంపై జరిగిన దాడిలో 19 మంది జవాన్లు మరణించగా, 2019లో పుల్వామాలో జైషే మహ్మద్ చేపట్టిన ఆత్మాహుతి దాడిలో 40 మంది సి ఆర్ పై ఎఫ్ సిబ్బంది మరణించారు.

ఈ దాడులన్నింటికీ భారత ప్రభుత్వం తక్షణమే మరియు దీర్ఘకాలికంగా గట్టి చర్యలు తీసుకుంది. మొదటిగా, ఉగ్రవాదం ఎదుర్కొనేందుకు ప్రభుత్వం పలు చట్టాలను రూపొందించింది. ముఖ్యంగా ఉపా ,పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ వంటి చట్టాలు ఉగ్రవాదులపై నిర్బంధ చర్యలు తీసుకోవడంలో కీలకంగా మారాయి. ఉగ్రవాద సంస్థలను నిషేధించడంలో ఈ చట్టాలు కీలక పాత్ర వహించాయి.

2008 ముంబై దాడి తర్వాత సముద్ర భద్రతపై భారత ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. కోస్టల్ పోలీస్, నేవీ, కోస్ట్ గార్డ్ సంస్థల మధ్య సమన్వయం పెంచింది. సరిహద్దుల్లో గగనతల పర్యవేక్షణను పెంచింది. ఉరి దాడి తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తాన్ నియంత్రిత కశ్మీర్ ప్రాంతంలో ఉగ్రవాద శిబిరాలపై "సర్జికల్ స్ట్రైక్స్" చేపట్టి ప్రపంచానికి తాము ఉగ్రవాదానికి ఎలా ప్రతిస్పందిస్తామో చూపించింది. అలాగే, పుల్వామా దాడికి ప్రతిగా 2019 ఫిబ్రవరి 26న బాలాకోట్లో ఎయిర్ స్ట్రైక్స్ నిర్వహించింది.

భద్రతా వ్యవస్థలో సంస్కరణలతో పాటు భారత ప్రభుత్వం ఇంటెలిజెన్స్ సమన్వయాన్ని బలోపేతం చేసింది. మల్టీ ఏజెన్సీ సెంటర్ ఏర్పాటుతో వివిధ ఇంటెలిజెన్స్ సంస్థల మధ్య సమాచార మార్పిడిని వేగవంతం చేసింది. జాతీయ దర్యాప్తు సంస్థ ద్వారా గూఢచర్యం, విచారణ, న్యాయ ప్రక్రియలను సమర్థవంతంగా అమలు చేయగలగడం జరిగింది.

2014 నుంచి 2018 మధ్య కాలంలో భారతదేశంలో జరిగిన దాడుల గణాంకాలు చూస్తే, జమ్మూ-కశ్మీర్ ప్రాంతంలో మాత్రమే సుమారు 1300 పైగా దాడులు జరిగాయి. ఉత్తర-పూర్వ రాష్ట్రాలలో ఈ కాలంలో 700కు పైగా సంఘటనలు జరిగాయి. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో ఈ కాలంలో దాదాపు 900కు పైగా దాడులు జరిగాయి. ఈ గణాంకాల ఆధారంగా భారతదేశం ఉగ్రవాదం ఎదిరించడంలో ఎలా ముందున్నదో, మరియు ఇంకా ఎలాంటి మెరుగుదలలు అవసరమో తెలుస్తోంది.

ఈ దాడి కశ్మీర్లో భద్రతా పరిస్థితులను మరింత కష్టతరం చేసింది. పర్యాటకులు, యాత్రికులు, స్థానికులు, భద్రతా సిబ్బంది అన్నీ లక్ష్యంగా మారడం భద్రతా వ్యవస్థపై నమ్మకాన్ని తగ్గిస్తుంది. ప్రభుత్వం పర్యాటకులను, యాత్రికులను రక్షించడానికి మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.కశ్మీర్లో పర్యాటకులు ప్రధాన ఆర్థిక వనరులలో ఒకటి. ఈ దాడి పర్యాటకుల భద్రతపై సందేహాలను కలిగించింది, తద్వారా పర్యాటకుల సంఖ్య తగ్గిపోవచ్చు. ఇది స్థానిక వ్యాపారాలు, హెూటళ్లు, రవాణా రంగాలకు నష్టాన్ని కలిగిస్తుంది.

ఈ దాడి కశ్మీర్లో మతపరమైన, ప్రాంతీయ విభజనలను పెంచే అవకాశం ఉంది. వివిధ మతాలకు చెందిన వ్యక్తుల మధ్య అనుమానాలు, భయాలు పెరిగే అవకాశం ఉంది. ఇది సామాజిక సమరసతకు ముప్పు కలిగిస్తుంది.భారత ప్రభుత్వం కశ్మీర్లో ప్రత్యేక స్థితిని రద్దు చేసిన తర్వాత, ఉగ్రవాద చర్యలు పెరిగాయి. ఈ దాడి భారత ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు రేపుతోంది. భారత-పాకిస్తాన్ సంబంధాలు మరింత సంక్లిష్టతకు గురవుతున్నాయి.

భద్రతా బలగాల సమన్వయం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,మౌలిక సదు-పాయాల మెరుగుదల ఏర్పాటు చేయాలి ఇటువంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే ఈ చర్యలు తప్పనిసరి. భద్రతా బలగాలు, పోలీసు, సైనికులు, ఇంటెలిజెన్స్ సంస్థలు సమన్వయంతో పనిచేయాలి. సమాచార మార్పిడి, సంయుక్త ఆపరేషన్లు, సమయానికి స్పందన ద్వారా ఉగ్రవాద చర్యలను అరికట్టవచ్చు.సమాచార సేకరణ, గూఢచర్యం, సరిహద్దు పర్యవేక్షణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలి. డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు, స్మార్ట్ సెన్సార్లు వంటి పరికరాలు ఉగ్రవాద చర్యలను గుర్తించడంలో సహాయపడతాయి.ప్రాంతీయ అభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. ఇది స్థానికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా, ఉగ్రవాదుల ప్రేరణను తగ్గించడంలో సహాయపడుతుంది.

# బంగారం ఇక సామాన్యులకు దూరమేనా ?

- అక్షయ తృతీయ దగ్గర పడుతున్నా దిగిరాని పసిడి ధరలు
- ప్రపంచంలో నెలకొన్న అనిశ్చితి బంగారం రేటు పై ప్రభావం
- వివాహాల సీజన్, పండుగల సమయంలో పెరిగిన బంగారం కొనుగోలు
- ప్రధాన బ్యాంకులు బంగారం ధరలు పెరిగే అవకాశం ఉందని అంచనా
- బంగారం ప్రత్యామ్నాయాలు అభివృద్ధి చెందితే, డిమాండ్ తగ్గుతుంది



తేజస్వి
హైదరాబాద్

బంగారం ప్రత్యామ్నాయాలు అభివృద్ధి చెందితే, డిమాండ్ తగ్గుతుంది ఒక పక్క అక్షయ తృతీయ దగ్గర పడుతున్న సందర్భంలో బంగారం ధర ఏమైనా తగ్గుతుందేమో అని పసిడి ప్రేమికులు ఎదురు చూస్తూ ఉంటె ఒక్కసారి పది గ్రాములు లక్ష దాటి రికార్డ్ సృష్టించింది బంగారం. నిన్న మొన్నటి వరకూ బంగారం యాభై వేలకు దిగుతుందన్న అంచనాలు వచ్చాయి, కానీ వాటిని తలకిందులు చేస్తూ అంతర్జాతీయ సంస్థలు ఇచ్చిన నివేదికలను నిజం చేస్తూ పసిడి ప్రేమికులకు జలక్ ఇచ్చింది బంగారం. ప్రపంచంలో ఏ రకమైన అనిశ్చితి నెలకొన్న అది బంగారం రేటు పెరిగేలా చేస్తుంది.ఆ అనిశ్చితి తాత్కాలికమైనా,శాశ్వతమైనా సరే, దానితో సంబంధం లేకుండా బంగారం ఊపందుకుంటుంది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న భయాలు ఒక కారణం. అమెరికా డాలర్ బలహీనపడడం వల్ల బంగారం ధరలు పెరిగాయి. డాలర్ సూచిక తగ్గడం, ట్రంప్ ప్రభుత్వం కొత్త టారిఫ్ విధానాలు ప్రకటించడం వంటి అంశాలు డాలర్ విలువను తగ్గించాయి, దీంతో బంగారం ధరలు పెరిగాయి .స్టాక్ మార్కెట్లలో అనిశ్చితి,ఇతర పెట్టుబడులపై నమ్మకం తగ్గడం వలన, పెట్టు బడి దారులు బంగారాన్ని సురక్షిత పెట్టుబడిగా భావించి, బంగారంలో పెట్టుబడులు పెంచారు. ఈ పెరుగుదల ధరల పెరుగుదలకు దారితీసింది. గోల్డ్ మ్యాన్ సాక్స్ సంస్థ 2025 డిసెంబర్ నాటికి బంగారం ధరలు %వి%3,000/ఔన్స్ వరకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ అంచనాలు కేంద్ర బ్యాంకుల బంగారం కొనుగోలు, వడ్డీ రేట్ల తగ్గింపు, రాజకీయ అనిశ్చితులు వంటి అంశాల ఆధారంగా ఉన్నాయి .జెపి మోర్గాన్ 2026 రెండవ త్రైమాసికంలో బంగారం ధరలు %వి%4,000/ఔన్స్ దాటే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. 2025 చివరి త్రైమాసికంలో బంగారం ధరలు %వి%3,675/ఔన్స్ వరకు చేరే అవకాశం ఉందని పేర్కొంది. మెటల్స్ ఫోకస్ నివేదిక ప్రకారం, 2025లో బంగారం ధరలు %వి%3,000/ఔన్స్ వరకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. అయితే, కొంతకాలిక లాభాల స్వీకరణ కారణంగా ధరలు తాత్కాలికంగా తగ్గే అవకాశం ఉందని పేర్కొంది .ఈ అంచనాలు చూస్తూ ఉంటె ఇక బంగారం నేల మీదకు దిగే అవకాశాలే లేనట్టు కనిపిస్తుంది.

ప్రపంచంలోని ప్రధాన కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలు పెంచాయి. ఉదాహరణకు, భారత రిజర్వ్ బ్యాంక్ 2024లో 73 టన్నుల బంగారం కొనుగోలు చేసింది, ఇది 2023తో పోలిస్తే నాలుగు రెట్లు ఎక్కువ. ఈ కొనుగోలు బంగారం ధరలను పెంచింది .భారతదేశంలో బంగారం డిమాండ్ పెరిగింది. 2024లో బంగారం డిమాండ్ 802.8 టన్నులుగా నమోదైంది, ఇది 2023తో పోలిస్తే 5% పెరిగింది. వివాహాల సీజన్, పండుగల సమయంలో బంగారం కొనుగోలు పెరిగింది .అమెరికా డాలర్ బలహీనత, వడ్డీ రేట్ల తగ్గింపు, వాణిజ్య యుద్ధాలు వంటి అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. ప్రధాన బ్యాంకులు బంగారం ధరలు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నాయి. బంగారం ధరలు పెరిగితే, ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో అనేక మార్పులు సంభవిస్తాయి.ఆర్థిక ప్రభావాలను గమనిస్తేబీ బంగారం ధరల పెరుగుదల, దేశాల మౌలిక ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు, భారతదేశం బంగారం దిగుమతులపై ఆధారపడిన దేశం. ధరలు పెరిగితే, దిగుమతుల ఖర్చులు పెరుగుతాయి, తద్వారా వాణిజ్య లోటు పెరుగుతుంది. ఇది దేశ ఆర్థిక స్థితిని ప్రభావితం చేస్తుంది.

బంగారం ధరల పెరుగుదల, ఇతర ముడి సరుకుల ధరలను కూడా ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు, బంగారం ధరలు పెరిగితే, ఆభరణాల తయారీ ఖర్చులు పెరుగుతాయి, తద్వారా ఆభరణాల ధరలు పెరుగు తాయి. ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది.

బంగారం ధరల పెరుగుదల, మదుపరుల ప్రవర్తనను ప్రభావితం చేస్తుంది. మదుపరులు బంగారాన్ని సురక్షిత పెట్టుబడిగా భావించి, బంగారంలో పెట్టుబడులు పెంచుతారు. ఇది స్టాక్ మార్కెట్లలో పెట్టుబడుల తగ్గుదలకు దారితీస్తుంది. ఇక సామాజిక ప్రభావాన్ని గమనిస్తేబీ భారతదేశంలో బంగారం వివాహాల, పండుగల వంటి సందర్భాల్లో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ధరలు పెరిగితే, ఈ సందర్భాల్లో బంగారం కొనుగోలు తగ్గుతుంది, తద్వారా సాంప్రదాయాల నిర్వహణలో మార్పులు వస్తాయి.బంగారం ధరల పెరుగుదల, సామాజిక అసమానతలను పెంచుతుంది. ఉన్నత ఆదాయ గల వ్యక్తులు బంగారం కొనుగోలు చేయగలుగుతారు, కానీ తక్కువ ఆదాయ గల వ్యక్తులు బంగారం కొనుగోలు చేయలేరు. ఇది సామాజిక విభజనను పెంచుతుంది.బంగారం ధరల పెరుగుదల, ఆర్థిక సంక్షోభానికి దారితీస్తుంది. ధరలు పెరిగితే, వినియోగదారుల కొనుగోలు శక్తి తగ్గుతుంది, తద్వారా ఆర్థిక కార్యకలాపాలు మందగిస్తాయి. ఇక రాజకీయ ప్రభావాలను గమనిస్తేబీ బంగారం ధరల పెరుగుదల, ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు, భారత్లో బంగారం దిగుమతులపై శుంకు పెంచడం, ధరలను నియంత్రించడానికి తీసుకునే చర్యలు. ఇవి ప్రభుత్వ రాజకీయ నిర్ణయాలను ప్రభావితం చేస్తాయి.బంగారం ధరల పెరుగుదల, జాతీయ భద్రతను ప్రభావితం చేస్తుంది. ధరలు పెరిగితే, దేశాలు బంగారం నిల్వలను పెంచుతాయి, తద్వారా జాతీయ భద్రత పెరుగుతుంది.బంగారం ధరల పెరుగుదల, దేశాల మధ్య అంతర్జాతీయ సంబంధాలను ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు, బంగారం దిగుమతులపై శుంకు పెంచడం, ఇతర దేశాలతో వాణిజ్య సంబంధాలను ప్రభావితం చేస్తుంది.

వడ్డీ రేట్లు పెరిగితే, బంగారం ధరలు తగ్గుతాయి. వడ్డీ రేట్లు పెరిగితే, బాండ్లు మరియు ఇతర వడ్డీ ఆధారిత పెట్టుబడులు ఆకర్షణీయంగా మారతాయి, దీంతో బంగారం కొనుగోలు తగ్గుతుంది. అంతర్జాతీయ మార్కెట్లలో వడ్డీ రేట్ల పెరుగుదల బంగారం ధరలను ప్రభావితం చేస్తుంది.డాలర్ బలహీనత బంగారం ధరలను ప్రభావితం చేస్తుంది. డాలర్ బలహీనత ఉంటే, బంగారం ఇతర కరెన్సీలతో సరసంగా మారుతుంది, దీంతో డిమాండ్ పెరుగుతుంది మరియు ధరలు పెరుగుతాయి. అయితే, డాలర్ బలపడితే, బంగారం ధరలు తగ్గుతాయి.ముడి సరుకుల ధరలు పెరిగితే, బంగారం ధరలు తగ్గుతాయి. ముడి సరుకుల ధరల పెరుగుదల వలన ఉత్పత్తి ఖర్చులు పెరుగుతాయి, తద్వారా బంగారం ధరలు తగ్గుతాయి.

ఆర్థిక వృద్ధి బంగారం ధరలను ప్రభావితం చేస్తుంది. ఆర్థిక వృద్ధి ఉంటే, పెట్టుబడులు ఇతర రంగాల్లో పెరుగుతాయి, బంగారం డిమాండ్ తగ్గుతుంది మరియు ధరలు తగ్గుతాయి.రాజకీయ స్థిరత్వం బంగారం ధరలను ప్రభావితం చేస్తుంది. రాజకీయ అనిశ్చితి వలన పెట్టుబడులు బంగారంలోకి ప్రవహిస్తాయి, ధరలు పెరుగుతాయి. రాజకీయ స్థిరత్వం ఉంటే, పెట్టుబడులు ఇతర రంగాల్లోకి మారతాయి, బంగారం ధరలు తగ్గుతాయి.కేంద్ర బ్యాంకులు తీసుకునే విధానాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తాయి. కేంద్ర బ్యాంకులు బంగారం నిల్వలను పెంచితే, డిమాండ్ పెరుగుతుంది మరియు ధరలు పెరుగుతాయి. అయితే, కేంద్ర బ్యాంకులు బంగారం నిల్వలను తగ్గిస్తే, డిమాండ్ తగ్గుతుంది మరియు ధరలు తగ్గుతాయి.భారతదేశం, చైనా వంటి దేశాలలో బంగారం డిమాండ్ పెరిగితే, ధరలు పెరుగుతాయి. ఈ దేశాలలో బంగారం పండుగలు, వివాహాల సమయంలో డిమాండ్ పెరుగుతుంది, ధరలు పెరుగుతాయి. అయితే, ఈ దేశాలలో ఆర్థిక సంక్షోభం వస్తే, డిమాండ్ తగ్గుతుంది మరియు ధరలు తగ్గుతాయి.టెక్నాలజీ అభివృద్ధి వలన బంగారం వినియోగం తగ్గుతుంది. ఉదాహరణకు, బంగారం ప్రత్యామ్నాయాలు అభివృద్ధి చెందితే, డిమాండ్ తగ్గుతుంది మరియు ధరలు తగ్గుతాయి.



చెన్నుపాటి రామారావు
9440276769

# అమరావతికి... అటూ... ఇటూ!

అమరావతి... ఆంధ్రుల కలల సౌధం... రాజసం ఉట్టి పడే రాజధాని కోసం ఉరుకులు... పరుగులు...! గత నిశ్శబ్దానికి స్వస్తి పలికి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించింది. మొదటి ఇన్నింగ్స్లో వైఫల్యాలను దాటుకొని సమర్థత, సాఫల్యతల నిరూపణలో ఆయత్తమైంది.

గత పాలకుల నిర్లక్ష్యం... నిరాసక్తత వెరసి అద్భుత నగరి భవిష్యత్ ప్రశ్నార్థకమైన తరుణంనుంచి ఇప్పుడిప్పుడే మళ్ళీనడకలు వేగం పుంజుకొన్నాయి. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మించి తీరాలన్న తపనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం శరవేగంగా నిర్ణయాలు తీసుకుంటోంది. కేంద్రం సహకారంతో అనేక ప్రాజెక్టుల సాఫల్యతకు శ్రీకారం చుడుతోంది. అందిన అవకాశాలన్నింటినీ ప్రోది చేసి భవిష్యత్ తరాలకు ఇదీ ఆంధ్ర... అన్న కీర్తిని మిగల్చాలని తలపోస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వాధినేత కేంద్ర పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. ప్రాజెక్టు నివేదికల సమర్పణ, నిధులు రాబట్టడంపై రాష్ట్ర పభుత్వం అంతులేని కసరత్తు చేస్తోంది. పాలనలో భాగంగా ఏడాదికాలం దాదాపు దగ్గరవుతున్న సమయంలో వీలైనంతగా కాలాన్నీ, సద్వినియోగాన్నీ దృష్టిలో పెట్టుకుని ప్రణాళికా వ్యూహరచనలు చేస్తోంది. అందులో చాలా ప్రాజెక్టులకు టెండర్లు నిర్ధారణ పని పూర్తి లక్ష్యాల్లో విశదీకరిస్తోంది. 3 ఏళ్లలో వీలైనన్ని పనులు పూర్తవ్వాలని నిర్దేశించడం జరుగుతోంది. క్షేత్ర స్థాయిలో చూస్తే... ఈ ప్రాంతంలో అమరావతి పై అనేక కోణాలు వెలుగులోకొస్తున్నాయి. ప్రధానంగా ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం పూనుకొంది. రోడ్డు, రవాణా సౌకర్యాకు కీలక ప్రాధాన్యమిస్తోంది. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు, సీడ్ యాక్సెస్ రోడ్లు... ఇలా సరికొత్త రవాణా వ్యవస్థకు రూపకల్పన చేస్తోంది. భవిష్యత్తులో ధీటైన రాజధానిగా పేరొందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ లోగా ఈ ప్రాంతంలో మౌలిక అవసరాల గుర్తింపునకు ప్రాధాన్యమిస్తున్నారు. ఉదాహరణకు... మంగళగిరి పరిసర గ్రామాలు, ప్రాంతాలనుంచి రాజధాని నిర్మాణ సామాగ్రి చేరవేతకు కీలకమైన రోడ్లు బ్రిడ్జిలు ఈ పాటికే ప్రతిపాదనల దశ దాటి నిధుల కేటాయింపుదాకా కేంద్రానికి చేరాయి. కేంద్రం చేయూతతో త్వరత్వరగా ఈ పనులు పూర్తి చేసి మెటీరియల్ చేర్చేందుకు అవకాశమేర్పడింది. రానున్న వర్షాకాలం లోపే పనుల్లో పురోగతి ఉండాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తోంది. మొత్తంమీద 92 ప్రాజెక్టులను గుర్తించి, రూ.65వేల కోట్ల అంచనా వ్యయంతో పనులకు శ్రీకారం చుట్టారు. అమరావతిలో ప్రపంచ స్థాయి రైల్వేస్టేషన్తో పాటు అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు ఆలోచనలు ఊపందుకుంటున్నాయి. విమానాశ్రయం ఏర్పాటుకు 5నుంచి 7వేల ఎకరాల భూమి అవసరమౌతుందని అంచనాలున్నాయి. శ్రీకాకుళంలో నిర్మించాలని భావిస్తున్న గ్రీన్ఫీల్డ్ ఎయిర్పోర్టు తరహాలోనే ఇక్కడా విమానాశ్రయంపై అంతర్గత చర్చలు సాగుతున్నట్లు భోగట్టా. పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ఇది ఉపయుక్తమన్న భావన ఉంది.

శ్రామిక వర్గ చప్పుళ్ళు... యంత్రాల రణగొణలు: గత ప్రభుత్వ హయాంలో నిలిచిన పనులను మళ్ళీ గాడిన పెడుతున్నారు. అప్పట్లో ఆగిన నిర్మాణాలు ఇప్పుడిప్పుడే కార్మిక వర్గం సందడితో పునరుజ్జీవమౌతున్నాయి. ముళ్ళకంపలు, చెట్ల తొలగింపు పనులు, ఈ పాటికి మొదలై ఒక దశకు చేరుకున్నాయి. నిర్మాణాల్లో పేరుకుపోయి, శిథిలమైన శకలాలలు తొలగింపు, మొలిచిన మొక్కలను నిర్మూలించి ప్రక్షాళిస్తున్నారు. రూ.40వేల కోట్ల అంచనా తో ఇప్పటికే కొన్ని పనులకు టెండర్లు ఖరారయ్యాయి. అలాగే ముందుగా గతంలో నిలిచిపోయిన పనులను పట్టాలెక్కిస్తున్నారు. ప్రాజెక్టులను దక్కించుకున్న కంపెనీలు రంగంలో దిగుతున్నాయి. మౌలిక సదుపాయాల కల్పన, యంత్ర సామగ్రిని సిద్ధం చేయడం, శ్రామిక సిబ్బందిని పురమాయించడం, ఇతరత్రా అవసరాలకనుగుణంగా కంపెనీలు తమ కార్యాచరణకు వ్యూహాలు, ప్రణాళికలు సాగిస్తున్నాయి. స్థానిక కార్మిక సిబ్బందితోపాటు ఇత ర రాష్ట్రాల వారి బూట్ల చప్పుళ్ళు, యంత్రాల సైరన్లు మామూలవుతున్నాయి. నైపుణ్య కార్మికుల కోసం బెంగాల్, ఒరిస్సా, బీహార్ లాంటి రాష్ట్రాల సిబ్బందిని మళ్ళీ పనుల కోసం పిలిపించడంతో ఇక్కడ నిర్మాణ రంగ సందడి వేగం పుంజుకొంటోంది. అప్పట్లో గత ప్రభుత్వం పనులు నిలిపేయడంతో వచ్చిన కంపెనీలు వెళ్ళిపోయాయి. వాళ్ల యంత్ర సామగ్రిని తరలించేశాయి. తాజాగా ప్రభుత్వ పాలనా మార్పిడితో పేరొందిన కంపెనీలు టెండర్లు దక్కించుకున్న సంస్థలు అమరావతి వైపు దృష్టి సారించాయి. అప్పటికీ, ఇప్పటికీ కూలీ రేట్లు పెరిగినా కార్మికులకు అవసరాలకు తగ్గట్టుగా వసతి సౌకర్యాలు, షెడ్ల ఏర్పాటుకు కంపెనీలు సమాయత్త మయ్యాయి. రాజధాని పరిసర ప్రాంతాల్లోనే సిబ్బంది అందుబాటులో ఉండేలా కంపెనీలు ప్లాన్ చేస్తున్నాయి. గతంలో అమరావతి పనులు ఆగిపోయినప్పుడు బెంగుళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వలస పోయిన కార్మికులు మళ్ళీ అమరావతికొస్తున్నారు.

రాజధాని విస్తరణకు కూడా ప్రణాళికలు సిద్ధమౌతున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. విమానాశ్రయం రింగ్రోడ్లు, రైల్వేస్టేషన్లు, కంపెనీలు సంస్థలకు వారి అభ్యర్థన మేరకు భూముల కేటాయింపు ఇలా భూమి లభ్యతపై తర్జనభర్జనలు సాగుతున్నాయని ప్రచారం నడుస్తోంది. డిపార్టుమెంట్లు వారీగా నివేదికల రూపకల్పన జరుగుతున్నట్లు ప్రచారం ఊపందుకొంది. ప్రసార మాధ్యమాల్లోనూ వెల్లడవుతోంది. భూసమీకరణ లేదా భూసేకరణ రూపాల్లో ఎలా ముందుకెళ్ళాలన్న అంశమై ఇంకా నిర్ణయం కాలేదని వార్తలున్నాయి. కొత్త ప్రాజెక్టుల కోసం అదనంగా ఎన్ని వేల ఎకరాలు అవసరమన్నది ప్రాథమిక దశలోనే చర్చలున్నట్లు అధికార వర్గాలు ఉటంకిస్తున్నాయి. మరో వైపు అమరావతి రాజధాని కోసం తొలుత ప్రణాళికల ప్రకారం 33 వేల ఎకరాల భూమిపై ఎన్నో అభిప్రాయాలు వెల్లడైన సంగతి తెలిసిందే. ఇప్పుడిక మరింత భూమి సమీకరణ అవసరం, వినియోగం, ప్రణాళికల తయారీలపై అప్పుడే సాధ్యాసాధ్యాల చర్చ మొదలైంది. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాకే రాజధాని అసలు నిర్మాణాలు కొలిక్కి రావడం మొదలైందని, ఈ అయిదేళ్ళకాలం లోనే బోలెడంత నిర్మాణ ప్రక్రియను నెరవేర్చాల్సిఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుత ప్రక్రియకు చాలా సమయం పడుతుందని, దీన్ని గమనంలోకి తీసుకోవలన్నదీ పరిశీలకుల అభిప్రాయంగా ఉంది.

# పంచాయతీల బలోపేతానికి చర్యలేవి?

చారిత్రకంగా భారత దేశంలో మొట్టమొదట చోళుల పరిపాలన వ్యవస్థ"స్వయం పరిపాలన"కు నాంది పలికింది.స్వాతంత్ర్య అనంతరం మన దేశంలో పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా స్థానిక స్వపరిపాలన కొరకు మూడంచెల "పంచాయతీ రాజ్ వ్యవస్థ"ను ఏర్పాటు చేయడం జరిగినది.ఇది కిందిస్థాయి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ముఖ్యమైన మైలురాయిగా చారిత్రక ప్రాముఖ్యతను సంతరించుకుంది.అదేవిధంగా స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యక్ష వేదికగా నిలిచింది.మనదేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే.. గ్రామీణ ప్రజల ఆర్థిక,సామాజిక అభివృద్ధిని ఆకాంక్షిస్తూ భారత ప్రభుత్వం మొట్టమొదటిసారిగా 1952లో సామాజిక అభివృద్ధి కార్యక్రమాన్ని(%జఆ%) ప్రారంభించింది.తదుపరి జాతీయ విస్తరణ సేవ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.ప్రజల క్రియాశీలక భాగస్వామ్యం లేకపోవడంతో సామాజిక అభివృద్ధి కార్యక్రమం, జాతీయ విస్తరణ సేవా పథకం క్షేత్ర స్థాయిలో అనుకున్న లక్ష్యాన్ని సాధించలేకపోయాయి.వీటి అమలు విధానాన్ని అధ్యయనం చేసి వాటిని మరింత పటిష్టం చేయడానికి అవసరమైన సూచనల కొరకు భారత ప్రభుత్వం1957లో బల్వంతరాయ్ మెహతా కమిటీని నియమించింది.ఈ కమిటీ సూచించిన ప్రజాస్వామిక వికేంద్రీకరణ విధానమే నేటి మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థకు దారి తీసింది. తదుపరి అనేక కమిటీల సిఫార్సుల మేరకు బలమైన మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. దేశంలో పంచాయతీరాజ్ సంస్థలను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం రాజస్థాన్ కాగా రెండవది ఆంధ్ర ప్రదేశ్. ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో స్థానిక సంస్థల పరిపుష్టం చేయడానికి73 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు.దీనిని 1993,ఏప్రిల్ 24 నుంచి అమలు చేయడం జరిగింది.భారత ప్రభుత్వం అధికారికంగా 2010నుండి ప్రతి ఏటా ఈ రోజు "జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం"గా నిర్వహించడం జరుగుతుంది.ఈ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగం 9వ భాగంలో పంచాయతీల పేరుతో ఒక కొత్త అధ్యయనం చేర్చి అధికరణ 243%ూ% నుండి 243 %ూ% వరకు నిబంధనలు పొందుపరిచారు.అదేవిధంగా రాజ్యాంగంలో 11 షెడ్యూల్ అదనంగా చేర్చి,పంచాయతీరాజ్ సంస్థలు నిర్వర్తించాల్సిన 29 విధులను కూడా పొందుపరచారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో40వ అధికరణం యొక్క ఆచరణీయ కార్యక్రమానికి నిదర్శనంగా పంచాయితీ రాజ్ వ్యవస్థను పేర్కొనవచ్చు. 3వ రాజ్యాంగ సవరణ పంచాయతీ వ్యవస్థకు రాజ్యాంగపరమైన హెూదా కల్పించడం జరిగింది. దీనిని మొదట అమలుపరిచిన రాష్ట్రం మధ్యప్రదేశ్. గ్రామస్థాయి-ంలో గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో మండల పంచాయతీ, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ వ్యవస్థ ఏర్పాటు చేయబడినది. వీటి సభ్యులందరూ ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు. పంచాయతీరాజ్ వ్యవస్థ మౌలిక విభాగం గ్రామం. గ్రామస్థాయిలో గ్రామసభలు రాష్ట్ర శాసనసభ నిర్దేశించిన విధంగా నిర్వహించబడతాయి. గ్రామ సభలు గ్రామాభివృద్ధి ప్రణాళికను రూపొందించి ఆమోదిస్తాయి. గ్రామపంచాయతీ పౌర సరఫరాల కల్పన,మంచినీటి సరఫరా, పరిశుభ్రత, వీధి దీపాల నిర్వహణ,రోడ్లు, జనన మరణాలు నమోదు,కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం లాంటి అనేక అంశాలను నిర్వహించడం జరుగుతుంది. పంచాయతీ వ్యవస్థ ప్రజల వద్దకు పాలన తీసుకువెళ్లి ప్రజాసమస్యలను పరిష్కరించడంలో కీలక భూమిక పోషించిన, క్షేత్ర స్థాయిలో అనేక వైఫల్యాలను చవిచూడడం జరుగుతుంది.ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామ సభలే నిర్వహించాలి కానీ ఆచరణలో జరగడం లేదు.ఆర్థిక వనరుల కొరత స్థానిక సంస్థల స్ఫూర్తిని నిరుగారుస్తున్నాయి. మహిళలకు బలహీన వర్గాల వారికి చట్టపరంగా సముచిత ప్రాధాన్యత కల్పించినప్పటికీ ఆచరణలో ఆశించిన మేరకు తమ ఉనికిని చాటుకోలేకపోతున్నారు. దీనికి గల కారణం తరతరాలుగా కొనసాగుతున్న సాంప్రదాయాలు,కుల వ్యవస్థ, పురుషాధిపత్యం అని పేర్కొనవచ్చు. పేదరికం, నిరక్షరాస్యత, రాజకీయ చైతన్యం,లేకపోవడం వల్ల స్థానిక సంస్థల పనితీరుకు అడ్డంకిగా మారుతున్నాయి. పంచాయతీరాజ్ చట్టాన్ని అమలులో రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇవ్వడం వలన కూడా రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం, ఆర్థిక సంఘం సిఫార్సులను కూడా ఖేతారు జరుగుతుంది. పంచాయతీరాజ్ వ్యవస్థలోనీ లోపాలను సవరించి మరిన్ని అధికారాలు ఇస్తూ తెలంగాణ రాష్ట్రంలోని నూతన పంచాయతీ రాజ్ చట్టం 2018 రూపొందించడం జరిగింది. ఆచరణలో మాత్రం పటిష్టంగా ముందుకు పోవడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో కూడా గత సంవత్సర కాలం నుంచి పంచాయతీ ఎలక్షన్లు జరగడం లేదు. దీంతో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు కూడా రాక పంచాయతీల అభివృద్ధి కుంటుపడుతుంది. 11వ షెడ్యూల్లో పొందుపరిచిన అంశాలను పూర్తిగా స్థానిక సంస్థలకు బదిలీ జరగకపోవడం వలన వాటి పనితీరు దెబ్బతింటుంది. గ్రామ స్థాయిలో ప్రభుత్వం నెలకొల్పిన అనేక సంఘాలు,కమిటీలు సమాంతర వ్యవస్థలుగా మారి పంచాయతీలను బలహీనపరుస్తున్నాయి. ఈ మధ్య పంచాయతీ పాలకవర్గంలో రోజురోజుకు పెరిగిపోతున్న రాజకీయ జోక్యం వలన పాలకవర్గం ప్రభుత్వ ప్రతినిధులకు అనుచరులుగా మారి పంచాయతీల స్వతంత్రను దెబ్బతీస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల పనితీరును బలోపేతం చేయడానికి "కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిత్వ శాఖ" పలు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా దేశంలో ప్రతి జిల్లాలో జిల్లా ప్రణాళిక కమిటీ ఏర్పాటు చేసి, పంచాయితీలకు అన్ని అధికారుల బదిలీ చేసి రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక సహాయ నిధులను కేంద్రం మంజూరు చేయాలన్నది. పంచాయతీలకు పలు అంశాలపై పన్నులు విధించే అధికారం కల్పించాలని, %వ%-పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొనడం జరిగింది. అదేవిధంగా రెండో పరిపాలనా సంస్కరణల సంఘం కూడా అనేక సూచనలు చేసింది. ఇది స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ స్వయం ప్రతిపత్తి కల్పించడమే కాకుండా,స్థానిక సంస్థలకు జవాబుదారిగా ఉన్నాయి. వీటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగా అమలు పరచి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. అప్పుడే గ్రామస్వరాజ్యం సాధ్యమౌతుంది.

సంపతి రమేష్ మహారాజ్
7989579428

# ఎంజి మోటార్స్ నుంచి టాప్ 5 ఫ్యామిలీ కార్లు



సెలవుదినం మనపై ఉంది మరియు భాగస్వామ్య మరియు మరపురాని కుటుంబ అనుభవాన్ని సృష్టించడానికి ఇది సరైన సమయం. సౌకర్యవంతమైన మరియు ఒత్తిడి లేని రోడ్ ట్రిప్ కోసం సరైన కారు మీకు సరైన తోడుగా ఉంటుంది. మీరు బీచ్ విహారయాత్ర, పర్వతాల తిరోగమనం లేదా గ్రామీణ ప్రాంతాల అన్వేషణను ప్లాన్ చేస్తున్నా, సరైన చక్రాల సెట్ మీ కుటుంబం సౌకర్యవంతంగా, శైలిలో మరియు ముఖ్యంగా లగేజీ స్థలంలో రాజీపడకుండా ప్రయాణించేలా చేస్తుంది. ఫ్యామిలీ రోడ్ ట్రిప్ యొక్క అతిపెద్ద అడ్డంకులలో ఒకటి, అన్ని లగేజీలు కారు బూట్‌లోకి సరిగ్గా సరిపోయేలా చూసుకోవడం! సూట్‌కేసులు మరియు డఫిల్ బ్యాగ్‌ల నుండి, ఇరుకైన బూట్ త్వరగా తప్పించుకునే ఉత్సాహాన్ని సామాను అమరిక ఆటగా మార్చగలదు. విస్తారమైన బూట్ స్పేస్‌తో వాహనం కలిగి ఉండటం కేవలం సౌలభ్యం మాత్రమే కాదు, ఇది మీ కుటుంబం ఒత్తిడి లేకుండా ప్రయాణించడానికి మరియు ముందుకు సాగే సాహసాన్ని పూర్తిగా ఆస్వాదించడానికి అనుమతించే ఆచరణాత్మక అవసరం. ఆదర్శవంతమైన రోడ్-ట్రిప్ కోసం విస్తారమైన బూట్ స్థలాన్ని అందించే వివిధ విభాగాల వాహనాల క్యూరేటెడ్ జాబితా ఇక్కడ ఉంది.

## స్లీప్ ఎన్ హాన్స్ ఆవిష్కరించిన హెర్బా లైఫ్ ఇండియా



ప్రముఖ ఆరోగ్య, వెల్నెస్ కంపెనీ, కమ్యూనిటీ, ప్లాట్ఫామ్ అయిన హెర్బాలైఫ్ ఇండియా తాజాగా స్లీప్ ఎన్హాన్స్‌ను ప్రవేశపెట్టింది. ఇది కెఫిన్ లేనిది మరియు మొక్కల ఆధారిత, నిద్ర నాణ్య తను మెరుగుపరుస్తుందని క్లినికల్గా అధ్యయనం చేయబడిన పదార్థంతో తయారు చేయబడింది. భారతదేశం లో నిద్ర రుగ్మతలు ప్రబలంగా ఉన్న సమయంలో, హడావుడి జీవనశైలి, డిజిటల్ పరధ్యానాలు, పెరుగుతున్న ఒత్తిడి స్థాయిల సందర్భంలో ఈ ఆవిష్కరణ చోటు చేసుకుంది. 'నిద్ర అంటే కేవలం విశ్రాంతి కాదు. శరీరం, మనస్సును రీసెట్ చేయడం మరియు రీఛార్జ్ చేయడం గురించి. హెర్బాలైఫ్ ఇండియాలో, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల జీవనశైలికి అనుగుణంగా ఉండే ఉత్పాదన లను మేం విశ్వసిస్తాం. స్లీప్ ఎన్హాన్స్ కుంకుమపువ్వు సారం ఉంటుంది. ఇది నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుందని, ప్రశాంతతతో మేల్కొలపడానికి మీకు సహాయపడుతుందని వైద్యపరంగా చూపబడింది. నిద్ర లేమి సాధారణంగా మారిన నేటి వేగవంతమైన ప్రపంచంలో, ప్రజలు తమ ప్రశాంత రాత్రులను తిరిగి పొందడంలో, వారి శ్రేయస్సును పొందడంలో సహాయపడటానికి మేం కట్టుబడి ఉన్నాం" అని హెర్బాలైఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ ఖన్నా అన్నారు.

## ఒప్పో ఎఫ్‌ఎస్ ప్రో 5 జి కొత్త మన్నిక ఛాంపియన్



స్మార్ట్‌ఫోన్ మన్నిక విషయానికి వస్తే ఒప్పో ఎఫ్ ప్రో 5 జి నిజంగా బార్‌ను పెంచింది. కేవలం ₹17,999తో ప్రారంభించి, ఇది టాప్-టైర్ ఐపీ 66, ఐపీ 68 మరియు ఐపీ 69 రేటింగ్‌లను కలిగి ఉంది, ఇది దుమ్ము, నీరు మరియు ప్రమాదవశాత్తు పడిపోవడంతో ఆదరణాత్మకంగా అజేయంగా ఉంటుంది. నేను వర్షంలో, దుమ్ము దుమ్ము, వంటగదిలో కూడా ఉపయోగించాను మరియు ఒప్పో స్ప్లాష్ టచ్ టెక్ కి ధన్యవాదాలు, డిస్ప్లే తడి లేదా జిడ్డుగల వేళ్లతో కూడా సరిగ్గా స్పందించింది. మిలిటరీ-గ్రేడ్ బిల్డ్ మరియు ఏరోస్పేస్-గ్రేడ్ నీటి అడుగున కెమెరా 15. ఫోటోగ్రఫీ 50 ప్రధాన కెమెరా మరియు 50 మెగా కెమెరాతో ప్రధాన కెమెరా ఫోటోగ్రఫీ. ఎడిటింగ్ సాధనాలు సరదాగా మరియు క్రియాత్మకంగా ఉంటాయి. ఒమేకు ప్రీమియమ్‌గా కనిపించే, అద్భుతంగా పని చేసే మరియు జీవితంలోని కఠినమైన పాచెస్‌ను హ్యాండిల్ చేయగల స్మార్ట్‌ఫోన్ కావాలంటే ఒప్పో ఎఫ్ ప్రో 5 జి నో-బ్రెయిన్. అమెజాన్, ఫ్లిప్ కార్ట్ ఒప్పో స్టోర్ మరియు ఆఫ్‌లైన్ రిటైలర్‌లలో అందుబాటులో ఉంది.

## స్ట్రీట్-స్మార్ట్ కారు ఎంజి కామెట్ బ్లాక్ స్టార్మ్



జెఎస్ డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా భారతదేశపు స్ట్రీట్-స్మార్ట్ కార్ ఐ బ్లాక్ స్టార్మ్ ఎడిషన్ ఎంజి కామెట్ ని విడుదల చేసింది. మెరుగుపరచబడిన స్టైల్ మరియు ఆకర్షణతో, ఎంజి కామెట్ ప్రధానమైన వేరియెంట్. ఇది బ్యాటరీ-ఏజ్-ఎ సర్వీస్ ప్రైస్ రూ. 7.80 లక్షలు రూ.2.5/కిమీతో లభిస్తోంది. స్టైలిష్ మరియు టెక్నాలజీ ఉన్న సిటీ డ్రైవింగ్ ను కోరుకునే కస్టమర్లు ఇప్పుడు హైదరాబాద్ లోని ఎంజి డీలర్ షిప్ ను సందర్శించవచ్చు మరియు రూ. 11,000/- చెల్లించి కొత్త ఎంజి కామెట్ ని బుక్ చేయవచ్చు.

తమ 'స్టార్రీ బ్లాక్' ఎక్స్ టీరియర్స్ ద్వారా ఎంజి కామెట్ ఆధునికత మరియు స్టైల్ ను ప్రదర్శిస్తుంది. ఇది కారు మొత్తం ఆకర్షణను మెరుగుపరుస్తుంది. కామెట్ ఈవీ నేమ్ ప్లేట్ డార్క్ క్రోమ్ లో చెక్కబడింది మరియు 'ఇంటర్నెట్ ఇన్ సైడ్' చిహ్నం నలుపు రంగులో పూర్తి చేయబడి చూసే వారిని ఆకర్షిస్తోంది. నలుపు రంగు ఇతివృత్తం ఇంటీరియర్స్‌లో పదంతో లెదర్ సీట్లపై ఎరుపు రంగు ఎంబ్రాయిడరీ చేయబడి గొప్ప ప్రీమియం అనుభవాన్ని అందిస్తోంది.

సంగీతాన్ని ఇష్టపడే వారి కోసం, కంపెనీ ఇప్పుడు ట్రాఫిక్ రద్దీని ప్రశాంతం చేయడానికి ఎంజి కామెట్ లో 4 స్పీకర్లు అమర్చింది.

ఈ ప్రారంభోత్సవం పై వ్యాఖ్యానిస్తూ, అభయ్ దుబే, డీలర్ ప్రిన్సిపల్, ఎంజి హైదరాబాద్ మాట్లాడుతూ, ది ఎం జి కామెట్ అనేది హైదరాబాద్ వంటి పారిశ్రామిక నగరానికి విజయవంతమైన ఉత్పత్తి. ఆధునిక భారతదేశపు బయ్యర్ల యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతలలో తమ స్టైలిష్ వ్యక్తిత్వాన్ని సూచించే వాహనం కలిగి ఉంటారు మరియు ఎంజి కామెట్ వారిని అందరిలో ప్రత్యేకంగా నిలబెడుతుంది. కామెట్ కొత్త ఎడిషన్ తమ స్టైలిష్ బ్లాక్ ఎక్స్ టీరియర్, ఆధునిక డిజైన్ తో రోజువారీ ప్రయాణాలను మెరుగుపరుస్తూనే ఆధునిక టెక్నాలజీ మరియు గొప్ప యాజమాన్యపు అనుభవాన్ని నిర్ధారిస్తుంది." అని అన్నారు.

# ఏడో రోజూ లాభాల్లో. స్టాక్ మార్కెట్ సూచీలు

### సెన్సెక్స్ 520 పాయింట్లు, నిఫ్టీ 161 పాయింట్లు చొప్పున లాభం



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఏడోరోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. మన మార్కెట్లు మాత్రం రాణించాయి. భవిష్యత్‌లో జరిగే వాణిజ్య చర్చల్లో చైనా దిగుమతులపై సుంకాలు తగ్గిస్తామని ట్రంప్ పేర్కొనడం, వడ్డీ రేట్ల విషయంలో విభేదిస్తున్న ఫెడ్ ఛీఫ్ జెరోమ్ పావెల్‌ను తొలగించే ఉద్దేశమేదీ తనకు లేదంటూ ఆయన ప్రకటించడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. దేశీయంగా ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. బ్యాంకింగ్ షేర్లలో లాభాల స్వీకరణ కనిపించింది. ఈ క్రమంలో సెన్సెక్స్ మళ్లీ 80వేల మార్క్ ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఆరంభంలోనే 80 వేల మార్కును అందుకుంది. 80,142.09 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,595.59) లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత కాస్త ఒడుదొడుకులు లోనైనా.. మళ్లీ పుంజుకొంది. ఇంట్రాడేలో 80,2454 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 520.90 పాయింట్ల లాభంతో 80,116.49 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 161.70 పాయింట్ల లాభంతో 24,328.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 24 పైసలు బలపడి 85.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.25 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు కాస్త తగ్గుముఖం పట్టి 3239 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# కామర్స్ ఫరెవర్లో 51% వాటాను కొనుగోలు చేసిన ఎంప్రోవ్ ఏఐ

హైదరాబాద్ :మల్టీ-మోడల్ ఏఐ సొల్యూషన్స్ ప్రొవైడర్ దర్గను అందించడంలో ప్రముఖ సంస్థ అయిన ఎంప్రోవ్ ఏఐ . ప్రసిద్ధ బి 3 బి ఈ-కామర్స్ కార్యకలాపాల సంస్థ కామర్స్ ఫరెవర్ సొల్యూషన్స్‌లో మెజారిటీ వాటాను (51%) కొనుగోలు చేసింది. ఈ వ్యూహాత్మక చర్య దాని ఏఐ సాంకేతికతను వస్తువ ప్రపంచ బి 3 బి అప్లికేషన్లలోకి ఉపయోగించడం ద్వారా ఇ-కామర్స్ ప్రదేశంలో ఎంప్రోవ్ ఏఐ .పాత్రను పెంచడం మరియు బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. దీర్ఘ-కాల వ్యయ ఆప్టిమైజేషన్ను ప్రారంభించడానికి ఎంప్రోవ్ ఏఐ . ఎప్పటికీ వాణిజ్యంలో అధునాతన ప్రిడిక్టివ్ ఏఐ సాంకేతికతను అమలు చేస్తుంది. ఈ వ్యూహాత్మక చర్య భారతీయ మార్కెట్లో కామర్స్ ఫరెవర్ యొక్క స్థాపించబడిన కార్యాచరణ మౌలిక సదుపాయాల సహాయంతో 62% కామర్స్ యొక్క అప్లికేషన్ చేయని విభాగంలోకి అడుగు పెట్టడానికి ఎంప్రోవ్ ఏఐ .ని అనుమతిస్తుంది. నాయకత్వ పాత్ర మరియు రోజువారీ కార్యకలాపాలు ఒకే విధంగా ఉన్నప్పటికీ, ఏకీకరణ యొక్క దృష్టి కీలకమైన వ్యాపార ప్రక్రియలలో AIని పొందుపరచడం, స్పష్టంగా నిర్వచించబడిన కెపిఐలు ఖర్చు సామర్థ్యాన్ని పెంచడం చుట్టూ కేంద్రీకృతమై ఉంటుంది. "ఈ-కామర్స్ ల్యాండ్స్కేప్ మార్పే ఆధారిత పరిష్కారాలను అందించడం మరియు విక్రేతలు, పునఃవిక్రేతలు మరియు పంపిణీదారుల కోసం కార్యాచరణ ప్రయాణాన్ని మెరుగుపరిచే స్కేలబుల్ మోడళ్లను రూపొందించడం మా పెద్ద మిషన్లో ఈ వ్యూహాత్మక చర్య ఒక భాగం" అని ఎంప్రోవ్ ఏఐ వ్యవస్థాపకుడు మరియు ఇతఃఒ విశ్వనాథ్ హరిహరన్ అన్నారు. "బి2బి కార్యకలాపాలలో కామర్స్ ఫరెవర్ యొక్క నైపుణ్యం ఈ విజన్కు జీవం పోయడంలో వారిని సరైన వ్యూహాత్మక భాగస్వామిగా చేస్తుంది." అన్నారు.



కామర్స్ ఫరెవర్ సొల్యూషన్స్ బ్యాక్ ఎండ్ ఇ-కామర్స్ కార్యకలాపాలలో గొప్ప నేపథ్యాన్ని అందిస్తుంది మరియు ఆ కార్యకలాపాలను ఆటోమేట్ చేయడానికి, అంచనా వేయడానికి మరియు ఆప్టిమైజ్ చేయడానికి యాంపివో ఏఐసాంకేతికతను అందిస్తుంది. రెండు వ్యాపారాలు ఈ సహకారాన్ని బి2బి ప్రదేశంలో స్కేలబుల్ ఇన్నోవేషన్ కోసం ఒక వేదికగా చూస్తాయి."ఈ భాగస్వామ్యం కామర్స్ ఫరెవర్ యొక్క ఆచరణాత్మకమైన అమలు మరియు యాంపివో ఏఐ అధునాతన సామర్థ్యాల మధ్య శక్తివంతమైన సినర్జీని సూచిస్తుంది. కలిసి, మేము గణనీయమైన విలువను అన్లాక్ చేయడానికి మరియు అర్థవంతమైన ఫలితాలను అందించడానికి సిద్ధంగా ఉన్నాము." లిఖిత్ జెథాని (డైరెక్టర్) వాణిజ్యం ఎప్పటికీ పరిష్కారాలు అన్నారు.

# విజన్ ఐఏఎస్ టాపర్స్ టాక్



హైదరాబాద్ : విజన్ ఐఏఎస్, హైదరాబాద్, ఏప్రిల్ 23న అనేక మంది విజయవంతమైన యుపిఎస్సి అభ్యర్థులు తమ స్ఫూర్తిదాయక ప్రయాణాలను పంచుకునేందుకు ఒక సెమినార్ ను నిర్వహించింది.

పాల్గొన్న వారిలో శ్రీ ఉదయ్ కృష్ణారెడ్డి (ఆల్ ఇండియా ర్యాంక్ ర్యాంక్ 350, యుపిఎస్సి సిఎస్ఈ 2024) మరియు శ్రీమతి సిహెచ్. సౌమ్య (ఆల్ ఇండియా ర్యాంక్ . 951, యుపిఎస్ సి సిఎస్ఈ 2024) పాల్గొన్నారు. ప్రతిష్టాత్మకమైన యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ పరీక్ష 2024లో ఉత్తీర్ణత సాధించి, అఖిల భారత స్థాయిలో 951 ర్యాంకు సాధించడం ద్వారా సిహెచ్. సౌమ్య తనదైన ముద్ర వేసింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) గౌహతి పూర్వ విద్యార్థి, సౌమ్య, అక్కడ ఆమె బిటెక్ పూర్తి చేసింది. అవిశ్రాంత అంకితభావం, మేధో పరమైన జ్ఞానం మరియు స్థిరమైన కృషికి ఆమె విజయం నిదర్శనం.

విజన్ ఐఏఎస్ ఫ్యాకల్టీ సభ్యురాలిగా పనిచేస్తున్న సౌమ్య, ఆంత్రోపాలజీలో మాస్టర్స్ డిగ్రీని కలిగి ఉంది. విద్య మార్గదర్శకత్వం పట్ల ఆమెకున్న మక్కువ చాలా మంది ఆశావహులకు స్ఫూర్తినిచ్చింది మరియు ఆమె యుపిఎస్ సి ప్రిపరేషన్ కమ్యూనిటీలో మార్గదర్శక శక్తిగా కొనసాగుతున్నారు.

ఈ సందర్భంగా కృష్ణ సింగ్ (విజియోనియాస్-సౌత్ రీజియన్ బ్రాంచ్ హెడ్) మాట్లాడుతూ ఆల్ ఇండియా ర్యాంక్ సాధించిన మా జీఎస్ ఫౌండేషన్ క్లాస్‌రూమ్ విద్యార్థులైన యుపిఎస్సి ప్రిపరేషన్, వ్యూహాన్ని మేము ఒక సెమినార్ నిర్వహిస్తున్నాము. ఆల్ ఇండియా ర్యాంక్ ర్యాంక్ 350 మరియు 951 వచ్చిన విద్యార్థులు 23 ఏప్రిల్ 2025న హైదరాబాద్లోని విజన్ ఐఏఎస్ వద్ద స్ఫూర్తిదాయకంగా మాట్లాడారు" అని అన్నారు.

# బజాజ్ ఫిన్సర్వ్ ఏఎంసీ నెక్ట్-జెన్ పాసివ్ ఫండ్ల ఆవిష్కరణ

ముంబై : బజాజ్ ఫిన్సర్వ్ ఏఎంసీ 'బజాజ్ ఫిన్సర్వ్ నిఫ్టీ 50 ఇండెక్స్ ఫండ్', 'బజాజ్ ఫిన్సర్వ్ నిఫ్టీ నెక్స్ట్ 50 ఇండెక్స్ ఫండ్' ప్రారంభాన్ని ప్రకటించడం ద్వారా పాసివ్ ఫండ్ ఆఫర్లను విస్తరించింది. బజాజ్ ఫిన్సర్వ్ నిఫ్టీ 50 ఇండెక్స్ ఫండ్ అనేది నిఫ్టీ 50 టోటల్ రిటర్న్ ఇండెక్స్ ( పై బెంచ్ మార్క్ చేయ బడిన ఓపెన్-ఎండ్ పథకం. ఈ పథకం నిఫ్టీ 50 ఇండెక్స్ కవర్ చేయబడిన స్టాక్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా రాబడిని ట్రాక్ చేయడానికి ప్రయత్నించే ఇండెక్స్ ఫండ్. ఈ ఫండ్ యాక్టివ్గా నిర్వహించబడే నిధుల కంటే సాపేక్షంగా తక్కువ ఖర్చు నిష్పత్తిని కలిగి ఉంది.

ఈ ఆవిష్కరణ సందర్భంగా బజాజ్ ఫిన్సర్వ్ ఎఎంసి మేనేజింగ్ డైరెక్టర్ గణేష్ మోహన్ మాట్లాడుతూ, "మా కొత్త పాసివ్ ఫండ్ల ప్రారంభం అధిక-నాణ్యత పెట్టుబడి పరిష్కారాలు అందుబాటులో, పారదర్శకంగా, తక్కువ ఖర్చుతో కూడుకున్నవిగా ఉండాలనే మా నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ఎక్కువ మంది వ్యక్తులు తమ సంపదను పెంచుకోవడానికి తెలివైన మార్గాల కోసం చూస్తున్నందున, తక్కువ-ఖర్చు పాసివ్ వ్యూహాలు క్రమశిక్షణతో కూడిన, సమర్థవంతమైన మార్గాన్ని అందిస్తాయి. ఈ రంగంలో మా ఉత్పత్తి సూట్ను విస్తరించడం అనేది మా ప్రధాన నమ్మకాలు, విస్తృత శ్రేణి ఆర్థిక లక్ష్యాలను పూర్తిగా అనుగుణంగా ఉన్న సరళమైన, సమర్థవంతమైన పరిష్కారాలను మదుపరులకు అందించాలనే మా నిబద్ధతకు మద్దతు ఇచ్చే సహజ పురోగతి" అని అన్నారు.

# బిఏపి ట్రైనింగ్ పైలట్ ఓరియంటేషన్ దినోత్సవం



హైదరాబాద్ : ప్రపంచంలోని ప్రముఖ అంతర్జాతీయ విమానయాన అకాడమీలలో ఒకటైన బిఏపి ట్రైనింగ్ , ఏప్రిల్ 26, శనివారం ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 వరకు హైదరాబాద్లో తమ పైలట్ ఓరియంటేషన్ దినోత్సవాన్ని నిర్వహించనుంది. రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్ హైదరాబాద్ బంజారా హిల్స్ 8-2-409, రోడ్ నెం.6, గ్రీన్ వ్యాలీ, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ 500034 వద్ద ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి ప్రవేశ రుసుము చెల్లించనవసరం లేదు.

ఈ కార్యక్రమం ప్రధాన ఆకర్షణగాబిఏపిట్రైనింగ్ యొక్క ఇండియన్ క్యాడెట్ పైలట్ ప్రోగ్రామ్ నిలుస్తుంది, ఇది ఎలాంటి విమానయాన అనుభవం లేని భారతీయ పౌరుల కోసం రూపొందించబడిన నిర్మాణాత్మక, సమగ్రమైన శిక్షణ మార్గం. దాదాపు రెండు సంవత్సరాలలో పూనాసే , క్యాడెట్లు ఆఏఎస్ఏ వాణిజ్య పైలట్ లైసెన్స్ను పొందవచ్చు, డిజిసిఏ థియరీ మరియు లైసెన్స్ మార్పిడిని పూర్తి చేయవచ్చు. DGCA టైప్ రేటింగ్ను పొందవచ్చు, దీని ద్వారా వారు దేశీయ మరియు అంతర్జాతీయ విమానయాన సంస్థలలో ఫస్ట్ ఆఫీసర్ పదవులకు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఈ శిక్షణ కు హాజరుకాబోయే అభ్యర్థులు కనీసం 18 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి . గుర్తింపు పొందిన బోర్డు లేదా విశ్వవిద్యాలయం నుండి భౌతిక శాస్త్రం మరియు గణితంతో 10+2 విద్యను విజయవంతంగా పూర్తి చేసి ఉండాలి. పైలట్ ఓరియంటేషన్ డే హాజరైన వారికి ప్రోగ్రామ్ పరిజ్ఞానం కంటే ఎక్కువ అందిస్తుంది - ఇది విమానయాన నిపుణులతో ఉచిత వన్-ఆన్-వన్ కెరీర్ కౌన్సెలింగ్లో పాల్గొనడానికి ఒక అవకాశం. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు ప్రోగ్రామ్ నిర్మాణం, లైసెన్సింగ్ మార్గాలు, ఆర్థిక ప్రణాళికపై మార్గదర్శకత్వంతో పాటు కెరీర్ దృశ్యం యొక్క వాస్తవిక చిత్రాన్ని పొందుతారు.

# పట్టణాల్లో యువతకు వాహన్.ఏఐ సాయం



హైదరాబాద్ : భారతదేశం అంతటా, ముఖ్యంగా చిన్న నగరాలు, అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో నియామక సంస్థలకు.. పరిమిత వనరులు, ప్రీమియం ఉద్యోగాలకు డిమాండు అంతగా లేకపోవడం, పెద్ద పట్టణాలలో పెద్ద సంస్థలతో తీవ్రమైన పోటీ లాంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. ఈ అడ్డంకులు తరచుగా బ్లూ-కాలర్ నియామక రంగానికి ఉన్న విస్తృత సామర్థ్యాన్ని అన్వేషించకుండా ఏజెన్సీలను పరిమితం చేస్తాయి. వాహన్.ఏఐ వారి సంచలనాత్మక వాహన్ లీడర్స్ ప్లాట్ఫార్మ్ (వివిఎల్ ప్లాట్ఫార్మ్) చిన్న నగరాల్లో ఉన్న నియామక సంస్థలకు అసమానమైన వృద్ధి, ప్రభావిత అవకాశాలను అందించడం ద్వారా ఈ పరిస్థితిని మారుస్తోంది. ఏఐ, మెషిన్ లెర్నింగ్ లను ఉపయోగించి జాతీయ స్థాయిలో పోటీపడటానికి సహాయపడుతుంది.

వాహన్ లీడర్ ప్లాట్ఫార్మ్ (వాహన్ లీడర్స్ అని పిలుస్తారు) కింద వాహన్.ఏఐ భాగస్వామ్యంతో పనిచేసే నియామక సంస్థలు అద్భుతమైన ఫలితాలను చూశాయి. మెరుగైన సామర్థ్యాలను ప్రోత్సహించడం ద్వారా, వారి కస్టమర్ పోర్ట్ ఫోలియో, భౌగోళిక పరిధిని పెంచడం ద్వారా వారు ఆదాయంలో 10 రెట్ల వృద్ధిని సాధించారు. ప్లాట్ఫార్మ్ లో ఉన్న ఏఐ ఆధారిత సాధనాలు మంచి సామర్థ్యం ఉన్న అభ్యర్థులను గుర్తించడంలో సహాయపడటం, ఆన్ బోర్డింగ్ (ట్రాకింగ్, సమర్థవంతమైన కమ్యూనికేషన్ ప్రక్రియల ద్వారా నియామకుల ఉత్పాదకతను పెంచుతాయి. స్విగ్గీ, జెప్టో, బ్లింకిట్, ఫ్లిప్కార్ట్, జొమాటో లాంటి ప్రీమియం సంస్థలతో పాటు వేగంగా విస్తరిస్తున్న అనేక బ్రాండ్లతో అనేక ఏజెన్సీలు అధిక నెలవారీ ప్లేస్మెంట్లను చేయకోగలవు. .

"ఈ ప్రయాణం మా కంపెనీకి ఎంతో అద్భుతంగా ఉంది" అని మాలిక్ గ్రూపుకు చెందిన ఇర్ఫాన్ మాలిక్ అన్నారు. "వాహన్ మద్దతు వల్ల మా వ్యాపారం ఏడాదిలోనే నాలుగు రెట్లు పెరిగింది. మాకు రివార్డు ఇవ్వడానికి, మమ్మల్ని ప్రోత్సహించడానికి వాహన్ వ్యవస్థాపకుడు, సీఈఓ మాధవ్ కృష్ణ నేరుగా ఇక్కడకు రావడం మాకెంతో సంతోషాన్నిచ్చింది" అని తెలిపారు.

## ముంబయిలో అడుగుపెట్టిన టామీ హిల్ ఫిగర్




ముంబయి ప్రపంచంలోని అత్యంత డైనమిక్ స్టైల్ బ్రాండ్ టామీ హిల్ ఫిగర్, అలాంటి డైనమిక్ బ్రాండ్ ఇప్పుడు తన ఉనికిని మరింత బలోపేతం చేసేందుకు టామీ హిల్ ఫిగర్ ముంబయిని సందర్శించారు. ఏప్రిల్ 15, 2025న భారతదేశంలోని ముంబయిలోని టామీ హిల్ ఫిగర్ స్టోర్ ని శ్రీ హిల్ఫిగర్ సందర్శించారు. ముంబయిలోని లగ్జరీ షాపింగ్ గమ్యస్థానమైన బాంద్రా కుర్లా కాంప్లెక్స్ నడిబొడ్డున ఉన్న జియో వరల్డ్ డ్రైవ్లోని టామీ హిల్ఫిగర్ స్టోర్ను సందర్శించడంతో ఆ రోజు ప్రారంభమైంది. ఆ తర్వాత, ఇండియన్ క్రియేటివ్ ఫోర్స్ సారా-జేన్ డయాస్ మరియు బాలీవుడ్ నటి, మోడల్ మానుషి చిల్లర్ నేతృత్వంలో జరిగిన ప్యానెల్ చర్చలో శ్రీ హిల్ఫిగర్ పాల్గొన్నారు. ఈ సంభాషణ పూర్తిగా స్టైల్, ఫ్యాషన్ గురించే ప్రధానంగా సాగింది. దీనిద్వారా అమెరికన్ మరియు భారతీయ ఫ్యాషన్ సంస్కృతుల నుంచి అగ్రస్థానంలో ఉన్నటువంటి ప్రముఖుల్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చినట్టు అయ్యింది. ఇక ఆ చల్లటి సాయంత్రం, శ్రీ మిస్టర్ హిల్ఫిగర్ కోసం.. ప్రఖ్యాత తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్లో ఉన్న తాజ్ చాంబర్స్ లో విందును ఏర్పాటు చేశారు. అతిథుల్లో కరణ్ జోహార్, సారా అలీ ఖాన్, ఇబ్రహీం అలీ ఖాన్, ఆదిత్య రాయ్ కపూర్, శిఖర్ ధావన్ మరియు గురు రంధావా ఉన్నారు.

## ట్రాఫిక్ ట్రైనింగ్ పార్క్ 10వ వార్షికోత్సవం



హైదరాబాద్, : రహదారి భద్రత మరియు సురక్షిత డ్రైవింగ్ అలవాట్లపై అవగాహనను పెంపొందించేందుకు, హోండా మోటార్సైకిల్ & స్కూటర్ ఇండియా హైదరాబాద్, తెలంగాణలోని ట్రాఫిక్ ట్రైనింగ్ పార్క్ 10వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి గౌరవనీయ అతిథిగా జి. హరీష్ (సర్కిల్ ఇన్స్పెక్టర్ & ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, హైదరాబాద్ ఇన్చార్జ్) హాజరయ్యారు. స్థాపన సమయం నుంచి, ఈ పార్క్ రహదారి భద్రతను మెరుగుపరచడం మరియు ప్రజల్లో ట్రాఫిక్ అవగాహనను పెంచడంలో కీలక భూమిక నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో 100కు పైగా పాల్గొనేవారు ఉండగా, వారికి పార్కులోని వివిధ సదుపాయాలను ప్రత్యక్షంగా అనుభవించేందుకు అవకాశం కల్పించబడింది. ఇందులో సిమ్యూలేటెడ్ రోడ్ సర్క్యూట్లు, ట్రాఫిక్ సైన్బోర్డులు, వర్చువల్ డ్రైవింగ్ సిమ్యూలేషన్లు ఉన్నాయి, ఇవి రహదారి భద్రతను మరింత మెరుగుపరచడానికి ఉపయోగపడతాయి.

## కన్జ్యూమర్ డ్యూరబుల్స్ లోన్స్ మార్కెట్లో పూనావాలా ఫిన్‌కార్ప్




ముంబై: సైరస్ పూనావాలా గ్రూప్ ప్రమోట్ చేస్తున్న, కస్టమర్ ఎంఎస్ఎంఈ రుణాల కార్యకలాపాలు నిర్వహించే ఎన్‌బీఎఫ్‌సీ సంస్థ పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ (పీఎఫ్‌ఎల్) తాము కన్జ్యూమర్ డ్యూరబుల్స్ లోన్స్ వ్యాపారం లోకి ప్రవేశించినట్లు వెల్లడించింది. కస్టమర్లు మరింత సౌకర్యవంతంగా కన్జ్యూమర్ డ్యూరబుల్ ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు వెసులుబాటునిచ్చేలా ప్రీ-అప్రూవ్డ్ లిమిట్స్‌తో డిజిటల్ ఈఎంఐ కార్డును కూడా కంపెనీ ప్రవేశపెట్టింది. దీనితో రిటైల్ రుణాలకు సంబంధించి అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న సెగ్మెంట్లోకి కంపెనీ ప్రవేశించినట్లయింది. లాభదాయకతను మెరుగుపర్చుకుంటూ, టెక్నాలజీ కస్టమర్లకు మరింత విలువను చేకూరుస్తూ రిటైల్ ఫ్రాంచైజీని పటిష్టంగా విస్తరించేందుకు ఇది దోహదపడనుంది.సత్వరమైన, పాయింట్ ఆఫ్ సేల్ రుణాలు, డిజిటల్ ఆన్‌బోర్డింగ్‌తో రియల్-టైమ్‌లో కస్టమర్లకు చేరువయ్యేందుకు, టెక్ ఆధారిత విధానంతో సమర్థవంతంగా, వేగవంతంగా కస్టమర్ ఫ్రాంచైజీని విస్తరించేందుకు కన్జ్యూమర్ డ్యూరబుల్ రుణాలనేవి పీఎఫ్‌ఎల్‌కు ఒక వ్యూహాత్మకంగా అవకాశంగా నిలవగలవు. అంతేగాకుండా, కన్జ్యూమర్ డ్యూరబుల్ రుణాలు తీసుకున్న కస్టమర్లు ఆ తర్వాత వ్యక్తిగత రుణాలు, బీమా మరియు ఇతరత్రా ఆర్థిక సాధనాలకు కూడా లీడ్‌లుగా మారే అవకాశాలు ఉండటం వల్ల, ఆ రకంగా ఇది ఇతర వ్యాపార విభాగాల వృద్ధికి కూడా తోడ్పడనుంది."ఇది ప్రొడక్ట్ లాంచ్ మాత్రమే కాదు. మా రిటైల్ వ్యాపారాన్ని వేగవంతంగా, విస్తృతంగా, మరింత లాభదాయకంగా విస్తరించేందుకు ఉపయోగపడే వ్యూహాత్మకమైన ముందడుగు కూడా కాగలదు. కోట్ల మంది కొత్త కస్టమర్లకు చేరువయ్యేందుకు, వారికి వివిధ ఆర్థిక సాధనాల ద్వారా సేవలందించేందుకు తోడ్పడుతుంది" అని పూనావాలా ఫిన్‌కార్ప్ మేనేజింగ్ డైరెక్టర్ సీఈవో అరవింద్ కపిల్ తెలిపారు.

## అమెజాన్ "మేక్ ఇండియా రీడ్ మోర్ " మిషన్

బెంగళూరు : ఈ ప్రపంచ పుస్తక దినం సందర్భంగా, అమెజాన్ ఇండియా తమ " మేక్ ఇండియా రీడ్ మోర్" మిషన్ ను ముందుకు తీసుకువెళ్తోంది. ప్రజాస్వామిక లభ్యత, విస్తృతంగా గుర్తించడం మరియు సమాజం పాల్గొనడం ద్వారా భారతదేశపు పఠన సంస్కృతిని పోషించడానికి సమగ్రమైన ప్రయత్నం. దేశవ్యాప్తంగా ఉన్న పాఠకులకు పుస్తక లభ్యతను విస్తరించడంలో అమెజాన్ వారి నిరంతర కృషిలో ఈ నిబద్ధత ఆధారపడింది.కొత్త కస్టమర్లు మరియు కాబోయే సెల్లర్స్ రెండింటిలో రెట్టింపు గణాంకాల వృద్ధితో అమెజాన్ ఇండియా కోసం ఐదేసిటి పోకడలు దేశవ్యాప్తంగా పుస్తకాల పట్ల పెరుగుతున్న అభిమానాన్ని ప్రదర్శించాయి. టియర్ 2 పట్టణాలు ప్రధానంగా ఈ విస్తరణను ప్రోత్సహిస్తున్నాయి, మెట్రోలలో చూసిన వృద్ధి రేటుకు రెట్టింపు కొత్త పుస్తక కస్టమర్లను తెచ్చాయి. ఈ డిమాండ్ కు మద్దతుగా, కంపెనీ తమ అదే-రోజు డెలివరీ సామర్థ్యాలను విస్తరించింది, మరియు గత ఏడాదితో పోల్చినప్పుడు ప్రధానమైన 20 పట్టణాలలో రెండింతలు ఎక్కువమంది కస్టమర్లను చేరుకుంటోంది. "పుస్తకాలు అమెజాన్ గుర్తింపుకు హృదయంగా నిలుస్తాయి, మరియు భారతదేశపు పాఠకులకు మా నిబద్ధత అనేది ఇంతకు ముందు కంటే ఎక్కువగా ఉంది," అని రాజశ్రీ గుయిన్, డైరెక్టర్, బుక్స్ & టాయ్స్, అమెజాన్ ఇండియా అన్నారు. "భారతదేశపు సంస్కృతి మరియు విద్యాపరమైన విభిన్నతను ప్రతిబింబించే సాహిత్యాన్ని కూర్చడం నుండి, వేగవంతమైన డెలివరీ మరియు కనుగొనడంలో పెట్టుబడి పెట్టడం వరకు, పదవడం అనేది మరింత బహుమానపూర్వకంగా మరియు మరింత అందుబాటులో చేయడానికి మేము దృష్టి కేంద్రీకరిస్తాము. మెట్రోలో యువ పాఠకుడు కావచ్చు లేదా టియర్-3 టౌన్ లో విద్యార్థి కావచ్చు, ప్రతి ఇంట ముంగిటకు సరైన పుస్తకాన్ని తీసుకురావడమే మా లక్ష్యం." అని అన్నారు.

ఆవిష్కరణను మరియు కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి, అమెజాన్ వారి నెలవారీ బుక్ బజార్ ఈ ఏదాది 60 ఎడిషన్స్ తో తమ 5వ వార్షికోత్సవాన్ని పూర్తి చేయడానికి సిద్ధంగా ఉంది.

## భారీగా పాకిస్తాన్ సైన్యం మోహరింపు.. సరిహద్దు గ్రామాలు ఖాళీ

● పహల్గామ్ ఉగ్ర దాడి నేపథ్యంలో పాకిస్తాన్‌లో భయం ● మరో సర్జికల్ స్ట్రైక్ జరుగుతుందనే వాదనలు ● సరిహద్దుల్లో భారీగా పాక్ సైన్యం మోహరింపు

పాకిస్తాన్: పహల్గామ్ ఉగ్రదాడిపై భారత్ దేశం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కాశ్మీర్ అందాలను చూసేందుకు వచ్చిన టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాదులు టార్గెట్ చేస్తూ చంపేశారు. ఈ దాడిలో 28 మంది మరణించారు. దాడికి సంబంధించిన కార్యాచరణ మొత్తం దాయాది దేశం పాకిస్తాన్ జరిగినట్లు మన ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు గుర్తించాయి. కరాచీ, పీఓకేలోని ముజఫరాబాద్‌తో దాడికి సంబంధాలు ఉన్నట్లు కనుగొన్నారు.

మరోవైపు, ఈ రోజు సౌదీ పర్యటనను రద్దు చేసుకుని ఇండియా తిరిగి వచ్చిన ప్రధాని నరేంద్రమోడీ, ఉదయం నుంచి అత్యున్నత సమావేశాలు నిర్వహిస్తున్నారు. అటు రాజ్‌నాథ్ సింగ్ కూడా సైన్యాధ్యక్షుడితో, కీలక అధికారులతో సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో మరో సర్జికల్ స్ట్రైక్ లేదా ఎయిర్ స్ట్రైక్ జరిగే అవకాశాలు ఉన్నాయని, పాకిస్తాన్ పై ఖచ్చితంగా ప్రతీకారం ఉంటుందని తెలుస్తోంది.

ఇదిలా ఉంటే, పాకిస్తాన్ పహల్గామ్ దాడిలో తమ ప్రమేయం లేదని చెబుతూనే, భారత సరిహద్దుల వద్ద భారీగా సైన్యాన్ని మోహరిస్తోంది. ఇప్పటికే, పాక్ ఆర్మీ సరిహద్దు గ్రామాలను ఖాళీ చేయించినట్లు సమాచారం. పాక్ వైమానిక దళం పూర్తిగా హై అలర్ట్‌లో ఉంది.



నరేంద్రమోడీ ప్రభుత్వం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా 2016లో పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లపై మరియు 2019లో బాలాకోట్ టెర్రరిస్ట్ క్యాంపులపై సర్జికల్ దాడులు చేసింది. దీంతో, ఈ దాడికి కూడా భారత్ ఖచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటుందని పాక్ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్ తన యుద్ధవిమానాలను సిద్ధం చేసింది. సైన్యంతో పాటు పాక్ ఐఎస్ఐ అప్రమత్తమైంది. కరాచీ, రావల్పిండి, లాహోర్ ఎయిర్ బేస్‌ల నుంచి పాక్ వైమానిక దళం అసాధారణ కదలికలు నమోదయ్యాయి.

# ఎవ్వరినీ వదిలేది లేదు

● ఉగ్రదాడిని ఖండించిన కేబినెట్ కమిటి ● ప్రధాని మోడీ అధ్యక్షతన కమిటీ భేటీ ● ఘటన తదనంతరంతీసుకుంటున్న చర్యలు వివరించిన హెూం మంత్రి షా ● త్వరలోనే దీటుగా భారత్ బదులిస్తుందన్న రక్షణ మంత్రి రాజ్ నాథ్ ● ప్రధానిని కలసిన ముస్లిమ్ వరల్డ్ లీగ్ సెక్రటరీ జనరల్ ● ఉగ్రదాడిని ముస్లిం సమాజం తీవ్రంగా ఖండిస్తోందని వెల్లడి ● పాక్ పై ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరికలు ● .. "సింధు జలాల ఒప్పందం" రద్దు కు నిర్ణయం ● వాఘా మూసివేస్తున్నట్టు విదేశాంగ శాఖ ప్రకటన ● సైనిక సలహాదారులు భారత్ విడిచి వెళ్లాలని ఆదేశాలు



న్యూఢిల్లీ : ప్రధాని మోదీ నేతృత్వంలో భద్రతా కేబినెట్ కమిటీ సమావేశమైంది. ఢిల్లీలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ఈ ఉన్నత స్థాయి భేటీలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్ తదితరులు హాజరైనట్లు తెలుస్తోంది. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై చర్చ, స్పందించాల్సిన తీరు, భద్రతా చర్యలు.. తదితర అంశాలపై చర్చించారని సమాచారం. దాడి ఘటన గురించి ప్రధాని మోదీకి వివరించిన అమిత్ షా.. తదనంతరం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

ఈ కమిటీలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఉన్నప్పటికీ.. అమెరికా పర్యటనలో ఉన్నందున హాజరుకాలేదు. అయితే, దాడి ఘటన నేపథ్యంలో ముందస్తుగా ఆ పర్యటన ముగించుకొని ఆమె స్వదేశానికి బయలుదేరారు. ఈ సమావేశంలో కేబినెట్ కార్యదర్శి టీవీ సోమనాథన్, రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ సహా ప్రధానమంత్రి ఇద్దరు ప్రిన్సిపల్ కార్యదర్శులు పీకే మిశ్రా, శక్తికాంతదాస్లు పాల్గొన్నారు.

అంతకుముందు పహల్గాం ఉగ్రదాడిపై రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ మాట్లాడుతూ.. భారత్పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించిన ఆయన.. భారత్ త్వరలోనే దీటుగా బదులిస్తుందన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని.. దీనిని ఎదుర్కోవడంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని చెప్పారు.

అయితే, పహల్గామ్ ఉగ్రదాడి ఘటనకు సంబంధించి పాకిస్థాన్ తీరుపై భారత ప్రభుత్వం సీరియస్ గా రియాక్ట్ అయ్యింది. ఆ దేశంలో దౌత్య సంబంధాలను పూర్తి తెంచుకుంటున్నట్టు ప్రకటించింది. పాక్ పౌరులు, పర్యాటకులు వారంలో తమ దేశానికి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. అటారీ చెక్ పోస్టును కూడా వెంటనే నిలిపివేస్తున్నట్టు స్పష్టం చేసింది. ఇక పాక్ పౌరులను భారత్ లోకి అనుమతించేది లేదని తేల్చి చెప్పింది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

మరోవైపు ముస్లిమ్ వరల్డ్ లీగ్ సెక్రటరీ జనరల్ షేక్ డాక్టర్ మొహమ్మద్ బిన్ అబ్దుల్కరీం అల్-ఇసా ఈ రోజు జెద్దాలో సమావేశమయ్యారు. ఆయన జమ్మూ-కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ప్రధానమంత్రి 2023 జులైలో న్యూఢిల్లీలో తాను సెక్రటరీ జనరల్ తో సమావేశమైన సంగతిని గుర్తు తెచ్చుకొన్నారు. ముస్లిం వరల్డ్ సహనశీల విలువలను ప్రోత్సహిస్తూ, సంయమనాన్ని సమర్థిస్తూ, సామాజిక ఐకమత్యాన్ని పెంపొందించడంలో పోషిస్తున్న పాత్రను ఆయన ప్రశంసించారు. భారత్ ఎప్పటి నుంచో 'వసుధైవ కుటుంబకమ్'ను అనుసరించాలని చెబుతూ వస్తోందని ప్రధాని పునరుద్ఘాటిస్తూ భారత్ బహుళ సంస్కృతుల, బహుళ జాతీయ, బహుళ భాషల, బహు ధార్మిక సమాజంగా మనుగడ సాగిస్తూ వైవిధ్యంలో ఏకత్వానికి పెద్దపీట వేసిందన్నారు. ఒక పట్టాన నమ్మశక్యం కానంత వైవిధ్యమే భారత్కు అమూల్య శక్తిగా ఉంటూ చైతన్య భరిత సమాజంతో పాటు ప్రభుత్వ విధానాన్ని సాకారం చేస్తోందని ఆయన అన్నారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, హింస%ో% వీటిని వ్యతిరేకిస్తూ ముస్లిం వరల్డ్ లీగ్ దృఢ వైఖరి అవలంబించడాన్ని మోదీ ప్రశంసించారు.

సౌదీ అరేబియాతో తన సంబంధాలకు భారత్ అధిక ప్రాధాన్యాన్నిస్తోందని, ఈ కారణంగానే అనేక రంగాల్లో పది కాలాల పాటు నిలిచి ఉండే భాగస్వామ్యాలు ఏర్పడ్డాయని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య సామాజికంగా, సాంస్కృతికంగా నెలకొన్న సన్నిహిత సంబంధాలు కూడా ఈ భాగస్వామ్యంలో మరో కోణమేనంటూ ఆయన అభివర్ణించారు.

పహల్గామ్ ఉగ్ర ఘటనకు భారత్ పాకిస్తాన్ పై ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించింది. పాకిస్తాన్ తో 1960లో చేసుకున్న "సింధు జలాల ఒప్పందం" రద్దు చేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. అటారీ-వాఘా సరిహద్దును మూసేస్తున్నట్లు విదేశాంగ కార్యదర్శి ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోడీ నివాసంలో జరిగిన సీసీఎస్( భద్రతపై కాబినెట్ కమిటీ) సమావేశంల తర్వాత ఈ నిర్ణయం వెలువడింది.

పాకిస్తాన్ తో పూర్తిగా దౌత్య సంబంధాలను తెంచుకుంటున్నట్లు భారత్ ప్రకటించింది. పాకిస్తాన్ పౌరులు దేశంలో ఉంటే రెండు రోజుల్లో వెళ్లిపోవాలని భారత్ ఆదేశించింది. పాక్ పౌరులకు గతంలో జారీ చేసిన వీసాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. రాయబార కార్యాలయంలో సిబ్బందిని 55 నుంచి 30కి తగ్గించింది. పాక్ రాయబార కార్యాలయంలో సైనిక సలహాదారులు భారత్ విడిచి వెళ్లాలని ఆదేశించింది.

**ఉగ్రవాదాన్ని తుదముట్టించడమే లక్ష్యం!**

ఉగ్రవాదాన్ని తుదముట్టించడమే భారత్ విధానమని రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. పహిల్గామ్ ఉగ్రదాడి సూత్రధారులను, పాత్రధారులను అత్యంత కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. అలాగే జాతీయ భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, ఏఐని కూడా రక్షణ రంగంలో వాడతామని అన్నారు.

## ముగ్గురు ఉగ్రవాదుల ఊహాచిత్రాలు విడుదల..!



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్ర దాడిలో పాల్గొన్న ముగ్గురు టెర్రరిస్టుల ఊహాచిత్రాలను దర్యాప్తు బృందాలు విడుదల చేశాయి. వీరిని ఆసిఫ్ ఫౌజి, సులేమాన్ షా, అబు తాలాగా గుర్తించారు. మూసా, యూనిస్, ఆసిఫ్ అనే కోడ్‌నేమ్‌లు కూడా ఉన్నట్లు పీటీఐ పేర్కొంది. వీరందరూ జమ్మూకశ్మీర్ కేంద్రంగా పనిచేసే 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'లో సభ్యులు.

ఉగ్రదాడి నుంచి బయటపడిన ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వివరాల ప్రకారం ఈ చిత్రాలను తయారు చేశారు. టెర్రరిస్టులు పురుషులను వేరు చేసి వారి గుర్తింపులను పరిశీలిస్తున్న సమయంలో బాధితులు వారి ముఖాలను చూశారు. దీంతో జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర వేట తీవ్రమైంది. దీంతోపాటు ఓ ఉగ్రవాది ఆటోమేటిక్ ఆయుధంతో ఉన్న ఫొటోను కూడా విడుదల చేశారు.

**బైసరన్ లోయనే ఎందుకు ఎంచుకొన్నారు..?**

ఉగ్రవాదులు పర్యటకులపై దాడికి బైసరన్ లోయనే వ్యూహాత్మకంగా ఎన్నుకొన్నట్లు తెలుస్తోంది. వీలైనంత ఎక్కువ మంది ప్రాణాలు తీసేందుకు వీలుగా దీనిని లక్ష్యంగా చేసుకొన్నారు. ఈ ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు అంతగా ఉండవన్న విషయాన్ని వారు వాడుకొన్నారు. దీనికితోడు పహల్గాం నుంచి ఇక్కడికి రావాలంటే 6.5 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. అది కూడా కాలినడకన లేదా గుర్రాలపైనే సాధ్యమవుతుంది. దీంతో కచ్చితంగా భద్రతా బలగాల రాక, సహాయక చర్యలు ఆలస్యమవుతాయి. ఈ లోయ చుట్టూ చిక్కటి అటవీ ప్రాంతం ఉండటం.. మంచు కరిగిపోవడంతో ఉగ్రవాదులు పారిపోవడం కూడా తేలిక. ఇక ఇక్కడ సైన్యం ఆపరేషన్ చేపట్టినా.. వెంటనే ముష్కరులను గుర్తించలేని పరిస్థితి ఉంటుంది.

**బాడీ కెమెరాలతో చిత్రీకరించి..**

మంగళవారం సాయంత్రం 3 గంటల సమయంలో పహల్గాం దాడి మొదలైంది. ముష్కరులు బాడీ కెమెరాలతో దాడిని చిత్రీకరించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. వీటిని హెల్మెట్లకు ధరించినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. తొలుత బాధితులు అందరినీ ఉగ్రవాదులు ఒకచోటుకు చేర్చి వారి గుర్తింపులను తనిఖీ చేశారు. అనంతరం హత్య చేశారు. కొందరిని స్నైపర్ వంటి టెక్నిక్స్ వాడి దూరం నుంచే కాల్చారు.

# 6 గంటల్లో 3,300 మంది.. కశ్మీర్‌ను వీడుతున్న పర్యటకులు



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి భయభ్రాంతులకు గురిచేసింది. ఈ ఘటనతో వణికిపోయిన పర్యటకులు వీలైనంత త్వరగా ఆప్రాంతాన్ని వీడుతున్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో ప్రజలు సొంత ప్రాంతాలకు తిరుగు ప్రయాణమయ్యారు.కేవలం 6గంటల వ్యవధిలోనే 3,300 మంది శ్రీనగర్‌ను వీడినట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. "ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్ నుంచి పర్యటకుల సురక్షిత ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశాం. విమానాశ్రయంలో రద్దీ దృష్ట్యా ప్రత్యేక సదుపాయాలు కల్పించాం. ఆహారం, నీరు అందించాం. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీనగర్ ఎయిర్‌పోర్టు నుంచి 20 విమానాలు వెళ్లాయి. 3,337 మంది పర్యటకులు ఈ ప్రాంతాన్ని వీడారు. ప్రయాణికుల సౌకర్యం కోసం అదనపు విమానాలు అందుబాటులో ఉంచాం. టికెట్ ధరలు పెంచొద్దని విమానయాన సంస్థలను ఆదేశించాం. ఇప్పటికే అన్ని ఎయిర్‌లైన్లు టికెట్ క్యాన్సిలేషన్, రీషెడ్యూల్ ఛార్జీలను రద్దు చేశాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో మనమంతా పర్యటకులకు అండగా నిలవాలి" అని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

**పర్యటకులు వీడుతుంటే బాధగా ఉంది: ఒమర్ అబ్దుల్లా**

మరోవైపు తాజా పరిణామాలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి స్పందించారు. "కశ్మీర్ లోయ నుంచి అతిథులు వీడుతుంటే నా హృదయం ద్రవిస్తోంది. అయితే వారు ఎందుకు వెళ్లిపోవాలనుకుంటున్నారనేది నేను అర్థం చేసుకోగలను. పర్యటకుల తిరుగు ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. కేంద్రం కల్పించిన అదనపు విమానాలతో పాటు రోడ్డు మార్గంలోనూ ప్రయాణ సౌకర్యాలు కల్పించాం" అని సీఎం వెల్లడించారు.

కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3గంటల సమయం సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యాటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు గాలింపు చేపట్టాయి. మృతుల కుటుంబాలకు జమ్మూకశ్మీర్ ప్రభుత్వం రూ.10లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించింది.

### కశ్మీర్‌లో ఉగ్రదాడి..

## మనమంతా ఐక్యంగా ఉండాలి: శ్రీశ్రీ రవిశంకర్



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిపై ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ దాడిని చూసి మాటలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో మనమంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిస్తూ ఓ సంక్షిప్త సందేశాన్ని విడుదల చేశారు.

# చైనాపై సుంకాలు తగ్గుతాయి.. సున్నాకు మాత్రం రావు: ట్రంప్

వాషింగ్టన్: చైనా ఉత్పత్తులపై అగ్రరాజ్యం 145 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. చైనా ప్రతీకార చర్యల ఫలితంగా ఆ దేశ ఉత్పత్తులపై టారిఫ్‌లను 245 శాతం పెంచుతున్నట్లు అమెరికా ప్రకటించడంతో ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్యయుద్ధం తారస్థాయికి చేరింది. కాగా ఈ విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనా నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై సుంకాలు గణనీయంగా తగ్గుతాయని.. కానీ సున్నా మాత్రం కావని అన్నారు. భవిష్యత్తులో చైనాతో జరగనున్న చర్చల్లో బీజింగ్‌తో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించడానికి ప్రయత్నిస్తానన్నారు. అయితే దశాబ్దాల అమెరికా వాణిజ్య విధానాన్ని దెబ్బతీసినందుకు గాను డ్రాగన్ తమతో ఏదైనా ఒక ఒప్పందానికి తప్పక అంగీకారం తెలపాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ప్రస్తుతం తాము చైనాతో జరుపుతున్న వాణిజ్య చర్చలు సజావుగానే జరుగుతున్నాయని.. ఎందుకంటే ప్రతి దేశం అమెరికా మార్కెట్‌లో ఉండాలని కోరుకుంటుందన్నారు. ఆ దేశంతో తాము ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ఎదురుచూస్తున్నామన్నారు. కాగా చైనాపై విధించిన సుంకాల్లో తగ్గింపులు ఉండొచ్చని ఇప్పటికే ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ సంకేతాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడి ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.

ప్రపంచ దేశాలపై సుంకాల విధింపులో భాగంగా వాణిజ్యదేశాలతో పాటు ట్రంప్ చైనా పైనా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. దీనికి ధీటుగా గతంలో అమెరికా ఉత్పత్తులపై 84 శాతం సుంకాలను విధించిన డ్రాగన్.. తాజాగా వాటిని 125 శాతానికి పెంచింది. అంతేకాకుండా అమెరికాకు చెందిన బోయింగ్ కంపెనీ విమానాల ఆర్డర్లను తీసుకోవద్దని తమ కంపెనీలను ఆదేశించడంతోపాటు కీలకమైన ఖనిజాల ఎగుమతిని నిలిపివేసింది. దీంతో ఆగ్రహించిన అగ్రరాజ్యం చైనా ఎగుమతులపై ఏకంగా



245 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించింది. కాగా ఈ తతంగమంతా ఆచరణాత్మక ప్రాముఖ్యత లేనిదని, ఈ చర్యలు దీర్ఘకాలంలో రెండు దేశాలపైనా ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని చైనా పేర్కొంది.

## కర్ణాటక ముఖ్యమంత్రిని హత్య చేస్తామంటూ బెదిరింపులు



కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లకు బెదిరింపులు వచ్చాయి. సీఎం, డిప్యూటీ సీఎంలను దారుణంగా హత్య చేస్తామని ఓ దుండగుడు మెయిల్‌లో బెదిరింపులకు పాల్పడినట్లు విధానసౌధ పోలీసులు వెల్లడిం చారు. రాంపురకు చెందిన ప్రభాకర్ అనే వ్యక్తికి తాను కోటి రూపాయలు అప్పుగా ఇచ్చానని, దానిని ఇంకా తిరిగి చెల్లించనందున అతన్ని కూడా హత్య చేస్తానని మెయిల్‌లో పేర్కొన్నట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. సింధార్ రాజపుత్ అనే వ్యక్తి పేరిట మెయిల్ వచ్చినట్లు గుర్తించా మని..తదుపరి విచారణ కొనసాగుతోందని అన్నారు. త్వరలోనే నిందితుడిని అదుపులోకి తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నివాసాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశామని తెలిపారు.

# ఉగ్రదాడికి త్వరలో గట్టిబదులిస్తాం: రాజ్‌నాథ్ సింగ్



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనపై కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని..ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

పహల్గాం ఉగ్ర దాడి.. పాక్ ఆర్మీ చీఫ్ ఉసిగొల్పారా..?

దాడికి పాల్పడిన వారిని..కుట్ర పన్నిన వారిని బయటకు లాగి, తగిన బుద్ధి చెబుతామని అన్నారు. పహల్గాం ఘటనకు సంబంధించిన విషయాలు, శ్రీనగర్‌లో భద్రతా చర్యలు వంటి వాటి గురించి ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చలు జరిపిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలోనూ ఆయన పాల్గొననున్నారు.

కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపుచర్యలు చేపట్టాయి.

### మనమంతా ఒక్కటే

## ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో కేంద్రానికి సహకరిస్తాం: ఖర్గే



దిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మరోసారి స్పందించారు. ఈ ఉగ్రదాడి మన దేశ ఐక్యత, సమగ్రతపై ప్రత్యక్ష దాడిగా పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించివేసేందుకు కేంద్రంతో సహకరించేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. "రాజకీయాలకు ఇది సమయం కాదు. పహల్గాం ఉగ్రదాడిలో నేరస్థులను న్యాయస్థానంలో నిలబెట్టాలి. బాధితులకు న్యాయం జరగాలి. మన దేశ ఐక్యత, సమగ్రతపై ప్రత్యక్ష దాడి జరిగింది. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించివేసేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తాం. పహల్గాంలో జరిగిన ఘటన గురించి జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లాతో మాట్లాడాను. ఈ విషయంపై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ గురువారం సమావేశం కానుంది" అని 'ఎక్స్' వేదికగా ఖర్గే వెల్లడించారు. "భారత్‌పై ప్రత్యక్ష దాడి జరిగింది. యావత్ దేశమంతా షాక్‌కి గురైంది. ఈ దాడికి పాకిస్థాన్‌కు చెందిన ఒక ఉగ్రసంస్థ బాధ్యత వహిస్తోంది. అయితే.. మనకు జరిగిన అన్యాయానికి తగిన బదులు ఇవ్వాలి. మనమంతా ఒక్కటే. కలిసి కట్టుగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడదాం. ఉగ్రవాదులను ఏరి పారేసేందుకు కేంద్రం మరింత తీవ్రంగా కృషి చేయాలి. జమ్మూకశ్మీర్ భద్రతపై పర్యటకులకు నమ్మకం కలిగించాలి. మరికొన్ని రోజుల్లో అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానుంది. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ఆ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎలాంటి ఉగ్రదాడులకు అవకాశం ఇవ్వకుండా భద్రతా బలగాలను మరింత పటిష్ఠం చేయాలి" అని సూచించారు. కాగా.. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను కాల్చి చంపారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపు చేపట్టాయి.

## తుర్కియేలో భూకంపం.. వణికిన ఇస్తాంబుల్



తుర్కియేలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్ పై దీని తీవ్రత 6.2గా నమోదైంది.దాంతో ప్రధాన నగరం ఇస్తాంబుల్‌లో ప్రకంపనలు వచ్చాయని ఆ దేశఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ వెల్లడించింది. ఆ నగరానికి నైరుతి దిశలో 40 కిలోమీటర్ల దూరంలో 10 కి.మీ లోతులో భూకంప కేంద్రం నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది.

ప్రస్తుతానికి ఆస్తి, ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు. ఈ ప్రకంపనలు బల్గేరియా, గ్రీస్, రొమేనియా దేశాల్లోనూ కనిపించాయి. రెండేళ్ల క్రితం వచ్చిన భూకంపాన్ని మరువక ముందే తాజాగా మళ్లీ భూమి కంపించడంతో తుర్కియే వాసులు వణికిపోతున్నారు.

2023 ఫిబ్రవరిలో ఆ దేశంలో 7.8 తీవ్రతతో భూకంపం వచ్చింది. దాంతో తీవ్రస్థాయిలో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఆ విలయంలో 53 వేల మంది ప్రాణాలు కోల్పోయారు.

సిరియాలోనూ ప్రకంపనలు రావడంతో 6వేల మంది చనిపోయారు. ఇక, ఇటీవల మయన్మార్, థాయ్‌లాండ్‌లో భారీ భూకంపం వచ్చిన సంగతి తెలిసిందే.

# ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక చర్చలకు సిద్ధం



మాస్కో: ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. రెండు దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా ఆయన ఇలాంటి ప్రతిపాదన చేయడం గమనార్హం. శాంతిని నెలకొల్పేందుకు అమెరికా తీవ్రంగా ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో పుతిన్.. రష్యా దేశ అధికారిక వార్తా ఛానల్‌లో ఈ మేరకు చెప్పారు. ఈ వ్యాఖ్యలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పరోక్షంగా స్పందించారు. పౌరులపై దాడులు ఆపేలా కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ఎలాంటి చర్చలకైనా సిద్ధమని చెప్పారు.

**లండన్‌లో చర్చలు :** యుద్ధానికి ముగింపు పలికేందుకు ఉక్రెయిన్, బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా అధికారులు బుధవారం లండన్‌లో చర్చలు జరపనున్నారు.

ఈ వ్యవహారంలో ట్రంప్ సర్కారు జోక్యాన్ని కొనసాగించాలా వద్దా అన్నది నిర్ణయించడంలో ఈ భేటీ కీలకం కానుందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో స్పష్టంచేశారు. ఒకవైపు శాంతి చర్చలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ మరోవైపు రష్యా- ఉక్రెయిన్‌లు మాత్రం దాడులను చేసుకుంటూనే ఉన్నాయి. ఈస్టర్ సందర్భంగా తాత్కాలిక కాల్పుల విరమణ పాటిస్తామని ప్రకటించిన రష్యా, దానిని అమలు చేయలేదు. తాజాగా ఉక్రెయిన్‌లోని ఒడెసా, జపోరిజియా నగరాలపై డ్రోన్లు, గ్లైడ్ బాంబులతో విరుచుకుపడింది. ఇందులో ఒక వృద్ధురాలు ప్రాణాలు కోల్పోగా.. నలుగురు చిన్నారులు సహా 27 మంది గాయపడ్డారు.

యుద్ధం ముగించేందుకు జరిపే శాంతి చర్చలు తక్షణ ఫలితాలను ఇచ్చే అవకాశం లేదని రష్యా అధ్యక్ష భవనం 'క్రెమ్లిన్' అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ ప్రకటించారు. పౌర వసతులపై దాడులను ఆపాలన్న జెలెన్‌స్కీ ప్రతిపాదనపై చర్చలకు ప్రణాళికేదీ తమ వద్ద లేదన్నారు.

**వారంలో యుద్ధం ఆగిపోతుంది: ట్రంప్**

మరోవైపు ఉక్రెయిన్, రష్యాల మధ్య ఈ వారంలో శాంతి ఒప్పందం కుదిరి, యుద్ధం ఆగే అవకాశాలున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఈ మేరకు తన సామాజిక మాధ్యమం 'ట్రూత్'లో పోస్టు చేశారు. ఈ రెండు దేశాలు తమతో కలిసి భారీగా వ్యాపారం చేయబోతున్నాయన్నారు. శాంతి ఒప్పందంపై చర్చించడానికి ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్కాఫ్ ఈ వారం రష్యాలో పర్యటించనున్నారు.




## మే 22 నుంచి తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

హైదరాబాద్: ఇంటర్ ఫలితాలు ప్రకటించిన తెలంగాణ ఇంటర్ బోర్డు. తాజాగా ఇంటర్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షలకు షెడ్యూల్ విడుదల చేసింది. మే 22 నుంచి 29వ తేదీ వరకు ఉదయం, మధ్యాహ్నం వేళల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ప్రథమ ఇంటర్, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు ద్వితీయ ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఒకేషనల్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు సైతం ఇదే టైం టేబుల్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. అలాగే, జూన్ 3 నుంచి 6వ తేదీ వరకు రెండు సెషన్లలో ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయన్నారు.
జూన్ 9న ప్రథమ ఇంటర్, 10న ద్వితీయ ఇంటర్ విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయి. సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించేందుకు ఏప్రిల్ 30 తుది గడువు అని పేర్కొన్నారు. మే 12 నుంచి ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు
మరోవైపు, ఏపీలో మే 12 నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించబోతున్నట్లు ఏపీ ఇంటర్ బోర్డు ఇటీవల ప్రకటించింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మే 12 నుంచి మే 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రాక్టికల్ పరీక్షలు మే 28 నుంచి జూన్ 1 వరకు జరగనున్నాయి. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష జూన్ 4న, పర్యావరణ విద్య జూన్ 6న నిర్వహించనున్నట్లు అధికారులు ఇది వరకే తెలిపారు.

# దేశవ్యాప్తంగా కుల గణన చేయాలి... కేంద్ర మంత్రి రామ్ నాథ్ అథేవాలకు విజ్ఞప్తి

- దేశవ్యాప్తంగా ఓబీసీలు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో వెనుకబడ్డారు
- 2018లో పార్లమెంట్ లో అప్పటి మంత్రి రాజ్ నాథ్ సింగ్ హామీ ఇచ్చారు
- దేశవ్యాప్త కుల గణన చేయాలని విజ్ఞప్తి చేస్తూ 2 నెలలుగా దేశ రాజధానిలో దీక్షలు చేసాం
- తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు 42% ప్రభుత్వం ఇచ్చే విషయం కేంద్ర మంత్రి దృష్టికి
- కేంద్ర ప్రభుత్వం బీసీ గణన కోసం సానుకూలంగా ఉందని హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశవ్యాప్తంగా కులగనున్న చేపట్టాలని కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ మంత్రి రామ్ నాథ్ ఆతవలేతో జక్కని సంజయ్ బేచ్ అయ్యారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని విజ్ఞప్తి చేశారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు, గత రెండు నెలలుగా బీసీల డిమాండ్ల సాధన కోసం ఢిల్లీలో పోరాడుతున్న జక్కని సంజయ్ బృందం బుధవారం కేంద్ర సామాజిక న్యాయ సాధికారత శాఖ మంత్రి రామ్ దాస్ అతవాలే నివాసంలో భేటీ అయ్యి దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని, తెలంగాణ బీసీ బిల్లను అమలులోకి తీసుకురావాలని దాని కోసం 9వ షెడ్యూల్లో చేర్చాలని అంశాల కోసం సుదీర్ఘంగా చర్చించి ఈ దిశగా ప్రయత్నం చేయాలని కోరారు, సానుకూలం గా స్పందించిన మంత్రి వర్యులు ప్రధానమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జక్కని సంజయ్ వినతి పత్రం ద్వారా మంత్రికి దేశ వ్యాప్త కుల గణన కోసం బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా పోరాటం చేస్తున్నామని అన్ని రాజకీయ పార్టీల నేతలను కలిసి ఈ అంశంపై చర్చలు జరిపామని అన్ని పక్షాల సానుకూలం గా ఉన్నాయని తెలిపారు, దేశ వ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్న న్యాయమైన డిమాండ్ కుల గణన చేయాలని కోరారు. ఈ అంశంపై 2018లో మంత్రివర్యులు రాజ్ నాథ్ సింగ్ పార్లమెంట్‌లో హామీ ఇచ్చారని గుర్తు చేశారు, ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు, బీసీ ఆజాది నేత బత్తుల సిద్దేశ్వర పటేల్ గత 22 రోజులుగా ఢిల్లీలో ఆమరణ నిరహార దీక్ష చేసి అనారోగ్యం పాలయ్యారని, జంతర్ మంతర్ వద్ద గత 5 సంవత్సరాలుగా అనేక ధర్నాలు చేస్తున్నామని కానీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని అన్నారు, జనాభా ప్రాతిపదికన బీసీలకు హక్కులను రాజ్యాంగబద్ధంగా అందించేం దుకు కుల గణన కావాలని ఈ దేశం గణతంత్ర దేశంగా పిలువబడుతున్న దేశంలో నేటికి ఆర్థికంగా, సామాజి కంగా,రాజకీయంగాఅమతారాలు తొలగలేదని దేశంలోని అత్యధిక జనాభా గలిగిన ఓబీసీ వర్గాలు విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, సామాజిక రంగాలలో అత్యంత వెనుకబడి ఉన్నారని వారిని అభివృద్ధి చేసినప్పుడే ఈ దేశం అభివృద్ధి చెందుతుందని గణతంత్ర దేశంగా పరివిడులుతుందని పేర్కొన్నారు, ఓబీసీల అభివృద్ధి కావాలంటే కులాల వారిగా లెక్కలు అవసరమని లెక్కలు లేకపోవడం వల్ల హక్కులు లేవని కుల గణన చేయాలని కోరారు. గత ప్రభుత్వాలు ఈ అంశాన్ని దాటవేస్తూ వచ్చారని 2018లో పార్లమెంట్లో రాజ్ నాథ్ సింగ్ తమ ప్రభుత్వం కుల గణన చేస్తుందని హామీ ఇచ్చారని గుర్తు చేశారు, 1881 నుంచి 1931 వరకు జరిగిన కుల గణన దేశానికి స్వాతంత్రం వచ్చిన నుంచి నేటి వరకు నిర్లక్ష్యంగా ఉన్నారని కానీ ప్రస్తుత పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని ప్రధానమైన డిమాండ్‌గా ఉందని దీనికోసం ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు, ఎన్డీఏ కూటమిలోని అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతున్నాయని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నదని ప్రభుత్వంకుల గణన చేపట్టేందుకు చొరవ తీసుకోవాలని కోరారు.
తెలంగాణ రాష్ట్రంలో కుల గణన జరిగిందని, రిజర్వేషన్లు 42 శాతానికి



పెంచుతూ అసెంబ్లి తీర్మానం చేసిందని ఆ బిల్ గవర్నర్ వద్ద ఉందని ఆ బిల్‌ను అమలులోకి తీసుకురావాలని పార్లమెంట్లో చట్టం చేసి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని దాని కోసం కృషి చేయాలని కోరారు,. ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోనుటకు చొరవ తీసుకో వాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి దేశవ్యాప్త కుల గణన కోసం ప్రభుత్వం యోచిస్తుందని, ప్రధానమంత్రితో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని అన్నారు. జక్కని సంజయ్‌తో పాటు జాతీయ ఓబీసీ నాయకులు సంజయ్, సిమా మాతుర్, నిమిష్ గుప్త మరియు తెలంగాణ రాష్ట్ర నాయకులు చాపర్తి కుమార్, ఉరగొండ శివ, మాద అరుణ్ తదితరులు ఉన్నారు.

## ఉగ్రవాద దాడి హేయమైన చర్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాద దాడి హేయమైన చర్య అని మాజీ మంత్రి మర్రి శేఖర్ రెడ్డి అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తీవ్రంగా ఖండించదగినది. అమాయకుల ప్రాణాలను కోల్పోయిన ఈ ఘటనలో, నిందితులను వదిలిపెట్టకూడదు. ఈ సంక్షోభ సమయంలో దేశం మొత్తం ఐక్యంగా నిలబడాలి. పాకిస్తాన్లోని వారితో పాటు, పీఓకేలో ఉన్న నిర్వాహకులు కూడా ఈ రోజు మీడియా నివేదికల ప్రకారం పాత్ర పోషించారు. కాశ్మీర్ సాధారణ స్థితికి చేరుకుంటోంది మరియు మనకు వ్యతిరేక శక్తులు దీనిని భంగపరచడానికి కుట్ర పన్నాయనీ అన్నారు. సరిహద్దు వెంబడి నేరాలకు పాల్పడటానికి ఉగ్రవాదులను పెంచి, ఆశ్రయం కల్పించడానికి పీఓకే తయారు చేయబడింది. పీఓకే మనదనీ అన్నారు. నా దివంగత తండ్రి డాక్టర్ చెన్నారెడ్డి 1990లో ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్నారు, ఆ సమయంలో జమ్మూ అండ్ కేలో ఉగ్రవాదం వికృతంగా తల ఎత్తడం ప్రారంభించింది. జమ్మూ &కేలో ఉగ్రవాదాన్ని అరికట్టడానికి భారతదేశం పీఓకేను తిరిగి పొందాలని ఆయన దృఢంగా భావించారు. పాకిస్తాన్ దివాలా తీసిన పాలనలో అక్కడి మన కాశ్మీరీ సోదరులను దుఃఖం నుండి విముక్తి చేస్తుంది..ఈ దాడికి భారతదేశం స్పందించాలని ప్రపంచవ్యాప్తంగా అంచనాలు ఉన్నాయి. చివరికి సమయం ఆసన్నమైంది. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేయాలనీ కోరారు.

## మంద కృష్ణమాదిగకు రాజ్యసభ సీటు?

ఊహాగానాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం చంద్రబాబు కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర పరిపాలన వ్యవహారాలు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును షాతో పంచుకున్నట్లు తెలిసింది. వైకాపా మాజీ నేత విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి జరగనున్న ఎన్నికపైనా చర్చించినట్లు సమాచారం. ఈ స్థానాన్ని భాజపాకు వదిలిపెడుతున్నట్లు ప్రచారం జరుగుతున్నా, ఆ విషయాన్ని తెదేపా నాయకులు ధ్రువీకరించలేదు. అయితే, చంద్రబాబు కంటే ముందు అమిత్ షాను కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగలు కలిశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చినందున ఆయన్ను కలిసి ధన్యవాదాలు తెలిపినట్లు కృష్ణమాదిగ ఆ తర్వాత విలేకర్లకు చెప్పారు. అనంతరం ఆయన దిల్లీలో ముఖ్యమంత్రి అధికార నివాసం జన్ పథ్ కు వచ్చి చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పుడు జరగబోయే రాజ్యసభ స్థానం ఎన్నికకు భాజపా నాయకత్వం తమిళనాడు భాజపా మాజీ అధ్యక్షుడు అన్నామలై, మంద కృష్ణమాదిగ పేర్లను ప్రతిపాదిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఈ విషయాన్ని అటు తెదేపా, ఇటు భాజపా నాయకులు ధ్రువీకరించలేదు.




## ఉగ్ర దాడుల మృతులకు బీసీ కమిషన్ సంతాపం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కశ్మీర్ లో నిన్న తీవ్రవాదులు జరిపిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలుపుతూ బీసీ కమిషన్ కార్యాలయంలో సంతాప సభ జరిగింది. ఈ సంతాప కార్యక్రమం లో బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, డిప్యూటి డైరెక్టర్ యు. శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ జి. సతీష్ మరియు ఇతర సిబ్బంది పాల్గొని, హత్యకు గురైన వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తి వెలిగించి, 2 నిమిషాల మౌనం పాటించి, క్రింది తీర్మానాన్ని ఆమోదించింది. నిన్న కశ్మీర్లోని పహల్‌గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడిచేసి, సుమారు 28 మంది పర్యాటకులను అమానుషంగా హత్య చేయడాన్ని తెలంగాణ బీసీ కమిషన్ తీవ్రంగా ఖండిస్తుంది. తమ భార్యాబిడ్డల ముందే వారిని తుపాకి గుండ్లకి గురిచేయడం, ఆయా కుటుంబాలుఅనుభవించిన మానసిక్షోభ హృదయవిదారకమైంది. యావత్ మానవాళి తీవ్రంగా ఖండిరచి, ఈ అమానుష నరమేధంను అడ్డుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కమిషన్ కోరుకుంటుంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి ప్రసాదించాలని భగవంతుని కోరుతూ ఇంతటి తీవ్రమైన నష్టాన్ని తట్టుకునే శక్తిని ఆయా కుటుంబాలకు భగవంతుడుప్రసాదించాలనికోరుకుంటున్నాం.ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధితుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని, వారి పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేస్తుంది.

# ప్రజాస్వామ్య వ్యవస్థ క్షీణిస్తుంది

**- డా. పి.వి. రమేష్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ క్రమంగా క్షీణిస్తుందని ఎన్నికల సంస్కరణలతో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డా.పి.వి. రమేష్ విజ్ఞప్తి చేశారు.ఈ నెల 23వ తేదీన విజయవాడ లోని ప్రెస్ క్లబ్‌లో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఎన్నికల సంస్కరణలపై మీడియాతో ముఖాముఖి కార్యక్రమా నికి ప్రధాన వక్తగా డా. పి. వి. రమేష్ పాల్గొని ప్రసంగించారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి సమన్వయ కర్తగా వ్యవహరించారు. డా.పి.వి. రమేష్ ప్రసంగిస్తూ ప్రపంచంలో 200దేశాలు ఉండగా అందులో 151 దేశాలు ప్రజాస్వామ్య దేశాలుగా కొనసాగుతున్నయని అయినా ఈ దేశాలలోని 75శాతంమంది ప్రజలుప్రజాస్వామ్యంలో భాగస్వామ్యులు కాలేకపోతున్నార న్నారు. భారత రాజకీయాలలో కుల, మత ప్రాంతీయ తత్వాలు ధనం, మద్యం లాంటి ప్రలోభాలు ఎక్కువ కావడం వలన ఎన్నికలు సక్రమంగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగడం లేదన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో బాధ్యత రహితంగా ఉచితాలను ప్రకటిస్తున్నాయని ఆయా రాష్ట్రా ప్రభుత్వాల ఆర్థిక స్థితిగతులను, బడ్జెట్‌లను పరిగణనలోకి తీసుకోకుండా అత్యధిక ఉచితాలతో ఓటర్లను ప్రలోభాలు పెట్టి గెలుస్తున్నార ని తెలిపారు. ప్రధాన రాజకీయ పార్టీలు ధనవంతుల మధ్య పోటీ పెట్టి అత్యధికంగా డబ్బులు ఇస్తున్న వారికే చట్టసభలలో టిక్కెట్లు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధన, కుల, అంగ బలాలతో పాటు నేర చరిత గల వారికే సీట్లు కేటాయిస్తూ ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తున్నారన్నారు. ఎన్నికలలో వచ్చిన ఓటర్లలో కేవలం 33 శాతం లోపు ఓటర్లతో అధికారం కైవసం చేసుకుంటున్న ప్రస్తుత పరిస్థితులను అధిగమించడానికి దామాషా ప్రాతినిధ్య ఎన్నికల పద్ధతి అవసరమన్నారు. ఎన్నికల కమిషనర్ల ఎంపికలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తిని తొలగించి కేంద్ర హెూం మంత్రిని పెట్టడం భావ్యం కాదన్నారు. దీనితో అధికార పార్టీ ఎంపిక చేసిన వారే ఎన్నికల కమిషనర్లగా నియమిస్తారని తద్వారా భారత ఎన్నికల సంఘం స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోతుందన్నారు. ప్రభుత్వ యంత్రంగానికి అధికార పార్టీకి మధ్య ఉన్న విభజన రేఖ తొలగిపోతుందని, అధికార పార్టీకి ప్రభుత్వ యంత్రాంగం దాసోహమౌతుం దని, ఇలాంటి పరిస్థితులలో ఎన్నికల యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా అధికార పార్టీకి తోడ్పడుతుందన్నారు. ఇలాంటి పరిస్థితులలో ఎన్నికలకు 3 నెలల ముందే రాష్ట్రపతి పాలన విధించి ,ఎన్నికల కమిషన్ పర్య వేక్షణలో అధికార పార్టీల ప్రమేయం లేకుండా ఎన్నికలు స్వేచ్ఛగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీలలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉండటం లేదని రాజకీయాలలో ప్రజల భాగస్వామ్యం పెరగాలన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ దక్షిణాది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో ఎన్నికలలో ధన ప్రభావం గణనీయంగా పెరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 4 కోట్ల పైగా ఓటర్ల ఉన్నా కేవలం 500 కుటుంబాలు మాత్రమే చట్టసభలకు పోటీ పడుతున్నాయ న్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలలో లక్ష కోట్లకు పైగా ఎన్నికల వ్యయం జరిగిందని, ఎన్నికైన వారిలో 46 శాతం మందిపై క్రిమినల్ నేరాలు




ఉన్నాయన్నారు. 1971లో ఉన్న లోక్‌సభ స్థానాలు 543ను శాశ్వతంగా యధాతథ స్థితిలో ఉంచాలని 2026 తర్వాత అమలు జరప తలపెట్టిన డిలిమిటేషన్ కేవలం జనాభా ప్రా తిపదిక పై నిర్వహిస్తే దక్షిణాది రాష్ట్రాలు 30కీ పైగా లోక్‌సభ స్థానాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ఫెడరల్ వ్యవస్థను దెబ్బతీస్తుందని, ఎన్నికలలో రాష్ట్రాల సమస్యలు చర్చకు రావని ,కేంద్రీకృత ధోరణి పెరుగుతుందన్నారు. ఎన్నికలలో ఓటర్లు తమ ఓటును 5 సంవత్సరాలు పాలించే అభ్యర్థికి 5000 రూపాయలకు అమ్ముకుంటే ప్రతిరోజు కేవలం 3రూ లే వస్తాయని అన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్‌లో చట్టసభలలో బడా పెట్టుబడు దారులు,మద్యంమాఫియా,బడా కాంట్రాక్టర్లు, భూ కబ్జాదారులు పోటీపడి గెలుస్తున్నారని తద్వారా ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలలో ఎన్నికల పట్ల అవగాహన పెంచడానికి, ఎన్నికలలో కులము, మధ్యము, ధన, మత ప్రభావాలు లేకుండా చేయటానికి ,ప్రజలను చైతన్యవంతులను చేసే కృషిని జన చైతన్య వేదిక అన్ని జిల్లాలలో సదస్సులు, చర్చ గోస్టులు ద్వారా నిర్వహిస్తామని తెలిపారు.

## తెదేపా నేత వీరయ్య చౌదరి హత్యలో వైకాపా నేత హస్తం?

### వెలుగులోకి వచ్చిన ఘటనలో రాజకీయ కోణం



ఒంగోలు: తెదేపా నేత, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య ఘటనలో రాజకీయ కోణం వెలుగులోకి వచ్చింది. నాగులుప్పల పాడు మండల వైకాపా నేత పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఆ నేత పరారీలో ఉన్నాడు. అతడు వైకాపా హయాంలో రేషన్ బియ్యం వ్యాపారం చేశాడు. కూటమి ప్రభుత్వం వచ్చాకా అదే దందా కొనసాగించాడు. ఆయన వ్యాపారానికి వీరయ్య చౌదరి అడ్డుకట్ట వేశారు. దీంతో తెదేపాలోకి వచ్చేందుకు యత్నించాడు. అతడు రాకుండా వీరయ్య చౌదరి అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలోనే దాడి జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. మరోవైపు ఈ కేసులో నిందితుల కోసం 12 బృందాలతో పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నారు.

**హత్య ఎలా జరిగిందంటే :** నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలుకు చెందిన ముప్పవరపు వీరయ్య చౌదరికి మద్యం సిండికేట్ వ్యాపారిగా పేరుంది. స్థిరాస్తి వ్యాపారం చేసే ఈయన బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధికార ప్రతినిధిగా గత ఎన్నికల్లో పనిచేశారు. ఒంగోలు రెవెన్యూ కాలనీలోని ఓ భవనం రెండో అంతస్తులో ఇంటిని అద్దెకు తీసుకుని వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. వ్యక్తిగత పని నిమిత్తం హైదరాబాద్కు వెళ్లిన ఆయన మంగళవారం ఒంగోలులోని తన కార్యాలయానికి తిరిగొచ్చారు. సాయంత్రం 7.35 గంటల సమయంలో రెండు ద్విచక్రవాహనాలపై ముఖాలకు రుమాళ్లు కట్టుకొని నలుగురు వ్యక్తులు అక్కడికి వచ్చారు. వస్తూనే వీరయ్య చౌదరిపై కత్తులతో విచక్షణారహితంగా దాడి చేశారు.
ఛాతీ, గొంతు, పొట్టపై పదిహేనుసార్లు కత్తితో పొడిచి పారిపోయారు. ఆ సమయంలో వీరయ్య వెంట ఆఫీస్ బాయ్ మాత్రమే ఉన్నారు. అతని కేకలు విని పక్కన భవనంలో నుంచి ఓ యువకుడు బయటికి రాగా.. నిందితులు కత్తితో బెదిరించి పరారయ్యారు. దాడిలో తీవ్రంగా గాయపడిన వీరయ్య చౌదరిని తొలుత కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మరో ఆసుపత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే మృతి చెందినట్లు అక్కడి వైద్యులు ధ్రువీకరించారు.




## ఉచితంగా నైపుణ్యాభివృద్ధిలో సీడాప్ శిక్షణ

- చర్మకారులకు అత్యాధునిక సాంకేతికలో శిక్షణతోపాటు ఉపాధి కల్పన
- ఎస్సీ యువతకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్న సీడాప్, లిడ్ క్యాప్ సంస్థలు - గుణపాటి దీపక్ రెడ్డి, ఛైర్మన్, సీడాప్, పిల్లి మాణిక్యాలరావు, ఛైర్మన్ లిడ్ క్యాప్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చర్మకారులకు అత్యాధునికి సాంకేతిక పరిజ్ఞానంలో ఉచితంగా శిక్షణ అందించి ఉద్యోగాల కల్పన కోసం సీడాప్ మరియు లిడ్ క్యాప్‌ల మధ్య ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన మరియు వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ ఛైర్మన్ దీపక్ రెడ్డి, తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో గల సీడాప్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఛైర్మన్ దీపక్ రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన యువతను పరిశ్రమలకు అందించేలా సీడాప్ అనేక సంస్థలతో అవగాహనా ఒప్పందం చేసుకుందన్నారు. టెలికామ్, హెల్త్, ఎలక్ట్రానిక్స్ లాంటి ప్రముఖ సెక్టార్లలో ఉద్యోగావ కాశాలు కల్పిస్తామని, 2,700 జాబ్ రోల్స్ ఉన్నాయన్నారు. 20,000 మందికి సీడాప్ సమాచారాన్ని అందించిందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. ఎస్సీ నిరుద్యోగ యువతకు, మహిళలకు నైపుణ్యాభివృద్ధిలో ఉచితంగా శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. అందులో భాగంగానే లిడ్ క్యాప్ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధిలో ఉచితంగా శిక్షణ అందిస్తామన్నారు. శిక్షణలో వారికి ఉచితంగా భోజన, వసతి తదితరమైనవి కల్పిస్తామని, అనంతరం వారికి అవసరమైన ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తామన్నారు. 46 ఏజెన్సీలతో ఒప్పందం చేసుకున్నామని, 92 సెంటర్స్‌లో శిక్షణ అందిస్తామన్నారు. దీనికి సంబంధించిన వివరాలు సీడాప్ వెబ్‌సైట్‌లో పెట్టామన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే శిక్షణా కార్యక్రమాలను సీడాప్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా మానటరింగ్ చేస్తామన్నారు. అంతర్జాతీయంగా వాడే లెదర్ కూడా ఆంధ్రప్రదేశ్ నుంచి ఎగుమతి అవుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌ల ఆకాంక్షల మేరకు ఆంధ్రప్రదేశ్ స్కిల్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా తయారు కానుందన్నారు.
లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మానిక్యరావు మాట్లాడుతూ చర్మకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. తోలు సంబంధిత పరిశ్రమ విభాగంలో ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందించి వారి జీవనోపాధి మెరుగుపరచేందుకు ఈప్రాజెక్టుచేపట్టామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌ల ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లుతున్నామన్నారు. ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కోసం 'సీడాప్'తో ఒప్పందం చేసుకున్నామని, ఇందుకు కోటి రూపాయల నిధులను సీడాప్‌కు కేటాయించామన్నారు. చెప్పులు, బెల్టులు, షూలు అధునాతన, యంత్రాలతో తయారు చేసేలా యువతకు ఉచిత శిక్షణ అందిస్తామన్నారు. చర్మకారులకు ఉపాధి పెరిగేలా జీవో నెంబర్ 70ని ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఈ జీవో ద్వారా లెదర్ వస్తువులు ఉపయోగించే పోలీస్ శాఖలో వాడే బెల్టులు, షూలు, ఆర్టీసీ కండక్టర్లు వారే లెదర్ బ్యాగులు, వంటివాటిని వాడే అన్ని ప్రభుత్వ శాఖలు వారికి అవసరమైన అన్ని లెదర్ వస్తువులను లిడ్ క్యాప్ వద్దనే కొనుగోలు చేయాలన్నారు. జీవో ఇచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.
ఎస్సీ యువతీ, యువకులు ఉచిత శిక్షణను సద్వి నియోగం చేసుకోవాల న్నారు. సీడాప్ వెబ్‌సైట్ ద్వారా నిరుద్యోగులు వారి పేరు నమోదు చేసుకోవచ్చున్నారు. అభ్యర్థులకు ఉచిత శిక్షణ, వసతి సహా ప్రయాణ చార్జీలూ చెల్లిస్తామన్నారు. అభ్యర్థులకు ఒక్కొక్కరికీ 32 వేలు చొప్పున రూపాయలు ఖర్చు చేసి ఉచిత శిక్షణ అందిస్తామన్నారు. గిద్దలూరు, జి కొండూరులలో తోళ్ల ఆధారిత తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ తోలు పరిశ్రమ ఉత్పత్తుల్లో మొదటి స్థానంలో ఉండేదని కాని గత ప్రభుత్వం నిర్వాకం వల్ల తమిళనాడు మొదటి స్థానంలోకి వెళ్లిందన్నారు.

## ఉగ్రవాద చర్యలు సమాజంపై మాయని మచ్చ

### ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి: ఉగ్రవాద చర్యలు సమాజంపై మాయని మచ్చ అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఉగ్రవాదం, హింస ద్వారా లక్ష్యాలేమీ సాధించలేరని చరిత్ర చెప్తోందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సీఎం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ఈ దారుణమైన చర్యకు బాధ్యులైన వారిపై కఠినంగా వ్యవహరించాల న్నారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన తెలుగువారు చంద్రమౌళి, మధుసూదన్కు సీఎం సంతాపం ప్రకటించారు. వారి కుటుంబాలకు జరిగిన నష్టాన్ని భరించే శక్తి పొందాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొంటూ చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## చేనేత, జౌళి శాఖ (పరిశ్రమలు, వాణిజ్యం) ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఆర్.పి. సిసోడియా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీనియర్ ఐఏఎస్ అధికారి ఆర్.పి. సిసోడియా రాష్ట్ర సచివాలయంలో చేనేత, జౌళి శాఖ (పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విశాల దృష్టి,పరిపూర్ణ పరిపాలనా అనుభవంతో సిసోడియా నేతృత్వంలో శాఖ అభివృద్ధి దిశగా నడిచే అవకాశం ఉందని నేత కార్మికులు ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన బాధ్యతలు చేపట్టే ముందు సిసోడియా ఛాంబర్‌లో సంప్రదాయ పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి శాఖకు సంబంధించిన ప్రాధాన్య విషయాలు, అమలులో ఉన్న పథకాలు, భవిష్యత్తు కార్యాచరణల పై సిసోడియాకు సమగ్ర వివరాలు అందించారు. చర్చల సందర్భంగా చేతివృత్తుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల ఆధునికీకరణ, జాతీయ-అంతర్జాతీయ విపణుల్లో చేనేత వస్త్రాలకు ప్రాధాన్యం కల్పించడం వంటి కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి సీఈఓ వీఆర్ విజయరాఘవ నాయక్, చేనేత, జౌళి శాఖ అదనపు డైరెక్టర్లు మురళీకృష్ణ, శ్రీకాంత్ ప్రభాకర్, సంయుక్త డైరెక్టర్లు కన్న బాబు, రాజారావు, ఆప్కో జనరల్ మేనేజర్ నాగేశ్వరరావు, అకౌంట్స్ ఆఫీసర్ పార్వతి పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా నేతృత్వంలో చేనేత జౌళి శాఖ మరింత చురుకుగా ప్రభుత్వ లక్ష్యాల సాధనకు సన్నద్ధమైంది.





# ఉగ్రవాదంపై ఆగ్రహం

## కన్నీళ్ల పర్యంతమై విలపించిన కశ్మీరం
## సైనిక దుస్తులలో వచ్చి పర్యాటకులపై కాల్పులు
## పహిల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది మృతి

**మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో, దక్షిణ కాశ్మీర్లోని పహల్గాం వద్ద ఉగ్రవాదులు నరమేధం సృష్టించారు. ఈ ఉగ్రదాడిలో 26 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అప్రమత్తమైన భద్రతా దళాలు ఇద్దరు ముష్కరులను మట్టుపెట్టాయి. మిగతా ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా గాలిస్తున్నాయి. జమ్మూ కశ్మీర్లోని పహల్గాంలో సాయుధ మూక పాల్పడిన అనాగరిక చర్యను ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ దీనిని హేయమైన చర్యగా అభివర్ణించారు. అమాయకులైన పౌరులపై దాడులు ఆమోదయోగ్యం కాదన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దంపతులు ఈ ఘటనపై స్పందిస్తూ.. పహల్గామ్లో జరిగిన విధ్వంసకర ఉగ్రవాద దాడి బాధితులకు సంతాపం తెలియజేశారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

### రంగంలోకి దోవల్



పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది..? ముష్కరులకు ధీటైన జవాబు ఇచ్చేదెలా..? అసలు కాశ్మీర్ నుంచి వారిని ఏరివేయడం సాధ్యమేనా..? ఇలాంటి ప్రశ్నల మధ్య కార్యసాధకుడిగా మనకు కనిపిస్తున్న ఏకైక వ్యక్తి, శక్తి అజిత్ దోవల్. అవును, దాడి జరిగిన సమయంలో సౌదీ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ, నేరుగా ఢిల్లీకి తిరిగి వచ్చి అజిత్ దోవల్ తోనే భేటీ అయ్యారు. ఈ భేటీలో విదేశాంగ మంత్రి జై శంకర్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కూడా పాల్గొన్నారు. అంతగా మోదీ నమ్మకం చూరగొన్న అజిత్ దోవల్ ఈ సమస్యకు పరిష్కారం చూపగలరా..? ప్రస్తుతం జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్ మన దేశానికి సేవలందిస్తున్నారు. భద్రతా పరమైన ఇబ్బందులు తలెత్తినా, విదేశా లతో శత్రుత్వం మొదలైనా, యుద్ధ మేఘాలు కమ్ముకున్నా.. వెంటనే అజిత్ దోవల్ రంగంలోకి దిగుతారు. సామ, దాన, భేద, దండోపాయాలు ఉపయోగించి భారత్ కి మేలు చేస్తారు. అందుకే భారత్ కి అంత స్పెషల్ గా మారారు. అందుకే ప్రధాని మోదీ.. భారత్ కి వచ్చీ రాగానే అజిత్ దోవల్ తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. 1999లో జరిగిన విమాన హైజాకింగ్ విషయంలో కూడా అజిత్ దోవల్ దౌత్య నైపుణ్యాలతో ప్రయాణికుల్ని కాపాడారు. కాందహార్ హైజాకింగ్ లో ప్రాణ నష్టం జరగకుండా నివారించారు. 2014లో ఇరాక్ లోని తిక్రిత్ లో చిక్కుకున్న 46 మంది భారతీయ నర్సులను తరలించడంలో దోవల్ చురుకైన పాత్ర పోషించారు. మయన్మార్ లో ఉగ్రదాడులు, మణిపూర్ దాడుల విషయంలో కూడా ఆయన వ్యూహాలు విజయవంతం అయ్యాయి. 2016లో ఉరి దాడి తర్వాత జరిగిన సర్జికల్ స్ట్రైక్స్ ని పర్యవేక్షించింది కూడా అజిత్ దోవలే. భారతదేశ ఉగ్రవాద నిరోధక వ్యూహాన్ని సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా ఆయన పునర్నిర్వచించారు. 2019 బాలాకోట్ వైమానిక దాడి సందర్భంలో అభినందన్ వర్ధమాన్ అనే ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ పాకిస్తాన్ లో చిక్కుకునిపోగా.. దౌత్యపరమైన ఒత్తిడి తీసుకొచ్చి అతడిని విడిపిం చారు అజిత్ దోవల్. ఆయన సుదీర్ఘ కెరీర్ లో చాలా విజయాలను అందుకున్నారు. కొన్నిసార్లు కీలక ఆపరేషన్లు చేపట్టి శత్రుమూకను అంత మొందించేవారు. అవసరం లేదనుకుంటే, దౌత్యపరమైన చాక చక్యంతో భారత్ కు మేలు చేసేవారు.

జమ్ముకశ్మీర్, పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన నరమేధంలో ప్రాణాలు కోల్పోయిన 26 మంది వివరాలతో అధికారులు ఓ జాబితాలో తయారు చేశారు. మృతుల్లో ఐఏఎఫ్ కార్పోరల్, నేవీ, ఎక్సైజ్ అధికారితో పాటు కర్ణాటకకు చెందిన ఓ వ్యాపారవేత్త కూడా ఉన్నారు. అయితే మృతుల్లో ఎక్కువ మంది (ఆరుగురు) మహారాష్ట్రకు చెందిన పర్యాటకులు.

ఉగ్రదాడికి బలైన వారిలో గుజరాత్-3, కర్ణాటక-3, పశ్చిమ బెంగాల్-3 ఉన్నారు. ఆంధ్రప్రదేశ్, కేరళ, ఒడిశా, ఉత్తరప్రదేశ్, హరియాణా, ఉత్తరాఖండ్, అరుణాచల్ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్ నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. ఒక నేపాలీ వ్యక్తి కూడా ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించారు.

అంతేకాదు పాక్ ఉగ్రవాదులు జరిపిన దాడిలో పహల్గాంకు చెందిన ఓ స్థానికుడు కూడా ఉన్నారు. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం, ఉగ్రవాదులు పర్యటకులను ఒక్కదగ్గరకు చేర్చి, వారి వివరాలు అడిగారు. కల్మా చదవమని అడిగారు. తరువాత ముస్లింలు కాని పురుషులను ఒక్కొక్కొరిగా చంపుతూ పోయారు. ట్రెక్కింగ్ కోసం వచ్చిన ఓ బృందం వద్దకు ఆర్మీ డ్రెస్సుల్లో వచ్చిన ఉగ్రవాదులు.. ముందుగా వారి వివరాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత వారిపై కాల్పులు జరిపారు. విచక్షణరహితంగా కాల్పులు జరుపుతూ అక్కడి నుంచి అడవుల్లోకి పారిపోయారు. కాల్పులు తర్వాత అక్కడి పరిస్థితులు భయానకంగా ఉన్నాయని చెప్పాలి. గాయపడి చెల్లాచెదురుగా పడిపోయిన వ్యక్తులకు స్థానికులు సహాయం చేశారు.జమ్ము కశ్మీర్ ఉగ్రదాడిలో మృతుల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటికే 28 మంది మృతి చెందగా.. ఈ సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది

కాగా.. జమ్మూకశ్మీర్లో హైఅలర్ట్ కొనసాగుతోంది. పహల్గామ్ ఉగ్రదాడితో ఆర్మీ, జేకే పోలీసులు అప్రమత్తమయ్యారు. ఉగ్రవాదుల కోసం జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. చాపర్స్, డ్రోన్స్తో టెర్రరిస్టుల కోసం సెర్చ్ చేస్తున్నారు. ఘటనాస్థలికి మరో %చీ×ూ% టీమ్ కాసేపట్లో చేరుకోనుంది. ఇప్పటికే ఆ ప్రాంతాన్ని దిగ్బందం చేశారు. ఉగ్రవాదులకు ఆశ్రయమిచ్చిన వారిపై ఆరా తీస్తున్నారు. ఉగ్రదాడికి ఉపయోగించిన ఓ బైక్ను గుర్తించారు.

ఈ ఉగ్రదాడికి లష్కరే తొయిబా డిప్యూటీ కమాండర్ సైఫుల్లా కసూరి అలియాస్ ఖలీద్గా గుర్తించారు. ఇటీవల అతడు మాట్లాడిన వీడియోను సర్క్యులేట్ అవుతోంది. ఇటు ఉగ్రదాడిలో పాల్గొన్న టెర్రరిస్టు ఫొటో సైతం బయటకు వచ్చింది. జుబ్బా ధరించి, చేతిలో గన్ పట్టుకున్న ఫొటో వైరల్ అవుతోంది.

### ఐబీ అధికారి మనీష్ రంజన్



మృతుల్లో ఒకరు తెలంగాణకు చెందిన వ్యక్తిగా గుర్తించరు. హైదరాబాద్కు చెందిన మనీష్ రంజన్ అనే యువకుడు ఈ దాడిలో ప్రాణాలు కోల్పో యినట్లు అధికారులు వెల్లడించారు. ఆయన నగరంలో ఇంటెలిజెన్స్ బ్యూరో లో అధికారిగా పనిచేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ దాడి సమయంలో మనీష్ రంజన్ భార్య, ఇద్దరు పిల్లలు కూడా అతనితో ఉన్నారు. ఆయన భార్య ఈ దాడి నుంచి క్షేమంగా బయటపడగా.. వారి పిల్లలు మాత్రం ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం వారు అధికారుల అదుపులో ఉన్నారు, చికిత్సతో పాటు మానసిక స్థిరత కోసం సహాయం అందిస్తున్నారు. ఈ దారుణమైన ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'ఇటువంటి కిరాతక చర్యలు భారత ప్రజల ఐక్యతను, ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవు' అని ఆయన స్పష్టం చేశారు

### విశాఖ వాసి చంద్రమౌళి



విశాఖ వాసి చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయారు. ఈ నెల 18న మరో ఐదుగురితో కలిసి ఆయన కాశ్మీర్ పర్యటనకు వెళ్లారు. ఈ నెల 26న తిరిగి విశాఖకు రావాల్సిఉండగా.. ఉగ్రదాడిలో చంద్రమౌళి ప్రాణాలు కోల్పోవడంతో ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. మరోవైపు.. రెవెన్యూ అధికారులు చంద్రమౌళి ఇంటికి చేరుకుని వివరాలు సేకరించారు. ఇవాళ మధ్యాహ్నం పన్నెండున్నర గంటలకు చంద్రమౌళి మృతదేహం విశాఖకు చేరుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. పారిపోతున్నా వదలకుండా వెంటాడి కాల్చి చంపారు. చంద్రమౌళి మృతదేహాన్ని గుర్తించిన సహచర టూరిస్టు గుర్తించారు. సమాచారం అందుకున్న చంద్రమౌళి కుటుంబసభ్యులు.. పెహల్గాం బయల్దేరివెళ్లారు.వైజాగ్ లో రెండేళ్ల క్రితమే చంద్రమౌళి ఫ్లాట్ కొనుగోలు చేశాడని అపార్ట్ మెంట్ సెక్రటరీ తెలిపారు. టూర్ కు వెళ్లే ముందు కూడా మొక్కలకు నీళ్లు పోయాలని చెప్పాడని గుర్తుచేసుకున్నాడు. కానీ ఈలోగా ఇలా జరగడం బాధాకరమంటున్నారు.

### కావలికి చెందిన మధుసూదన్



జమ్మూ కాశ్మీర్ పర్యటనకు వెళ్లిన కావలి వాసి సోమిశెట్టి మధుసూదన్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయాడు. బెంగళూరులో స్థిరపడ్డ మధుసూదన్ కుటుంబ సభ్యులతో విహారయాత్రకు వెళ్ళగా ఈ ఘటన జరిగింది. ఐభశ్రీః సాఫ్ట్ వేర్ కంపెనీలో సీనియర్ ఆర్కిటెక్ గా విధులు నిర్వహిస్తున్నా మధుసూదన్. మధుసూదన్ ను కావలి అన్నాల వారి వీధిలో నివాసముండే సోమిశెట్టి తిరుపాలు, పద్మ దంపతుల కుమారుడిగా గుర్తించారు.మృతుడు మధుసూదన్ కు భార్య మీనాక్షి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇవాళ (ఏప్రిల్ 23) ప్రత్యేక విమానంలో మృతదేహాన్ని చెన్నైకి తరలించనున్నారు. అక్కడి నుంచి సాయంత్రానికి అతని పార్థివదేహాన్ని కావలికి తీసుకొస్తారు. తల్లిదండ్రులు హృద్రోగ రోగులు (హార్ట్ పేషెంట్స్) కావడంతో విషయం రహస్యంగా ఉంచారు బంధువులు. కావలికి చెందిన మధుసూదన్ బెంగళూరులో నివాసం ఉంటున్నాడు. పహల్గామ్ లో మధుసూదన్ను టెర్రరిస్టులు చంపేశారు.

### ముగ్గురు తెలుగు వాళ్లు మృతి

ఆహ్లాదకరమైన వాతావారణంలో రమణీయ ప్రకృతిని ఆస్వాదిస్తూ దేశ విదేశాల పర్యాటకులు ఆదమరిచి ఉన్న వేళ.. ఉగ్రమూకల తూటా గాయాలతో నెత్తురోడుతూ ఒక్కొక్కరుగా నేలకొరిగారు. ఫలితంగా పచ్చని మైదానం రక్తసిక్తమైంది. ఈ అమానవీయ చర్యకు ప్రపంచం మొత్తం నివ్వెరపోయింది. ఈ ఘటనలో తెలుగువారు బలైపోయారు! జమ్ము ఉగ్రదాడిలో హైదరాబాద్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ కూడా మృతి చెందాడు. మృతుడు ఐబీ అధికారి మనీష్ రంజన్గా గుర్తించారు. మృతుల్లో అనేక రాష్ట్రాల వారీతో పాటు ఇద్దరు విదేశీయులు కూడా ఉ న్నారు.

### ఉగ్రవాదులను వదిలిపెట్టం: అమిత్షా



కేంద్ర హోంమంత్రి అమిత్ షా మృతుల కుటుంబాలను పరామర్శించారు. వారికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇంత ఘాతుకానికి పాల్పడిన ఉగ్రవాదులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టం అని స్పష్టం చేశారు.

### పహల్గాం దాడిలో
## మరణించిన వారి జాబితా!



దిలీప్ దేసాలే - మహారాష్ట్ర, ముంబయి
హేమంత్ జోషి సుహాస్ - మహారాష్ట్ర, ముంబయి
అతుల్ శ్రీకాంత్ మోని - మహారాష్ట్ర, థానే
సంజయ్ లక్ష్మణ్ లేలే - మహారాష్ట్ర, థానే
సంతోష్ జగ్దాలే - మహారాష్ట్ర, పుణె
కస్తోబే గనోవోటే - మహారాష్ట్ర, పుణె
బిటన్ అధికారి - పశ్చిమ బెంగాల్, కోల్కతా
సమీర్ గుహ - పశ్చిమ బెంగాల్, కోల్కతా
మనీశ్ రంజన్ (ఎక్సైజ్ ఇన్స్పెక్టర్) - పశ్చిమ బెంగాల్, పురులియాలోని ఝల్దా
మధుసూదన్ సోమిశెట్టిరావు - కర్ణాటక, బెంగళూరు
భరత్ భూషణ్ - కర్ణాటక, బెంగళూరు
మంజునాథరావు - కర్ణాటక, శివమొగ్గ
యతీశ్ పర్మార్ - గుజరాత్, భావ్నగర్
సుమిత్ పర్మార్ (యతీశ్ కుమారుడు) - గుజరాత్, భావ్నగర్
సైలేష్ భాయ్ కలథియా - గుజరాత్, సూరత్
వినయ్ నర్వాల్ (నేవీ అధికారి) - హరియాణా, కర్నాల్
ఎన్. రామచంద్రన్ - కేరళ, కొచ్చి
దినేశ్ అగర్వాల్ - చండీగఢ్
సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా - జమ్మూకశ్మీర్, పహల్గామ్
నీరజ్ ఉద్వానీ - ఉత్తరాఖండ్
జేఎస్ చంద్రమౌళి - ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం
సుశీల్ నాథ్యాల్ - మధ్యప్రదేశ్, ఇండోర్
ప్రశాంత్ సతపతి - ఒడిశా, బాలేశ్వర్
టేజ్ హాల్యింగ్ (ఇండియన్ ఎయిర్ఫోర్స్ కార్పొరల్) - అరుణాచల్ప్రదేశ్, జిరో
శుభం ద్వివేదీ - ఉత్తరప్రదేశ్, కాన్పూర్
సుదీప్ సోయిపాని - నేపాల్, రూపందేహి

### వివిధ దేశాల ఖండనలు





జమ్మూకశ్మీర్లో పర్యటకులపై దాడి వార్త దిగ్భ్రాంతి కలిగించింది. ఇది అమానవీయ చర్య. బాధితులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాం. అన్నిరకాల ఉగ్రవాదాన్ని చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. **- చైనా రాయబారి జు ఫీహాంగ్**

భారత ప్రభుత్వానికి, ప్రజలకు, బాధితుల కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేస్తున్నాం. గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాం. ఉగ్రవాదంపై పోరాటంలో శ్రీలంక.. భారత్కు ఎప్పుడూ తోడుగా ఉంటుంది **- శ్రీలంక విదేశాంగ మంత్రిత్వ శాఖ**

పహల్గాంలో జరిగిన అనాగరిక ఉగ్రవాద దాడి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం. ఉగ్రవాదంపై పోరాటంలో ఇజ్రాయెల్ భారత్తో కలిసి పనిచేస్తుంది" **- ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహూ**

పహల్గాం ఘటనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఇటువంటి అమానవీయ చర్యలు బాధాకరం. బాధిత కుటుంబాలకు, భారత్కు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం **- ఇటలీ ప్రధాని జార్జియా మెలోని**

పహల్గాంలో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడి అమాయకుల ప్రాణాలను బలిగొంది. బాధితుల దృశ్యాలు కలిచివేస్తున్నాయి. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో మాల్దీవుల ప్రభుత్వం స్థిరంగా ఉంది. ఈ క్లిష్ట సమయంలో భారత్కు మద్దతుగా ఉంటాం. **- మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు**

భారతదేశంలో జరిగిన ఒక దారుణమైన ఉగ్రదాడిలో డజన్ల కొద్దీ పౌరులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. **- ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్**

జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని ఖండిస్తున్నాం. ఇందులో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఈయూ ఎప్పటికీ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటుంది. **- ఈయూ విదేశాంగ వ్యవహారాల ప్రతినిధి కాజా కల్లాస్**

జమ్మూలో జరిగిన క్రూరమైన దాడిని వ్యతిరేకిస్తున్నాం. అమాయక ప్రజల మరణం తీవ్రంగా కలిచివేసింది. ఈ కష్ట సమయంలో జర్మనీ భారత్ వెంట ఉంటుంది. బాధితుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. **- జర్మనీ విదేశాంగ కార్యాలయం**

ఈ నేరపూరిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా భద్రత, స్థిరత్వాన్ని దెబ్బతీసే లక్ష్యంతో జరిగే అన్నిరకాల ఉగ్రవాద చర్యలను ఖండిస్తున్నాం" **- యూఏఈ విదేశాంగ మంత్రిత్వ శాఖ**





# రో'హిట్' - టార్గెట్ ఫట్

## ముంబయి ఐదో విజయం - సన్ రైజర్స్ కు మళ్లీ నిరాశే





2025 ఐపీఎల్లో ముంబయి ఇండియన్స్ విజయ పరంపర కొనసాగుతోంది. బుధవారం సన్ రైజర్స్ తో జరిగిన మ్యాచ్లో ముంబయి 7 వికెట్ల తేడాతో నెగ్గింది. తాజాగా ఉప్పల్ వేదికగా సన్ రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్లో ముంబయి 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ ను 143/8కి కట్టడి చేసిన హార్దిక్ సేన.. అనంతరం 15.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి అలవోకగా లక్ష్యాన్ని ఛేదించింది. రోహిత్ శర్మ (70బీ 46 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సు) మరోసారి చెలరేగి వరుసగా రెండో అర్ధ శతకం బాదాడు. ఐపీఎల్లో రోహిత్ 9 ఏళ్ల తర్వాత వరుసగా రెండు హాఫ్ సెంచరీలు చేయడం విశేషం. సూర్యకుమార్ యాదవ్ (40లిబీ 19 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సు) దూకుడుగా ఆడాడు. రికెల్టన్ (11), విల్ జాక్స్ (22) పరుగులు చేశారు. సన్ రైజర్స్ బౌలర్ల లో జయదేవ్ ఉనద్కత్, జీషాన్ అన్సారీ, ఎషాన్ మలింగ తలో వికెట్ తీశారు. ముంబయికి ఇది వరుసగా నాలుగో విజయం కాగా.. ఓవరాల్గా ఐదోది. ఈ మ్యాచ్లో 26 బంతులు మిగిలుండగానే గెలిచిన ముంబయి నెట్రన్రేట్ను గణనీయంగా మెరుగుపర్చుకుని పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 143 పరుగులే చేసింది. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే హైదరాబాద్కు వరుస షాక్లు తగిలాయి. టాప్ ఆర్డర్ ఆటగాళ్ల లో ఒక్కరు కూడా రెండంకెల స్కోరు చేయలేదు. ట్రావిస్ హెడ్ నాలుగు బంతులు ఎదుర్కొని డకౌట్ కాగా.. అభిషేక్ శర్మ (8) పరుగులకే వెనుదిరిగాడు. ఇషాన్ కిషన్ (1), నితీశ్ కుమార్ రెడ్డి (2) కూడా ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. దీంతో 13 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన హైదరాబాద్ను హెన్రిచ్ క్లాసెన్ (71బీ 44 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్), అభినవ్ మనోహర్ (43బీ 37 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సు) ఆదుకున్నారు. ఈ జోడీ ఆరో వికెట్ కు 99 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. ముంబయి బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ (4/26), దీపక్ చాహర్ (2/12)వ విజృంభించారు. జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్య చెరో వికెట్ పడగొట్టారు.

స్వల్ప లక్ష్య ఛేదనలో ముంబయికి రెండో ఓవర్లోనే దెబ్బ తగిలింది. రికెల్టన్ (11) ఔటయ్యాడు. వన్ డౌన్ లో వచ్చిన విల్ జాక్స్ తో రోహిత్ శర్మ స్కోర్ బోర్డను పరులుగు పెట్టించాడు. జాక్స్ (22) ఔటైనా రోహిత్ జోరు తగ్గించలేదు. వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాదాడు. ఈ క్రమంలోనే రోహిత్ హాఫ్ సెంచరీ చేశాడు. సూర్యతో కలిసి రోహిత్ మ్యాచ్ ముగించాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. సన్ రైజర్స్ కు గొప్ప ఆరంభమేమీ లభించల్సేదు. హెడ్ (0) డకౌట్ అవ్వగా, అభిషేక్ శర్మ (8) నిరాశ పర్చాడు. వన్ డౌన్ లో ఇషాన్ కిషన్ (1), నితీశ్ రెడ్డి (2), అనికేత్ వర్మ (12) విఫలమయ్యారు. క్లాసెన్ (71 పరుగులు) సూపర్ హాఫ్ సెంచరీతో ఆదుకున్నాడు. చివర్లో అభినవ్ మనోహర్ (43) రాణించాడు. ముంబయి బౌలర్ల లో బౌల్ట్ 4 వికెట్లతో రాణించాడు. దీపక్ చాహర్ 2, బుమ్రా, హార్దిక్ తలో 1 వికెట్ దక్కింది.

# ఉగ్రవాదుల రచ్చ

## ఇక భారత్ - పాక్ మధ్య క్రికెట్ వద్దు..!





జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ లో ఉగ్రవాదులు దాడి చేసిన విషయం తెలిసిందే. దీంతో దేశ వ్యాప్తంగా ఉగ్రవాదులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలువురు మ-రణించిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నారు. ఉగ్రవాదుల దాడిలో 28 మంది మరణించిన విషయం విధితమే. పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో పాకిస్తాన్ పై భారత మాజీ క్రికెటర్ శ్రీవత్స్ గోస్వామి ఫైర్ అయ్యారు. అమాయకులను చంపడమే ఆదేశ జాతీయ క్రీడగా మారిపోయిందని మండిపడ్డారు. ఇక ఇండియా–పాకిస్తాన్ మధ్య ఎప్పటికీ క్రికెట్ మ్యాచ్ల ను నిర్వహించవద్దని కోరారు. కొద్ది నెలల క్రితం తాను పహల్గామ్ వెళ్లానని.. అక్కడ శాంతి నెలకొన్నట్టు కనిపించిందని గుర్తు చేసు కున్నారు. ఇటీవల జరిగిన ఛాంపియన్స్ ట్రోపీ కోసం పాకిస్తాన్ కు ఇండియా టీమ్ ని పంపించకపోవడాన్ని సమర్ధించాడు. ముఖ్యంగా పాకిస్తాన్ ఆతిథ్యమిచ్చిన ఛాంపియన్స్ ట్రోఫీకి టీమిండియాను అక్కడికీ పంపనందుకు కొందరూ ఏదేదో మాట్లాడారు. రాజకీయాల కంటే క్రీడలే ఎక్కువ అన్నారు. మరీ ఇప్పుడు జరిగింది ఏంటి..? అని ప్రశ్నించారు. భారతీయులను చంపడమే వాళ్లకు జాతీయ క్రీడ అయింది. వాళ్లు అలాగే ఆడితే మనం కూడా అదే భాషలో సమాధానం చెప్పాలి. అంతేకానీ బ్యాట్ లు, బంతులతో కాదు.. సంకల్పం, సహనంతో సమాధానం చెప్పాలి అన్నారు. "నాకు చాలా కోపంగా ఉందని.. ఎంతో బాధపడుతున్నాను. గత కొద్ది రోజుల కింద నేను పహల్గామ్ వెళ్లి స్థానికులతో మాట్లాడాను. వాళ్లలో మళ్లీ చిగురించిన ఆశను చూశాను. అక్కడ శాంతి తిరిగి వచ్చిందనిపించింది. కానీ ఇప్పుడు మళ్లీ రక్తపాతం పారింది. ఇది మనస్సును కుదిపేస్తుంది. మనవాళ్లు చనిపోతుంటే ఎన్నిసార్లు మౌనంగా, క్రీడా భావనతో ఉండమంటారా..? ఇక చాలు.. ఈసారి అలా ఉండదు" అంటూ రాసుకొచ్చాడు శ్రీవాత్సవ్.

మరోవైపు ఇవాళ హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో సన్ రైజర్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ మధ్య మ్యాచ్ జరుగుతోంది. అయితే పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ఇవాళ చీర లీడర్స్ లేకుండానే మ్యాచ్ జరుగుతోంది. అదేవిధంగా గెలిచిన తరువాత సెలబ్రేషన్స్ ఉండవని.. నల్ల బ్యాడ్జీలు ధరించాలని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఒక్క నిమిషం మౌనం పాటించారు. ఇవాళ బ్లాక్ రిబ్బన్లను ధరించి ఉగ్రవాదుల దాడి లో చనిపోయిన వారికి నివాళులు అర్పించారు. ఈ మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శన కనబరుస్తోంది. 35 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది ముంబై ఇండియన్స్. ముంబై జట్టు వరుస విజయాలతో మంచి ఫామ్ లో కొనసాగుతోంది. వరుసగా హ్యా ట్రిక్ విజయాలను సాధించింది. ఇవాళ విజయం సాధిస్తే.. డబుల్ హ్యాట్రిక్ పై దృష్టి సారించినట్టయింది. మరోవైపు దేశవ్యాప్తంగా ఉగ్రవాదుల దాడులకు నిరసన గా నివాళులర్పిస్తున్నారు.

# ఉగ్రదాడిని ఖండించిన క్రీడాలోకం

## ఐపీఎల్ లో చేతికి నల్లబ్యాండ్ తో ఆట - పవాల్గాం ఘటనపై స్పందించిన క్రికెటర్లు దిగ్భ్రాంతి





జమ్ముకశ్మీర్లోని పవాల్గాం ఉగ్రదాడి ఘటనపై భారత్ క్రికెట్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనను వ్యతిరేకిస్తూ ఐపీఎల్లో 2025 సన్రైజర్స్, ముంబయి మధ్య జరిగే 41వ మ్యాచ్లో ఉగ్రదాడి ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి బీసీసీఐ నివాళులర్పించనుంది. ప్లేయర్లు, అంపెర్లు చేతులకు నల్లటి ఆర్మ్బ్యాండ్ను కనిపిస్తారు.

అలాగే మ్యాచ్కు ముందు ఒక నిమిషం మౌనం పాటిస్తారు. మైదానంలో చీర్గల్స్ కూడా ఉండరు. ఇక ఉగ్రదాడిపై భారత క్రికెటర్లు స్పందించారు. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ టీమ్ఇండియా కోచ్, ప్రస్తుత, మాజీ క్రికెటర్లు ఎక్స్లో పోస్ట్ చేశారు.

మృతుల కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా. ఘటనకు సంబంధించిన బాధ్యులు మూల్యం చెల్లించుకుంటారు. దీనిపై భారత్ తీవ్రంగా స్పందిస్తుంది" – **గౌతమ్ గంభీర్, టీమ్ఇండియా కోచ్**

"కశ్మీర్లో అమాయక పర్యటకులపై జరిగిన దాడి దారుణమైమది. ఆ ఘటన తీవ్రంగా బాధించింది. ఇలాంటి దుఃఖ సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. వారి ప్రార్థిస్తున్నాం. పర్యటకులపై ఇటువంటి హింసాత్మక చర్యలకు పాల్పడటం మానవాళికి అవమానకరం" – **సౌరభ్ గంగూలీ, టీమ్ఇండియా మాజీ ప్లేయర్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు**

" పవాల్గాంలో జరిగిన ఉగ్రదాడి ఘటన హృదయాన్ని కలిచివేసింది. బాధితులు, వారి కుటుంబాల కోసం ప్రార్థిస్తాను. ఇలాంటి హింసకు మన దేశంలో స్థానం లేదు" – **శుభ్మన్ గిల్, క్రికెటర్**

" పవాల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి తీవ్రంగా బాధించింది. బాధితుల కోసం, వారి కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా. వారి కోసం మానవత్వంతో ఐక్యంగా నిలబడదాం" – **యువరాజ్ సింగ్, మాజీ క్రికెటర్**

"కశ్మీర్లో జరిగిన ఉగ్రవాద దాడి గురించి విని తీవ్రంగా బాధపడ్డాను. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి గురించి ఆలోచిస్తున్నా. వారి ధైర్యంగా ఉండాలని ప్రారిస్థున్నా" – **కెఎల్ రాహుల్, క్రికెటర్**

" ఒక అమాయకుడి ప్రాణం కోల్పోయిన ప్రతిసారీ మానవత్వం కోల్పోతుంది. జమ్ముకశ్మీర్లో ఏమి జరిగిందో చూడటం, వినడం హృదయ విదారకంగా ఉంది. నేను రెండు రోజుల క్రితం అక్కడే ఉన్నాను. ఈ బాధ మరింత దగ్గర అనిపిస్తుంది" – **ఇర్ఫాన్ పఠాన్, మాజీ క్రికెటర్**

" పవాల్గాంలో అమాయక పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి గురించి విని చాలా బాధపడ్డాను. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి నా సానుభూతి తెలియజేస్తున్నా. ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడని ప్రార్థిస్తున్నా" – **వీరేంద్ర స్వెహాగ్, మాజీ క్రికెటర్**

# ఏడిద నాగేశ్వరరావు 91 వ జయంతి




ప్రపంచ సినీయవనికపై తెలుగు సినిమా ఖ్యాతిని ఇనుమడింపజేసిన గొప్ప నిర్మాణ సంస్థ పూర్ణోదయా సంస్థ. తెలుగు సినిమా వ్యాపార ధోరణి పేరుతో అదుపుతప్పి విచ్చలవిడిగా రెచ్చిపోతుంటే కాపు కాసిన ఆపద్భాంధవుడు.. ఉత్తమాభిరుచితో సినిమాకి సేవలు చేసిన గొప్ప నిర్మాత పూర్ణోదయ అధినేత ఏడిద నాగేశ్వరరావు. 24,ఏప్రిల్ 1934, గోదావరి జిల్లా తణుకులో జన్మించారు. ఆయన 91వ జయంతి. శంకరాభరణం, సాగరసంగమం, స్వయం కృషి, స్వాతిముత్యం, ఆపత్బాంధవుడు, సితార, సీతాకోకచిలుక మొ: కళాత్మక దృశ్య కావ్యాలను ప్రపంచానికి అందించిన ప్రముఖ చలనచిత్ర నిర్మాత ఏడిద నాగేశ్వరరావు 90 వ జయంతి సందర్భంగా ఆయన మనకు అం దించిన ఆణి ముత్యాల్లాంటి చిత్రాల గురించి గుర్తు చేసుకుందాం.కాలేజీ రోజుల నుండి నాటక అనుభవం ఉన్నందున, ఆయన దృష్టి నటన పై పడి, మద్రాస్ రైలెక్కిన ఈయనకు నిరాశే మిగిలింది. చేసేది లేక అక్కడే స్థిరపడి చిన్నా చితకా వేషాలు వేస్తూ, డబ్బింగులు చెబుతూ, నానా కష్టాలూ పడుతూ బతుకు కొన సాగించారు. అలాంటి సమయంలో 1976 లో ఆయన మిత్రుల ప్రోత్సాహంతో సిరి సిరి మువ్వ చిత్రానికి నిర్వహణ బాధ్యతలు వహించి మంచి విజయం సాధించారు. ఆ విజయం ఇచ్చిన ఉత్సాహంతో పూర్ణోదయా ఆర్ట్ క్రియేషన్స్ సంస్థను స్థాపించి మొదటి చిత్రంగా తాయారమ్మ బంగారయ్య చిత్రాన్ని నిర్మించారు. అది మంచి విజయం సాధించింది .తదుపరి చిత్రం కళా తపస్వి కే. విశ్వనాధ్ గారి దర్శకత్వంలో శంకరాభరణం. తెలుగు చిత్ర ఖ్యాతని ఖండాంతరాలకు తీసుకు వెళ్లిన అద్భుత కావ్యం. ఈ చిత్రానికి వచ్చినంత పేరు ప్రఖ్యాతలు, బాక్సాఫీస్ కలెక్షన్స్ గాని , జాతీయ - అంతర్జాతీయ - రాష్ట్ర అవార్డులు ఏ చిత్రానికీ రాలేదంటే, అతిశయోక్తి కాదు. జాతీయ స్థాయిలో స్వర్ణ కమలం పొందిన మొట్ట మొదటి చిత్రం. అలాగే ఏ దేశమెళ్ళినా, శంకరాభరణం గురించి ప్రస్తావనే అప్పట్లో. ఆ తర్వాత వచ్చిన సీతాకోకచిలుక అప్పట్లో ఓ ట్రెండ్ సెట్టర్. ఇప్పుడు వస్తున్న అనేక విజయవంతమైన ప్రేమ కథా చిత్రాలకు సీతాకోకచిలుక చిత్రమే ఇన్స్పిరేషన్ .

## 'జింఖానా' కంటెంట్ అదిరిపోయింది - డైరెక్టర్ హరీష్

మలయాళ బ్లాక్‌బస్టర్ ప్రేమలుతో అలరించిన నస్లెన్ 'జింఖానా'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఖలీద్ రెహమాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇప్పటికే మలయాళంలో బాక్సాఫీస్ వద్ద బిగ్ హిట్ అయ్యింది. ఖలీద్ రెహమాన్, జోబిన్ జార్జ్, సమీర్ కారత్, సుబీష్ కన్నంచెరి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పుడీ స్పోర్ట్స్-ప్యాక్డ్, యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఏప్రిల్ 25న తెలుగు థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్



నిర్వహించారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ వేడుక జరిగింది. డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ.. 'జింఖానా' టీం అందరికీ కంగ్రాట్స్. ఈ సినిమా మలయాళంలో బ్లాక్ బస్టర్. ఈ సినిమాని సుబ్బారెడ్డి గారు తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఆల్ ది బెస్ట్. డైరెక్టర్ ఖలీద్ రెహమాన్ బాక్సర్. కాబట్టే ఇలాంటి సినిమాని అద్భుతంగా తీయగలిగాడు. ట్రైలర్‌లో షాట్స్ చాలా బావున్నాయి. తన ఫస్ట్ సినిమా చాలా బావుంటుంది. అది నా ఆల్ టైం ఫేవరేట్. ఈ సినిమా కూడా పెద్ద హిట్. నైజాం శశి చేస్తున్నారు కాబట్టి ఇంక తిరుగువుండదు. ఈ సినిమాని పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను. నాకు సినిమా కంటెంట్ నచ్చితే భాష, చిన్న సినిమా పెద్ద సినిమా అనే తేడా లేకుండా ప్రమోట్ చేయడానికి ముందు వుంటాను. ఈ సినిమా ట్రైలర్ నాకు చాలా నచ్చింది. నస్లెన్ అద్భుతమైన పెర్ఫార్మ్. ఈ సినిమాని అందరూ థియేటర్స్ కి వెళ్లి చూడాలని కోరుకుంటున్నాను. ఏప్రిల్ 25న థియేటర్స్ లో చూడండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు' అన్నారు.

## 'కర్మణి' ప్రారంభోత్సవం



నాగమహేష్, రూపాలక్ష్మి, 'బాహుబలి' ప్రభాకర్, రచ్చ రవి తదితరులు ప్రధాన పాత్రల్లో, రమేష్ అనెగౌని దర్శకత్వంలో, మంజుల చవన్, రమేష్‌గౌడ్ అనెగౌని నిర్మాతలుగా, రామారాజ్యం మూవీ మేకర్స్, అనంతలక్ష్మి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న మూవీ 'కర్మణి'. ఈ మూవీ తాజాగా ఫిలింనగర్ దైవసన్ని ధానంలో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా దేవుని చిత్రపటాలపై సీనియర్ నటుడు నాగమహేష్ క్లాప్ కొట్టారు. నిర్మాత మంజుల చవన్ కెమెరా స్విచాన్ చేశారు. 2022లో డైరెక్టర్ రమేష్ అనెగౌని తెరకెక్కించిన 'మన్నించవా..' మూవీకి అప్పట్లో ప్రేక్షకుల నుంచి మంచి ఆధరణ లభించింది. అదే ఉత్సాహంతో, అదే టీమ్‌తో కలిసి చేస్తున్న తాజా క్రేజీ ప్రాజెక్ట్ 'కర్మణి'. ఈ సినిమా ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దర్శకుడు రమేష్ అనెగౌని మాట్లాడుతూ.. "ఫిలింనగర్ దైవసన్నిధానంలో ప్రారంభోత్సవం జరిగే సినిమాలు సూపర్ హిట్ కొడతాయి. ఈ సెంటిమెంట్ మా 'కర్మణి' సినిమాకు కూడా కలుగుతుందని విశ్వాసం ఉంది. మే మొదటి వారంలో తొలి షెడ్యూల్ ప్రారంభిస్తున్నాం. పూర్తి వివరాలు త్వరలోనే తెలియపరుస్తాం". అని అన్నారు. నిర్మాత మంజుల చవన్ మాట్లాడుతూ.. "ఫిలింనగర్ దైవసన్నిధానంలో మా 'కర్మణి' సినిమా ప్రారంభోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. మంచి టాలెంట్ ఉన్న టీమ్‌తోనే సినిమా చేస్తున్నాం.

# గ్లోబల్ రేంజ్‌లో డార్లింగ్

పాన్ ఇండియా తొలి హీరో ఎవరు? అంటే డార్లింగ్ ప్రభాస్ అని చెబుతారంతంతా. పాన్ ఇండియా అనే వర్డ్ ని పరిచయం చేసిందే ప్రభాస్. 'బాహుబలి' తీసి పాన్ ఇండియాలో తొలి హిట్ నమోదు చేసాడు. అటుపై సాహోతో హిందీ మార్కెట్‌లో మరింత స్టేబుల్ అయ్యాడు. అనంతరం కొన్ని రెండు..మూడు ప్రయ త్నాలు ఫెయిలైనా మళ్లీ సలార్‌తో బౌన్స్ బ్యాక్ అయ్యాడు. కల్కి 2898తో మరింతగా నిలదొక్క కున్నాడు. ఇలా ఇండియా వైడ్ ప్రభాస్ అంటే ఓ బ్రాండ్‌గా మారాడు. ఇంత వరకూ బాగానే ఉంది. కానీ గ్లోబల్ స్థాయిలో ప్రభాస్ మాత్రం ఫేమస్ కాలేకపోతున్నాడు? అన్నది అంతే వాస్తవం. ఇతర దేశాల్లో అభిమాను లున్నప్పటికీ ప్రభాస్ నుంచి పాన్ ఇండియా సినిమా అనౌన్స్ మెంట్ వచ్చిందంటే? అది కేవలం ఇండియాకే పరిమితం అవుతుంది తప్ప! గ్లోబల్ స్థాయిలో రీచ్ అవ్వడం లేదు. సూపర్ స్టార్ మహేష్‌తో రాజమౌళి ఎస్ ఎస్ ఎంబీ 29 ప్రకటించగానే అదో గ్లోబల్ ప్రాజెక్ట్‌గా నెట్టింట వైరల్ అయింది. అడ్వెంచర్ థ్రిల్లర్ కాన్సెప్ట్ అని రివీల్ చేయడంతో ప్రపంచ దేశాలకు చేరింది. మహేష్ ఒక్క పాన్ ఇండియా చేయకుండానే గ్లోబల్ స్థాయిలో ఈ రేంజ్ లో ప్రచారం దక్కింది. అలాగే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 22వ చిత్రం కూడా గ్లోబల్ రేంజ్ లో ఫేమస్ అవుతుంది. అట్లీ దర్శకత్వం వహిస్తోన్న సినిమా విజువల్ ఎఫెక్ట్స్ పనులు న్యూయార్క్ లాంటి సిటీల్లో ప్లాన్ చేయడం.. ..దుబాయ్ లో స్టోరీ డిస్కషన్ జరగడం వంటి సన్నివేశాలతో ఈ సినిమాకు గ్లోబల్ స్థాయిలో ప్రచారం దక్కు తుంది. కేవలం రెండవ సినిమాతోనే గ్లోబల్ రేంజ్ కి చేరిపోయాడు. కానీ ప్రభాస్ అన్ని పాన్ ఇండి యా సినిమాలు చేసినా? ఏది గ్లోబల్ రేంజ్‌కి రీచ్ అవ్వలేదు.



## దీపక్ బల్దేవ్ సినిమాకు ఐఫా అవార్డు

2001లో చిరు సంస్థగా ప్రారంభించబడి, రెండు దశాబ్దల కాలంలో 1000 కి పైగా టాలెంట్స్ ను ఇటు టాలీవుడ్ నుండి బాలీవుడ్‌కు, బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కి పరిచయం చేసిన సంస్థ గ్లిట్టర్ ఫిలిం అకాడమీ. ఈ సంస్థను స్థాపించిన దీపక్ బల్దేవ్ ఈ సంస్థను దిగ్విజయంగా నడిపించడంతోపాటు ప్రొడ్యూసర్‌గా డైరెక్టర్ గా అంచలంచెలుగా తన ప్రస్థానాన్ని ఇటు టాలీవుడ్ లోనూ, అటు బాలీవుడ్‌లోను తన సక్సెస్ బావుట ఎగరవేస్తున్నారు. ఈ నేపథ్యంలో దీపక్ బల్దేవ్ తన మనసులోని మాటలను మీడియాతో పంచుకున్నారు. 2001లో నేను ఈ యాక్టింగ్ ఇన్స్టిట్యూట్ స్థాపించినప్పుడు చాలా స్ట్రగుల్స్ ఫేస్ చేశాను. ఇన్ని సంవత్సరాల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే నేను సాధించింది చాలా ఎక్కువ అని చెప్పాలి. నేను అటు బాలీవుడ్‌లోనూ ఇటు టాలీవుడ్‌లోనూ నాకంటూ ప్రత్యేకత సంపాదించు కున్నం దుకు గర్వంగా ఉంది. 2001లో కేవలం పది మందితో స్థాపించబడిన ఈ సంస్థ నేడు వెనక్కి చూసు కుంటే 1000 మంది యంగ్ టాలెంట్స్‌ను నేషనల్ వైడ్‌గా అన్ని లాంగ్వేజెస్‌లోనూ గ్లిట్టర్స్ ఫిలిం అకాడమీ స్టూడెంట్స్ ఉన్నారని చెప్పుకోవడం సంతోషంగా ఉంది. ఈ నేపథ్యంలో దీపక్ బల్దేవ్ తన మనసులోని మాటలను మీడియాతో పంచుకు న్నారు. 2001లో నేను ఈ యాక్టింగ్ ఇన్స్టిట్యూట్ స్థాపించినప్పుడు చాలా స్ట్రగుల్స్ ఫేస్ చేశాను. ఇన్ని సంవత్సరాల తర్వాత



వెనక్కి తిరిగి చూసుకుంటే నేను సాధించింది చాలా ఎక్కువ అని చెప్పాలి. నేను అటు బాలీవుడ్ లోనూ ఇటు టాలీవుడ్ లోనూ నాకంటూ ప్రత్యేకత సంపాదించుకున్నందుకు గర్వంగా ఉంది. 2001లో కేవలం పది మందితో స్థాపించబడిన ఈ సంస్థ నేడు వెనక్కి చూసుకుంటే 1000 మంది యంగ్ టాలెంట్స్‌ను నేషనల్ వైడ్‌గా అన్ని లాంగ్వేజెస్ లోనూ గ్లిట్టర్స్ ఫిలిం అకాడమీ స్టూడెంట్స్ ఉన్నారని చెప్పుకోవడం సంతోషంగా ఉంది.

## 25న శివశంభో

తెలుగు వెండితెరపై మరో భక్తిరస చిత్రం కనువిందు చేయబోతోంది. అనంత ఆర్ట్స్ బ్యానర్‌పై కృష్ణ ఇస్లావత్, సాయి చక్రవర్తి, కేశవర్ధిని బేబీ రిషిత ప్రధాన పాత్రల్లో, నర్సింగ్ రావు దర్శకత్వంలో బొజ్జ రాజ గోపాల్, దోరవేటి సుగుణ నిర్మించిన చిత్రం "శివ శంభో". తనికెళ్ళ భరణి, సుమన్ ముఖ్యపాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఈనెల (ఏప్రిల్) 25న



థియేటర్‌లలో విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డా. గోరటి వెంకన్న, బీజేపీ నేత, జంతు ప్రేమికుడు చీకోటి ప్రవీణ్, ప్రముఖ నటుడు, రచయిత డా. తనికెళ్ల భరణి, బర్దీపుర పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వర గిరి స్వామీజీ, ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్, చిత్రపురి కాలనీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్, తదితరులు పాల్గొని చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు, రచయిత తనికెళ్ల భరణి మాట్లాడుతూ.. చిత్రయూనిట్ సభ్యులందరికి పేరుపేరున శుభాకాంక్షలు, అభినందనలు. ఇలాంటి భక్తిరస చిత్రాలు చాలా అరుదుగా వస్తాయి. భారతీయ కళలైన సంగీతం, సాహిత్యం, నృత్యం ప్రధానాంశాలుగా కలిగిన ఈ సందేశాత్మక చిత్రాన్ని ప్రతి ఒక్కరు ఆదరించగలరనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.



## ఆయనతో హ్యాట్రిక్

మణిరత్నం దర్శకత్వంలో చాలా మంది హీరోయిన్లు సినిమాలు చేసారు. అందులో ఫేమస్ అయిన రిపీటెడ్ హీరోయిన్లు కొందరున్నారు. కాంబినేషన్ సెట్ అయిందంటే? రిపీట్ చేయడం ఆయనకు అలవాటు. అలాగే చాలా మంది కొత్త నటీనటులతోనూ రొమాంటిక్ ఎంటర్ టైనర్లు ఎన్నో చేసారు. కానీ వీళ్లందరిలో స్పెషల్ ఎవరు? అంటే అందాల త్రిష అనడంలో ఎలాంటి సందేహం లేదు. మణిసార్ త్రిషకి ఎంతగా ప్రాముఖ్యత ఇచ్చారంటే? ఏకంగా ఆమె పేరిట ఓ ట్రాక్ రికార్డులా నిలిచేలా ఛాన్స్ ఇచ్చారు. వరుసగా మణిరత్నంతో ఎలాంటి గ్యాప్ లేకుండా హ్యాట్రిక్ సినిమాలు చేయడం అన్నది ఆమెకే చెల్లింది. వివరాల్లోకి వెళ్తే మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ %-%పొన్నియన్ సెల్వన్%-% రెండు భాగాలుగా రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. ఇందులోచాలా మంది నటీనటులు నటించారు. అలాగే త్రిష కూడా సినిమాలో భాగమే. రెండు భాగాల్లోనూ నటించింది. రెండు భాగాలు మంచి విజయం సాధించాయి. సినిమాలో త్రిషను మరింత అందంగా హైలైట్ చేసారు. తాజాగా మణిరత్నం దర్శకత్వం వహిస్తోన్న %-%థగ్ లైఫ్%-% లోనూ త్రిష హీరోయిన్ గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో కమల్ హాసన్ కి జోడీగా ఛాన్స్ అందుకుంది. ఇలా వరుసగా మణి రత్నంతో మూడు సినిమాలు చేయడం త్రిషకే సాధ్యమైంది. ఇంత వరకూ ఈ ఆర్డర్ లో ఏ హీరోయిన్ పని చేయలేదు. దీంతో త్రిష పేరిట ఇదో రికార్డులా నిలిచింది. అలాగే అమ్మడికి సెకెండ్ ఇన్నింగ్స్ కీలక పాత్ర ధారిగాను మణిసార్ నిలిచారు. సరిగ్గా అవకాశాలు లేని సమయంలో త్రిషని మెయిన్ లీడ్ కి ఎంపిక చేసి సెకెండ్ ఇన్నింగ్స్ ను ముందుకు నడిపిస్తున్నారు.

## 'చౌర్య పాఠం'
### యూనిక్ కంటెంట్ ఉన్న క్రైమ్-కామెడీ

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్-కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడు తున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ ట్రైలర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్‌తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. సాంగ్స్ సూపర్ హిట్‌అయ్యాయి. సమ్మర్ లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్ గా 'చౌర్య పాఠం' ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా హీరో ఇంద్ర రామ్ విలేకరుల సమావే శంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**మీ నేపధ్యం ఏమిటి? ఈ సినిమా ఎలా మొదలైయింది ?**
మాది విజయవాడ. అక్కడే చదువుకున్నాను. ఢిల్లీ యూనివర్శిటీ ఇంజ నీరింగ్ చేశాను. చదువుతో పాటు జిమ్నాస్టిక్స్ డ్యాన్స్ నేర్చుకున్నాను. సినిమాలు అంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. ఆ ఇంట్రస్ట్ ఇటు వైపు తీసుకొస్తుందని భావిస్తున్నాను. నక్కిన ఈ ప్రొడక్షన్ హౌస్ పెడుతు న్నారని తెలిసి ఆయన్ని కలిశాను. అలా ఈ జర్నీ మొదలైయింది. ఈ సినిమాలో కథే మెయిన్ హీరో. ఈ సినిమాని హానెస్ట్ గా చేశాం. నక్కిన త్రినాథ్ చాలా పాషన్‌తో ఈ సినిమాని నిర్మించారు. ఈ సినిమా ప్రమోషన్స్ లో కూడా ఆయన యాక్టివ్‌గా వుంటున్నారు. ఇది రెగ్యులర్ ఫిల్మ్ కాదు. కథా రచయిత కార్తిక్ వాళ్ళ ఫాదర్ ఐజిగా పని చేశారు. ఇలాంటి కేసుని ఆయన టేకాఫ్ చేశారు. ఒక వీధిలో బ్యాంక్ వుంటే మరో వీధిలో రూమ్ ని తీసుకొని అక్కడ నుంచి టన్నల్ తవ్వి బ్యాంక్ లోకి చొరబడ్డ సంఘటన జరిగింది. దానికి ఫిక్షన్ జోడించి ఈ సినిమాని చేయడం జరిగింది.

**ఈ సినిమా కోసం ఎలాంటి హోం వర్క్ చేశారు?**
చాలా హోం వర్క్ చేశాం. ఇలాంటి సినిమా చేయడానికి ఎలాంటి రిఫరెన్స్ వుండదు. ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర ఈ సినిమాలో టన్నల్స్ క్రియేట్ చేయడానికి చాలా కేర్ తీసుకున్నారు. ఇదొక డిఫరెంట్ వరల్డ్. చాలా కష్టపడ్డాం. అది స్క్రీన్ పై కనిపిస్తుంది. ఇందులో ఒక ఫిక్షనల్ విలేజ్ ని క్రియేట్ చేయడం జరిగింది. ఇది చాలా డిఫరెంట్ జోనర్ సినిమా. అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది. ఖచ్చితంగా సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం వుంది.

**రాజీవ్ కనకాల క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది ?**
రాజీవ్ కనకాలకి సినిమా కంటెంట్ చాలా నచ్చింది. ఇందులో ఆయన పాత్ర కూడా స్ట్రాంగ్‌గా వుంటుంది. ఆయన కూడా సినిమా ప్రమోషన్స్ లో పార్ట్ కావడం ఆనందంగా వుంది.

**ఇంతకుముందు ఏమైనా సినిమాలు చేశారు?**
నాకు రామ్ గోపాల్ వర్మఇష్టం. సినిమా అవకాశం కోసం ఆయన దగ్గరికి వెళ్లాను. వంగవీటి సినిమా సమయంలో ఓ క్యారెక్టర్ ఇచ్చారు. అలాగే దర్శకుడు అజయ్ భూపతితో నాకు జర్నీ వుంది. ఆర్ఎక్స్ 100 నేను చేయల్సిన సినిమా. కానీ కొన్ని కారణాల వలన కుదరలేదు. కార్తికేయ అద్భుతంగా చేశాడు. నేను హీరోగానే కాకుండా కీ రోల్స్ చేయడానికి కూడా సిద్ధం. మంచి యాక్టర్ అనిపించుకోవడమ నా లక్ష్యం.

**హీరోయిన్ పాయల్ రాధకృష్ణ గురించి?**
పాయల్ కి తెలుగు వచ్చు. దాంతో వర్క్ చేయడం ఇంకా ఈజీ అయ్యింది. తను మంచి యాక్టర్. ఇందులో తన పెర్ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంటుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044